


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com




visit us @ http://suryaepaper.com

గురువారం | 15 జనవరి 2026 | విజయవాడ

సంపుటి 19 | సంచిక 86

| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - హేమంతరుతువు, పుష్య మాసం బహుళ పక్షం ద్వాదశి రా.8.13, జ్యేష్ఠ తె.6.13, వర్జ్యం ఉ.9.50 నుంచి 11.37 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం ఉ.10.13 నుంచి 10.57 వరకు తిరిగి మ.2.36 నుంచి 3.20 వరకు

## భోగిపండగ వేడుకల్లో
# చంద్రబాబు కుటుంబం

● సంతోషంతో పాల్గొన్న గ్రామస్తులు ● ఊరంతా కోలాహలం



సంస్కృతి, సంప్రదాయలు చాటి చెప్పేలా నారావారిపల్లిలో భోగి పండగ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ భోగి వేడుకల్లో సీఎం చంద్రబాబు నాయుడు కుటుంబసమేతంగా పాల్గొంటున్నారు. హరిదాసుల సంకీర్తనలు, గంగిరెద్దుల ప్రదర్శనలు భార్య భువనేశ్వరితో సహా కుటుంబసభ్యులతో కలిసి సీఎం చంద్రబాబు ఆసక్తిగా తిలకించారు. ఇక బుధవారం భోగి పండగ వేళ.. సీఎం చంద్రబాబు మనవడు దేవాన్ష్, నందమూరి బాలకృష్ణ చిన్న కుమార్తె తేజస్వినీ, శ్రీభరత్ దంపతుల పిల్లలు ఎద్దుల బండిలో ఊరేగారు. ఈ సందర్భంగా ఎద్దుల బండిని బెలూన్లతో అందంగా అలంకరించారు. ఈ ఎద్దుల బండిపై వారు వారంతా అటుఇటు తిరిగారు. దేవాన్ష్‌తోపాటు శ్రీభరత్ దంపతుల చిన్నారులు సైతం ఈ సందర్భంగా గ్రామంలోని పిల్లలందరికీ చేతులు ఊపుతూ ఎద్దుల బండిలో తిరిగారు. అనంతరం ఈ ఎడ్ల బండి దిగి.. స్థానికంగా ఉన్న చిన్నపిల్లకు వీరు షేక్ హ్యాండ్ ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానిక పిల్లల్లో ఆనందం వెల్లువిరిసింది.



వివరాలు-2లో

## తమిళ సంస్కృతి యావత్ దేశ
# ఉమ్మడి సంస్కృతి

● తమిళ సంస్కృతిని ప్రేమించే వారిలో నేనూ ఒకడిని ● పొంగల్ అంతర్జాతీయ పండుగగా మారింది ● కేంద్ర మంత్రి ఎల్ మురుగన్ నివాసంలో పొంగల్ వేడుకలకు ప్రధాని హాజరు ● అన్నదాతల శ్రమను గుర్తిస్తూ, ప్రకృతి మాతకు కృతజ్ఞతలు తెలిపే సందర్భం ● తెలుగు ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోడీ



6లో

## సంక్రాంతి శుభాకాంక్షలు



పాఠకులకు, ప్రకటనకర్తలకు, ఏజెంట్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు సూర్య సంక్రాంతి శుభాకాంక్షలు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా నేడు మా కార్యాలయానికి సెలవు. కావున శుక్రవారం (16-01-2026) నాటి సంచిక వెలువడదు. పునర్దర్శనం శనివారం (17-01-2026)

- సూర్య యాజమాన్యం

## రాష్ట్రపతిని కలిసిన అమెరికా రాయబారి సెర్గియా గోర్

● రాయబారిగా నియమితులైన పత్రాలు అందజేత ● ఇటీవలే ప్రధాని మోడీని కలిసిని సెర్గియో గోర్

రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియా గోర్ కలిశారు. ఈ సందర్భంగా రాయబారిగా నియమితులైన పత్రాలను అందజేశారు. సెర్గియో గోర్ నుంచి అక్రిడిటేషన్ పత్రాలను ద్రౌపది ముర్ము స్వీకరించారు.సెర్గియా గోర్ ట్రంప్ సన్నిహితుడు. గతేడాది భారత్‌లో రాయబారిగా నియమితులయ్యారు.



6లో

# మీరిద్దరూ ఢిల్లీకి రండి



6లో

● డీకే, సిద్ధరామయ్యలకు రాహుల్ సూచన ● ఎయిర్పోర్టులో రాహుల్‌తో ఇరువురు నేతలూ భేటీ ● సీఎం మార్పుపై క్లారిటీ కోరిన సీఎం, డిప్యూటీ సీఎంలు ● కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయంపై సర్వత్రా ఉత్కంఠ

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## అంగరంగ వైభవంగా
# సంక్రాంతి సంబరాలు

● భోగి మంటలు అంటేనే చెడును విడిచి మంచిని ఆహ్వానించడం ● తెలుగు ప్రజలందరికీ భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు ● సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి



2లో

గత ప్రభుత్వంలో జారీ చేసిన పట్టాదారు పాసుపుస్తకాలతో రైతులు ఎదుర్కొన్న క్షోభను త్యజించి వాటిని సంక్రాంతి భోగి మంటల్లో వేసి కొత్త ఆశలకు నాంది పలుకుతున్నారని సమాచార, పౌర సంబంధాలు మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. తెలుగువారి అతిపెద్ద పండుగ సంక్రాంతి వేడుకలు ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గంలోని గొల్లపూడి వన్ సెంటర్ వద్ద అత్యంత అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. బుధవారం తెల్లవారుజామున నిర్వహించిన భోగి వేడుకల్లో రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ.. రైతుల జీవితాల్లో అనిశ్చితి, అవమానాలకు కారణమైన పాత పట్టాదారు పాసుపుస్తకాలను త్యజించి, ప్రభుత్వం రాజముద్రతో జారీ చేస్తున్న నూతన పట్టాదారు పాసుపుస్తకాలను స్వీకరించడం రైతులు ఆనందంతో ఉన్నారన్నారు. భోగి మంటలు అంటేనే చెడును విడిచి మంచిని ఆహ్వానించే సంప్రదాయానికి ప్రతీక అని అన్నారు.

## అంతా ఇంతే!




పతంగి మీద బంగారం, వెండి అని రాసాను !







# భోగిపండగ వేడుకల్లో చంద్రబాబు కుటుంబం

**● సంతోషంతో పాల్గొన్న గ్రామస్తులు ● ఊరంతా కోలాహలం**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్యప్రధానప్రతినిధి : సంస్కృతి, సంప్రదాయలు చాటి చెప్పేలా నారావారిపల్లిలో భోగి పండగ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ భోగి వేడుకల్లో సీఎం చంద్రబాబు నాయుడు కుటుంబసమేతంగా పాల్గొంటున్నారు. హరిదాసుల సంకీర్తనలు, గంగిరెద్దుల ప్రదర్శనలు భార్య భువనేశ్వరితో సహా కుటుంబసభ్యులతో కలిసి సీఎం చంద్రబాబు ఆసక్తిగా తిలకించారు. ఇక బుధవారం భోగి పండగ వేళ.. సీఎం చంద్రబాబు మనవడు దేవాన్ష్, నందమూరి బాలకృష్ణ చిన్న కుమార్తె తేజస్వినీ, శ్రీభరత్ దంపతుల పిల్లలు ఎద్దుల బండిలో ఊరేగారు. ఈ సందర్భంగా ఎద్దుల బండిని బెలూన్లతో అందంగా అలంకరించారు. ఈ ఎద్దుల బండిపై వారు వారంతా అటుఇటు తిరిగారు. దేవాన్ష్‌తోపాటు శ్రీభరత్ దంపతుల చిన్నారులు సైతం ఈ సందర్భంగా గ్రామంలోని పిల్లలందరికీ చేతులు ఊపుతూ ఎద్దుల బండిలో తిరిగారు. అనంతరం ఈ ఎడ్ల బండి దిగి.. స్థానికంగా ఉన్న చిన్నపిల్లకు వీరు షేక్ హ్యాండ్ ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానిక పిల్లల్లో ఆనందం వెల్లువిరిసింది. తన స్వగ్రామం నారావారిపల్లిలో సంక్రాంతి సంబరాలు జరుపుకునేందుకు సీఎం చంద్రబాబు నాయుడుతోపాటు మంత్రి నారా లోకేశ్ స్వగ్రామానికి చేరుకున్న సంగతి తెలిసిందే. నాలుగు రోజులపాటు వీరు





స్వగ్రామంలోనే ఉండి.. సంక్రాంతి సంబరాలు జరుపుకోనున్నారు. మంగళవారం ఉదయం స్వగ్రామంలో ఏర్పాటు చేసిన.. ముగ్గుల పోటీలను సీఎం సతీమణి నారా భువనేశ్వరితోపాటు నారా బ్రాహ్మణి పరిశీలించారు. అలాగే చిన్నారులకు ఆటల పోటీలు.. మ్యూజికల్ చైర్స్, బ్యాలెన్స్ వాకింగ్, గన్నీ బ్యాగ్ రేస్, లెమన్ అండ్ స్పూన్, కాక్ ఫైట్, త్రీలెగ్ రేస్, గ్లాస్ అండ్ బెలూన్ రన్ తదితర క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో భారీగా బాలురు పాల్గొన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన చిన్నారులకు బహుమతులు అందజేశారు. అలాగే గ్రామస్తుల నుంచి అర్జీలను సీఎంతోపాటు ఆయన తనయుడు, మంత్రి నారా లోకేశ్ స్వీకరించారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా వారికి తండ్రితనయులు భరోసా ఇచ్చారు. ఇక మంగళవారం ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సైతం సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేశారు.

## ప్రముఖ కవయిత్రి ఇందిరా ధనరాజ్ గిర్ ఆత్మకు శాంతి చేకూరాలి



ఏపీ స్టేట్ బ్యూరో,సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రఖ్యాత కవి గుంటూరు శేషేంద్ర శర్మ సతీమణి, ప్రముఖ కవయిత్రి ఇందిరా ధనరాజ్ గిర్ తుదిశ్వాస విడిచారని తెలిసి చింతిస్తున్నాననని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాన్ తెలిపారు. బుధవారం ఒక ప్రకటనలో తన సంతాపాన్ని వ్యక్తం చేశారు. హిందీ, ఉర్దూ, ఆంగ్ల భాషల్లో పాండిత్యం సంపాదించిన ఇందిర చేసిన సాహితీ సేవ విలువైనదని పేర్కొన్నారు.. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో హిందీ అకాడెమీకి మొదటి అధ్యక్షురాలిగా బాధ్యతలు నిర్వర్తించారని తెలిపారు.. మన దేశం నుంచి నోబెల్ కు నామినేట్ అయిన తొలి కవయిత్రిగా గుర్తింపు పొందారని వివరించారు.. గుంటూరు శేషేంద్ర శర్మ సతీమణిగా ఆయన సాహితీ యాత్రలో ఇందిరా పాత్ర చిరస్మరణీయమైనదని చెప్పారు.. శ్రీ శేషేంద్ర రాసిన వేలాది ఉత్తరాలతో ప్రత్యేక గ్యాలరీ నిర్వహించారని తెలిపారు.. ఇందిర ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన భగవంతుణ్ణి ప్రార్థించినట్టు ఆ ప్రకటనలో తెలిపారు.

# అంగరంగ వైభవంగా సంక్రాంతి సంబరాలు

**● భోగి మంటలు అంటేనే చెడును విడిచి మంచిని ఆహ్వానించడం ● తెలుగు ప్రజలందరికీ భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు ● సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గత ప్రభుత్వంలో జారీ చేసిన పట్టాదారు పాసుపుస్తకాలతో రైతులు ఎదుర్కొన్న క్షోభను త్యజించి వాటిని సంక్రాంతి భోగి మంటల్లో వేసి కొత్త ఆశలకు నాంది పలుకుతున్నారని సమాచార, పౌర సంబంధాలు మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. తెలుగువారి అతిపెద్ద పండుగ సంక్రాంతి వేడుకలు ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గంలోని గొల్లపూడి వన్ సెంటర్ వద్ద అత్యంత అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. బుధవారం తెల్లవారుజామున నిర్వహించిన భోగి వేడుకల్లో రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ.. రైతుల జీవితాల్లో అనిశ్చితి, అవమానాలకు కారణమైన పాత పట్టాదారు పాసుపుస్తకాలను త్యజించి, ప్రభుత్వం రాజముద్రతో జారీ చేస్తున్న నూతన పట్టాదారు పాసుపుస్తకాలను స్వీకరించడం రైతులు ఆనందంతో ఉన్నారన్నారు. భోగి మంటలు అంటేనే చెడును విడిచి మంచిని ఆహ్వానించే సంప్రదాయానికి ప్రతీక అని అన్నారు. అదే భావంతో రైతులు తమ బాధాకర అనుభవాలకు ముగింపు పలుకుతూ కొత్త నమ్మకం, భరోసాతో ముందుకు సాగుతున్నారని మంత్రి పేర్కొన్నారు. రైతుల శ్రేయస్సే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యంగా ముందుకు వెళ్లుతుందన్నారు. సంక్రాంతి పండుగకు వేలాది మంది ఇతర ప్రాంతాల నుంచి ఇక్కడకి వచ్చి పండుగ చేసుకుంటారన్నారు. గత ప్రభుత్వంలో రైతులు చాలామంది రైతులు పట్టాదారు పుస్తకాల విషయంలో క్షోభ పడ్డారన్నారు. రైతుల ఇబ్బందులను గమనించిన ప్రభుత్వం రాజముద్రతో కొత్త పట్టాదారు పుస్తకాలు అందిస్తుందన్నారు. రైతులు పాత పట్టాదార్ పాస్ పుస్కకాలను భోగి మంటల్లో వేసి పండుగ జరుపుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి మంచి పాలనను అందిస్తున్నారన్నారు. ధాన్యం డబ్బులను 24 గంటల్లో రైతు ఖాతాల్లో వేస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు.. రాష్ట్రంలో యువతీయువకులకు మంచి ఉద్యోగ అవకాశాలు కల్పించేలా కూటమి ప్రభుత్వం లక్షల కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకొస్తుందన్నారు. తెలుగు ప్రజల జీవితాల్లోని కష్టాలు భోగి మంటల్లో దగ్ధమై, ప్రతి ఇంటా సుఖసంతోషాలు, శాంతి సమృద్ధి వెల్లివెరియాలని ఆకాంక్షించారు.. అందరి మనోభావాలను గతంలో దెబ్బతీసారని.. అలాంటి ఆలోచనలు మంటల్లో కాలిపోవాలని ఆశిస్తున్నానని మంత్రి కొలుసు పార్థసారథి




తెలియజేసారు. శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో ప్రజలందరూ శాంతి, సుస్థిరతలతో సంక్రాంతి జరుపుకుంటున్నారు. భోగి మంటల్లో పాత పుస్తకాలను వేసి భోగి పండుగను జరుపుకుంటున్నారన్నారు. మైలవరం నియోజకవర్గ ప్రజలందరికీ భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి పూర్తిగా కట్టుబడి ఉందని, ప్రతి కుటుంబంలో పండుగ వెలుగులు నిండాలని శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ ఆకాంక్షించారు. ముందుగా గొల్లపూడి వన్ టౌన్ సెంటర్ లో మంత్రి కొలుసు పార్థసారథి, ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ లు కలిసి సంప్రదాయబద్ధంగా భోగి మంటలను వెలిగించారు.

## ఏపీ అసెంబ్లీ పబ్లిక్ అండర్‌టేకింగ్స్ కమిటీ పర్యటన



సూర్య స్టేట్ బ్యూరో కరెస్పాండెంట్ : ఆంధ్రప్రదేశ్ శాసనసభకు చెందిన పబ్లిక్ అండర్‌టేకింగ్స్ కమిటీ ఈ నెల 22 నుండి 24 వరకు శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాల్లో పర్యటించనున్నట్లు అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ సూర్యదేవర తెలిపారు. రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ రంగ సంస్థలు, విద్యా సంస్థల పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలించి, వాటి ఆర్థిక క్రమశిక్షణపై సమీక్ష నిర్వహించడమే ఈ పర్యటన ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. జనవరి 22 రాత్రి 9-35 గంటలకు విజయవాడ రైల్వే స్టేషన్ నుండి ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్‌లో శ్రీకాకుళం బయలుదేరుతారు. జనవరి 23 ఉదయం10-30 గంటలకు శ్రీకాకుళం జిల్లా కలెక్టరేట్‌లో డా. బి.ఆర్. అంబేద్కర్ యూనివర్సిటీ, జేఎన్టీయూ (విజయనగరం), ఆర్జీయూకేటీ (శ్రీకాకుళం) అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. అదేవిధంగా మధ్యాహ్నం 2-30 గంటలకు శ్రీకాకుళం అర్బన్ డెవలప్‌మెంట్ అథరిటీ, స్మార్ట్ సిటీ కార్పొరేషన్, బొబ్బిలి అర్బన్ డెవలప్‌మెంట్ అథరిటీ అధికారులతో సమావేశమవుతారు. అనంతరం రోడ్డు మార్గంలో విశాఖపట్నం చేరుకుని రాత్రి బస చేస్తారు. జనవరి 24 ఉదయం 10-30 గంటలకు విశాఖ కలెక్టరేట్‌లో వీఎంఆర్‌డీఏ, గిరిజన సహకార సంస్థ అధికారులతో భేటీ అవుతారు. మధ్యాహ్నం 2:30 గంటలకు ఆంధ్రా యూనివర్సిటీ, ఏపీ ఈస్టర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ అధికారులతో సమీక్ష నిర్వహిస్తారని తెలిపారు. అదే రోజు రాత్రి 10:30 గంటలకు ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్‌లో తిరుగు ప్రయాణమవుతారని అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ సూర్యదేవర తెలిపారు.

# పిపిపిపై రాష్ట్రానికి కేంద్రం మరో లేఖ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్యప్రధాన ప్రతినిధి : వైద్య, ఆరోగ్య సేవల్ని ప్రజలకు మరింత విస్తృత స్థాయిలో అందించడానికి పిపిపి విధానాన్ని అవలంబించాలని కేంద్ర ఆరోగ్య శాఖ రాష్ట్రానికి సూచించింది. ఈ మేరకు పిపిపి మోడల్‌ను అనుసరించడంపై వివరణాత్మకమైన లేఖను రాష్ట్ర వైద్యారోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్‌కు కేంద్ర ఆరోగ్య శాఖ సంయుక్త కార్యదర్శి విజయ్ నెహ్రా ఈనెల 12న లేఖ రాశారు. లేఖతో పాటు వివిధ సేవలను గరిష్ట స్థాయిలో పిపిపి ద్వారా అందించడానికి 27 పేజీలతో కూడిన మార్గదర్శకాలను వివరించారు. వైద్య విద్యను విస్తరించడానికి పిపిపి అత్యంత అనుకూల సాధనమని కేంద్ర ఆరోగ్య శాఖా మంత్రి జె.పి.నడ్డా రాష్ట్రానికి ఇటీవల రాసిన లేఖను ప్రస్తావి ంచారు. దానికి అనుబంధంగా రెండవ లేఖను రాస్తున్నట్లు కేంద్ర అధికారి నెహ్రా తెలిపారు.

**● వైద్య సేవల డిమాండ్, లభ్యతల మధ్య తేడాను పిపిపి ద్వారా పూరించండి ● 5 రకాల సేవల్ని విస్తరించడానికి సూచనలు**

**కేంద్రం సూచనలు :** వైద్య సేవల డిమాండ్, లభ్యతల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని పూరించడానికి 5 అంశాలకు సంబంధించి పిపిపి విధానాన్ని అమలు చేయడంపై కేంద్ర ఆరోగ్య శాఖ పలు అంశాలకు సంబంధించి సూచనలు చేసింది. న్యూక్లియర్ మెడిసిన్, సంచార వైద్య శాలలు, దంత వైద్య శాలలు, రేడియాలజీ సేవలు మరియు క్యాన్సర్ డే కేర్ సెంటర్లను విస్తరించడానికి పిపిపి విధానాన్ని అవలంబించాలని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ సూచించింది.ఎక్విప్, ఆపరేట్, మెయింటైన్. మరియు ఆపరేట్ అండ్ మెయింటైన్ మార్గాల ద్వారా పిపిపి విధానంలో సేవల లభ్యతను పెంచాలని కేంద్రం సూచించింది.

5 నుండి 10 సంవత్సరాల వరకు ప్రైవేట్ భాగస్వామి ఆయా సేవలందించడానికి అనుసరించాల్సిన చెల్లింపు విధానంపై కూడా కేంద్రం మార్గదర్శకాలను సూచించింది.క్యాన్సర్, కార్డియో వాస్కులర్ మరి యు నరాల వ్యాధులకు ఉత్తమమైన సేవల్ని న్యూక్లియర్ మెడిసిన్ ద్వారా రోగులకు అందించవచ్చుని, ఈ సేవల లభ్యత ప్రస్తుత అవసరాల మేరకు, ముఖ్యంగా మధ్య, చిన్న స్థాయి నగం–ాల్లో బాగా తక్కువగా ఉన్నాయని, పిపిపి విధానంలో ఈ సేవల్ని విస్తరించడానికి తగు చర్యల్ని చేపట్టాలని కేంద్రం సూచించింది. క్యాన్సర్ వ్యాధి అతి శీఘ్రంగా విస్తరిస్తున్నందున సత్వరమే ఈ దిశగా చర్యల్ని చేపట్టాలని కేంద్ర ఆరోగ్య శాఖ రాష్ట్రానికి సూచి ంచింది. పెట్–సి.టి, స్పెక్ట్ ఇమేజింగ్, రేడియో థెరపీ సేవల్ని గ్రామాణ మరియు సెమీఅర్బన్ ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాల్సిన అవసరముందని కేంద్రం స్పష్టం చేసింది. 60 శాతం నుండి 90 శాతం వరకు వివిధ వయ స్కులు దంత సమస్యలతో బాధపడుతున్నా అవసరాల మేరకు వైద్య సేవలు లభించడంలేదని కేంద్రం ఆందోళన వ్యక్తం చేసింది. సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో దంత వైద్య పరికరాలు, వైద్యుల లభ్యత తగు స్థాయిలో లేవని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పిపిపి ద్వారా దంత వైద్య సేవల్ని పటిష్టం చేయాలని కేంద్ర ఆరోగ్య శాఖ కోరింది.

వ్యాధి నిర్ధారణలో ఎంతగానో ఉపకరించే ఎక్స్‌రే, సి.టి, ఎంఆర్‌ఐ యంత్రాల లభ్యతను విస్తృతం చేయాలని, అందుకు పిపిపి విధానం ఉపయోగపడుతుందని కేంద్రం తెలిపింది.

క్యాన్సర్ మహమ్మారిపై యుద్ధంలో భాగంగా ముందస్తు స్క్రీనింగ్ మరియు వ్యాధి నిర్ధారణ కసం క్యాన్సర్ డేకేర్ సెంటర్ల ఏర్పాటుకు కూడా పిపిపి అనువైన విధానమని కేంద్ర ఆరోగ్య శాఖ తెలిపింది. 2027–28 లోగా దేశ వ్యాప్తంగా అన్ని ప్రభుత్వాసుపత్రుల్లో డే కేర్ సెంటర్లు ఏర్పాటు చేయాలన్నదే కేంద్రం లక్ష్యమని, ఈ దిశగా 2025–26 సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ కు 14 సెంటర్ల మంజూరు చేశామని కేంద్ర ఆరోగ్య శాఖ లేఖలో పేర్కొంది. ఈ లేఖ వివరాలను కార్యదర్శి సౌరభ్ గౌర్ వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ దృష్టికి తీసుకొచ్చారు.

## భోగి మంటల్లో సర్కారు జీవోలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ ప్రజలు జరుపుకున్న భోగి పండుగలో సంప్రదాయ భోగి మంటలతో పాటు ఒకానొక విమర్శాత్మక ఘటన చోటుచేసుకుంది. సంక్రాంతి పండుగలో పాతవి దహనం చేయడం సంప్రదాయ భాగమే అయినప్పటికీ, యావత్తు రాజకీయ వాతావరణంలో ఇది ఒక నిరసన పండుగగా కూడా మారింది. ప్రజలు తమ మనోభావాలను, ప్రభుత్వం మీద నెలకొన్న అసంతృప్తిని ప్రదర్శించే ఒక వేదికగా ఉపయోగించుకున్నారు. విజయవాడలో ముఖ్యంగా నాయకులు ప్రభుత్వం తీసుకొచ్చిన కొన్ని గవర్నమెంట్ ఆర్డర్లు ను సంకేతాత్మకంగా భోగి మంటల్లో వేశారు. ప్రభుత్వ నిర్ణయాల ప్రతులను మంట పెట్టడం ద్వారా వారు వ్యతిరేకతను చూపారు. ప్రత్యేకంగా ప్రభుత్వం తీసుకొచ్చిన మెడికల్ కళాశాల విధానంకు సంబంధించినఆ ఆర్డర్లను దహనం చేశారు. నిరుద్యోగ భృతి, జాబ్ క్యాలెండర్ హామీల నేపథ్యం : గత ఎన్నికల సమయంలో, ఉద్యోగం కోసం ప్రయత్నించే పెద్ద సంఖ్యలో యువతకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని టీడీపీ నాయకులు హామీలు ఇచ్చారు. కానీ ఆ హామీ అమలులోకి రాలేదని, లేదా ప్రజలకు అందడం ఆలస్యమైందని తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈ భోగి మంటలలో జరిగిన సర్కార్ జీవోలు/ఆర్డర్లు దహనం అనేది కేవలం పండుగలో పాత దాన్ని కాల్చటం మాత్రమే కాదు, అది ప్రస్తుత ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసే ఒక రాజకీయ ప్రతీకగా మారింది. ఇది ముఖ్యంగా నిరుద్యోగ భృతి అమలు, జాబ్ క్యాలెండర్ విడుదల వంటి హామీలను ప్రభుత్వం ఇప్పటి వరకు అందజేయలేదు అనే భావంతో ఈ కార్యక్రమం చేపట్టారు.

# అంబరాన భోగి సంబరాలు

**● ప్రతీ ఇంటి ముంగిట భోగి మంటలు, ఆటపాటలతో ఘనంగా జరిగిన భోగి ● ఆహ్లాదాన్ని కలిగించిన బొమ్మల కొలువులు, సంప్రదాయ ఆటలు, స్థానిక కళాకారుల ప్రదర్శనలు ● పాల్గొన్న మంత్రులు, శాసన సభ్యులు, అధికారులు**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ భోగి, సంక్రాంతి సంబరాలు రాష్ట్రవ్యాప్తంగా అంబరాన్నంటాయి. మూడు రోజుల సంక్రాంతి పండుగలో తొలి రోజు భోగి వేడుకలు ప్రత్యేకంగా, వైభవోపేతంగా జరుపుకోవడం ఆనవాయితీగా ప్రతి జిల్లాలో ప్రతిభని చూపుతోంది. బుధవారం తెల్లవారుజామునే ఇంటి ముంగిళ్లలో భోగి మంటలు వెలిగించి, ఆటపాటలతో, సంగీతంతో పండుగను ఘనంగా జరుపుకున్నారు ప్రజలు. భోగి పండుగను పురాతన సంప్రదాయం ప్రకారం పాత సమస్యలను, బలహీనతలను దహనం చేసి కొత్త ఆశలు, సంతోషాలతో ముందుకు సాగాలని సంకేతంగా తీసుకుంటారు. భోగి వేడుకలలో బొమ్మల కొలువులు, సంప్రదాయ ఆటలు, స్థానిక కళాకారుల ప్రదర్శనలు ఆహ్లాదాన్ని మరింత పెంచాయి. రాష్ట్రంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు కూడా భోగి వేడుకల్లో పాల్గొని ప్రజలతో కలిసే అవకాశం పొందారు. విజయవాడలో ఈ పండుగ మరింత వైభవంగా జరిగింది. వివాన్ గేటెడ్ కమ్యూనిటీలో ఘనంగా భోగి వేడుకలు నిర్వహించారు. భక్తులను ఆకర్షించిన మరో ప్రదేశం ఇంద్రకీలాద్రి అమ్మవారి ఆలయం, అక్కడ జరిగిన భోగి సంబరాలు మేళవింపుతో ప్రజలను ఉల్లాసభరితంగా గడపించాయి. తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గంలోని నారావారిపల్లెలో కూడా భోగి వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వగ్రామంలోని సొంత ఇంటిని టెంకాయలు, అరటి ఆకులతో ప్రత్యేకంగా అలంకరించి భోగి సంబరాల వైభవాన్ని చూపించారు. పశ్చిమగోదావరి జిల్లాలోని భీమవరం సమీపంలోని పెదఅమిరంలో ఉప సభాపతి రఘురామకృష్ణరాజు నివాసంలో భోగి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్, ఎస్పీ, రాజకీయ ప్రముఖులు, అధికారులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఉప సభాపతి స్వయంగా భోగి మంటలు వెలిగించి వేడుకకు ప్రారంభం ఇచ్చారు. ఏలూరు సమీపంలోని దుగ్గిరాలలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన తరువాత భోగి మంటలు వెలిగించి సంక్రాంతి సంబరాలను ప్రారంభించారు. విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్‌లో ఘనంగా మహా సంక్రాంతి వేడుకలు నిర్వహించబడ్డాయి. మాజీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు దంపతులు పూజా కార్యక్రమాలు నిర్వహించిన తరువాత భోగి మంటలు వెలిగించారు. ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొని గ్రామీణ వాతావరణం సృష్టించిన సెట్‌అప్, సంప్రదాయ నృత్యాలు, పాటలు సందడి మౌదాన్ని పెంచాయి. ఈ వేడుకలు ఈ నెల 9 నుంచి 16 వరకు కొనసాగనుండగా, ప్రతి రోజు ప్రత్యేక కార్యక్రమాలతో సందడి కొనసాగనుంది. నెల్లూరు జిల్లాలో కూడా పెద్ద ఎత్తున భోగి సంబరాలు జరిగాయి. పలు ప్రాంతాల్లో మంత్రి నారాయణ, కుటుంబ సభ్యులు పాల్గొని ప్రజలతో కలిసి భోగి వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. మంత్రి నారాయణ ఈ సందర్భంలో ప్రజలు ఆష్టైశ్వర్యాలతో తులతూగాలని ఆకాంక్షించారు. విజయవాడలో కేశినేని శివనాథ్ ఆధ్వర్యంలో కూడా భోగి మంటలు వెలిగించి సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో గత ప్రభుత్వంలో జగన్ ఫొటోతో ముద్రించిన పాస్ పుస్తకాలను మంటల్లో వేసి దహనం చేశారు. గంగిరెద్దులు, హరిదాసు కీర్తనలు, తెలుగు మహిళల సందడి భోగి వేడుకలకు ప్రత్యేక ఆకర్షణను ఇచ్చాయి. విజయవాడలోని గొల్లపూడి ప్రాంతంలో రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పార్థసారథి పాల్గొన్న సంబరాల్లో, గత ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ఫొటోతో రూపొందించిన జీవో కాపీలను స్థానిక రైతులు, ఎమ్మెల్యేలు, మంత్రి కలిసి భోగి మంటల్లో వేసి దహన చేయడం విశేషం. మంత్రి పార్థసారథి రాష్ట్రం సస్యశ్యామలంగా అభివృద్ధి చెందుతోందని, దేశవ్యాప్తంగా ఆ అభివృద్ధి గుర్తింపున పొందుతోందని తెలిపారు. ఆయన వైసీపీ నాయకులకు రాష్ట్ర అభివృద్ధి స్పష్టంగా కనిపించకపోవడం సిగ్గుచేటుగా ఉందని వ్యాఖ్యానించారు.అనకాపల్లి జిల్లాలో హోం మంత్రి అనిత తన నివాసంలో కుటుంబ సమేతంగా భోగి వేడుకల్లో పాల్గొని రాష్ట్ర ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



భోగి పండుగ వ్యవసాయ సంస్కృతికి ప్రతీకగా, రైతు జీవితానికి విడదీయలేని పండుగ అని హోం మంత్రి తెలిపారు. పాత కష్టాలను వదిలి, కొత్త ఆశలు, ఆకాంక్షలతో ముందుకు సాగాలని, ప్రతి కుటుంబంలో ఆనందం, ఆరోగ్యం, సౌభాగ్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. భోగి పండుగ రాష్ట్ర అభివృద్ధి లక్ష్యానికి తోడ్పడే విధంగా ఘనంగా జరుపుకోబడిందని ఆమె అన్నారు. ఈ భోగి, సంక్రాంతి వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలలో సాంప్రదాయ జ్ఞాపకాలను, ఉత్సాహాన్ని మరింతగా పెంచాయి. సంస్కృతి, సంప్రదాయం, కళలు, ఆటలు, పండుగ ఆహ్లాదం ప్రజల జీవితంలో హర్షం, ఉల్లాసం నింపాయి. భోగి మంటల్లో పాత సమస్యలను దహనం చేసి, కొత్త ఆశలు, సంకల్పాలతో ప్రజలు ముందుకు సాగడం సాంప్రదాయానికి స్ఫూర్తినిచ్చింది.

## రాష్ట్ర ప్రజలకు సీఎం చంద్రబాబు సంక్రాంతి శుభాకాంక్షలు

చిత్తూరు : ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ ప్రజలకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు . రైతన్నలు ఆనందంగా ఉండాలని, కష్టజీవులు శ్రమకు తగిన ఫలితం పొందేందుకు అనువైన పథకాలతో బాధ్యతగా వ్యవహరిస్తామని హామీ ఇచ్చారు. సంక్రాంతి పండుగను నారా, నందమూరి ఫ్యామిలీలు నారావారిపల్లెలో జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోన్న సంగతి తెలిసిందే. ప్రతీ ఏడాదిలానే ఈ సంవత్సరం కూడా చంద్రబాబు తన సొంత ఊరిలో సొంత మనుష్యులు, చిన్నారులతో మమేకమై పెద్ద పండుగను ఆస్వాదిస్తున్నారు. అలాగే రాష్ట్రప్రజలందరికీ సంక్రాంతి పండుగ ఆనందకరంగా సాగాలని చంద్రబాబు ఆకాంక్షించారు. ప్రజలకు సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే పవిత్ర పర్వదినం “మకర సంక్రాంతి” సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు. విశిష్టమైన ఈ సంక్రాంతి పండుగ మీ జీవితాల్లో సుఖసంతోషాలు నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. పాడిపంటలతో పల్లె సీమలు మరింత కళకళలాడాలని, ఆధునికతను సంతరించుకున్నప్పటికీ, మన సంప్రదాయాలను మరచిపోకుండా పాటించాలని కోరుకుంటున్నాను. ఈ సంక్రాంతి పండుగ సందర్భంగా రైతన్నలు ఆనందంగా ఉండాలని, కష్టజీవులు శ్రమకు తగిన ఫలితం పొందాలని, అందుకు అనువైన పథకాలతో ప్రభుత్వం మరింత బాధ్యతతో వ్యవహరిస్తుందని హామీ ఇస్తున్నాను. సంక్రాంతి పండుగ ఆనందంగా జరుపుకోవాలని కోరుకుంటూ మరొక్కమారు అందరికీ శుభాకాంక్షలు. అని సీఎం చంద్రబాబు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ ద్వారా సందేశమిచ్చారు.

# అంటు వ్యాధుల గుర్తింపులో తొలిసారిగా ప్రజల భాగస్వామ్యం

● ఐహెచ్ఐపి వెబ్ లింక్ ద్వారా ఫిర్యాదుల స్వీకరణ ● క్షణాల్లో అంచెలంచెలుగా అధికారులకు సమాచారం రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి వెల్లడి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అంటు వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించి, తక్షణ చర్యలు తెసుకోవడంలో ప్రజలను కూడా భాగస్వాములు చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ నిర్ణయించింది . ఈ దిశగా కేంద్ర ప్రభుత్వం 'డిసీజ్ సర్వైలెన్స్ ప్రోగ్రామ్ కింద రూపొందించిన ఇంటిగ్రేటెడ్ హెల్త్ ఇన్ఫర్మేషన్ ప్లాట్ ఫామ్ వెబ్ లింక్ ద్వారా ప్రజల నుంచి ఫిర్యాదులు, స్వీకరిస్తామని రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ శాఖ కమీషనర్ వీరపాండియన్ తెలిపారు. పరిసరాల అపరిశుభ్రత, మురుగునీటి డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం, తాగునీటి కలుషితమవడం వంటి కారణాలతో కొన్ని ప్రాంతాల్లో ప్రజలు మూకుమ్మడిగా వీరేచనాలు, వాంతులు వంటి అంటువ్యాధుల బారినపడుతున్నారు. ఈ తరహా ఘటనలు పలు సందర్భాల్లో క్షేత్రస్థాయి సిబ్బంది ద్వారా సకాలంలో పైస్థాయి అధికారులకు చేరడంలో జాప్యం జరుగుతోంది. దీనిని అధిగమించే చర్యల్లో బాగంగా ప్రభుత్వం వ్యాదుల నియంత్రణలో ప్రజలను కూడా భాగస్వాములుగా చేయాలని నిర్ణయించినట్లు వీరపాండియన్ వెల్లడించారు. వెబ్ లింక్ ద్వారా రాష్ట్రంలోని అన్ని జిల్లాల ప్రజలు తమ ప్రాంతాల్లో ప్రబలుతున్న వ్యాధులు, వ్యాధుల ఉధృతి గురించిన వివరాల నమోదుకు అవకాశాన్ని కల్పించారు . స్క్రీన్‌పై కనిపించే ఎంట్రీ ఫీల్డ్స్‌లో అవసరమైన సమాచారం నింపడంతో పాటు, సంబంధిత ఫోటోలను అప్లోడ్ చేసే సౌకర్యాన్ని కూడా ఇందులో కల్పించారు. ప్రజలు నమోదు చేసిన సమాచారం క్షణాల్లోనే ఏఎన్ఎం, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి, జిల్లా అధికారులు, రాష్ట్ర స్థాయి అధికారులకు చేరుతుందని కమీషనర్ వివరించారు. ఈ అలర్ట్‌ల ఆధారంగా క్షేత్రస్థాయి సిబ్బంది నుంచి ఉన్నతాధికారుల వరకు అప్రమత్తమై వెంటనే అవసరమైన చర్యలు చేపడతారని పేర్కొన్నారు. ఈ కొత్త అవకాశం ద్వారా ప్రజలు అంటువ్యాధుల నివారణకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# సంక్రాంతి సంబరాల్లో కోళ్ల పందేలు

**పెదఅమిరంలో పాల్గొన్న రాజకీయ నేతలు**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సంక్రాంతి పండుగ సందర్భంగా పశ్చిమగోదావరి జిల్లా కాళ్ల మండలం పెదఅమిరం గ్రామంలో నిర్వహించిన కోళ్ల పందెలు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. గ్రామంలో ఏర్పాటు చేసిన కోళ్ల పందెం బరిలో ఏపీ శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణ రాజు, ఎమ్మెల్యే గంటా శ్రీనివాస రావు స్వయంగా కోళ్లను బరిలోకి దించడంతో ఈ కార్యక్రమానికి ప్రత్యేక ప్రాధాన్యం లభించింది. పండుగ వాతావరణంలో భాగంగా పెద్ద సంఖ్యలో ప్రజలు ఈ కార్యక్రమాన్ని వీక్షించేందుకు హాజరయ్యారు. సంక్రాంతి వేళ ఆంధ్రప్రదేశ్‌లోని గోదావరి జిల్లాలు, కృష్ణా జిల్లాతో పాటు పలు ప్రాంతాల్లో కోళ్ల పందెలు సంప్రదాయ కార్యక్రమాలుగా కొనసాగుతున్నాయి. పండుగ ఉత్సాహం, గ్రామీణ సంస్కృతి ప్రతిబింబంగా ఈ పందెలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని స్థానికులు చెబుతున్నారు. గంగిరెద్దుల ఆటలు, హరిదాసుల సందడి, ముగ్గుల పోటీలు వంటి సంప్రదాయ కార్యక్రమాలతో పాటు కోళ్ల పందెలు కూడా సంక్రాంతి సంబరాల్లో భాగమయ్యాయి.అయితే కోళ్ల పందెల నిర్వహణపై చట్టపరమైన అభ్యంతరాలు కొనసాగుతున్నాయి. జంతువులపై హింసను నిరోధించే ప్రివెన్షన్ ఆఫ్ క్రూరాల్టీ టు అనిమల్స్ చట్టం--1960, అలాగే ఆంధ్రప్రదేశ్ గేమింగ్ చట్టం ప్రకారం కోళ్ల పందెలు, బెట్టింగ్ చట్టవిరుద్ధమని నిబంధనలు ఉన్నాయి. ప్రతి ఏడాది సంక్రాంతి సందర్భంగా కోళ్ల పందెలు నిర్వహించకుండా చర్యలు తీసుకోవాలని హైకోర్టు కూడా అధికారులకు ఆదేశాలు జారీ చేస్తుంటుంది. ఈ నేపథ్యంలో పోలీసులు, జిల్లా యంత్రాంగం పలు చోట్ల హెచ్చరికలు జారీ చేసి, పందెలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ప్రకటించారు.

# వైభవోపేతంగా గోదాదేవి కళ్యాణం...

● దైవిక అనుభూతితో పులకించిన భక్తజనులు ● పెద్ద సంఖ్యలో భక్తుల హాజరు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో పున్నమ్మ తోటలోని దేవస్థానంలో నిర్వహించిన గోదాదేవి కళ్యాణం భక్తుల హృదయాలను పరవశింపజేసింది. శ్రీవైష్ణవ సంప్రదాయానికి ప్రతీకగా నిలిచే ఈ పుణ్యకార్యక్రమం ఆధ్యాత్మిక శోభతో, వేద మంత్రోచ్చారణల నడుమ అత్యంత ఘనంగా సాగింది. ఆలయ ప్రాంగణం అంతటా మంగళవాయిద్యాల నాదాలు, సుగంధ పుష్పాల అలంకరణలు భక్తుల్లో ప్రత్యేకమైన ఆనందాన్ని నింపాయి. ధనుర్మాసం ఆరంభం నుంచి దేవస్థానంలో నిత్యం గోదాదేవి, శ్రీకృష్ణుల స్వామివార్లకు నిత్య కైంకర్యాలు అర్పించారు.అండాళ్‌గా ప్రసిద్ధి చెందిన గోదాదేవి, పరమభక్తితో విష్ణువునే వరుడిగా కోరిన మహానుభావురాలు. ఆమె భక్తి, త్యాగం, ప్రేమకు ప్రతీకగా ఈ కళ్యాణోత్సవాన్ని తిరుమలలో నిర్వహించడం విశేషంగా భావిస్తారు. గోదాదేవి కళ్యాణం ద్వారా భక్తి మార్గంలో నిలకడ, దైవానుభూతి ఎంత శ్రేష్ఠమో భక్తులకు తెలియజేస్తుంది.ధనుర్మాసం ముగింపు సందర్భంగా ఆలయ పండితులు మురళీకృష్ణ స్వామి అయ్యంగార్, వెంకట శశికిరణ్ లు శాస్త్రోక్తంగా వేద మంత్రాలు చదువుతూ గోదాదేవి కథను వివరించారు. విష్ణుచిత్తుడు (పెరియాళ్వారు) తులసివనంలో పాదాలు తీస్తుండగా అయోనిజురాలైన గోదాదేవి భూమిలో దొరికింది. ఆమెను కోదై (పూలమాల) పేరుతో పెంచుకున్నాడు, కాలక్రమేణా గోదాగా పిలిచేవారు.గోదాదేవి (ఆండాళ్) శ్రీరంగనాథుడితో ఐక్యమైన ఘటన భోగి రోజునే జరిగినట్లు పురాణాలు చెబుతాయి. ఆమె తులసీ మాలలు తయారు చేసి విష్ణుమూర్తికి అర్పించుకుని, తిరుప్పావై వ్రతంతో పరమాత్మను పొందిన మహిమ ఈ రోజు పునరావృతం అవుతుంది. ఈ కళ్యాణం సంతానం, కల్యాణ ప్రాప్తికి ఫలదాయకం అని భక్తుల విశ్వాసం. ధనుర్మాస చివరి రోజైన భోగి రోజు విష్ణుచిత్తుని కలలో శ్రీరంగనాథుడు కనిపించి గోదాను శ్రీరంగానికి తీసుకురావాలని చెప్పాడు. అక్కడ భక్తుల సమక్షంలో గోదా రంగనాథునితో ఐక్యమైంది, ఆ కల్యాణ మహిమ ఏటా భోగి రోజు పునరావృతమవుతుందని గోదాదేవి కళ్యాణ విశిష్టతను వివరించారు. కళ్యాణ వేడుకలకు హాజరైన భక్తులు దైవికమైన అనుభూతితో గోదాదేవి ఆశీర్వచనం కోసం ప్రార్థించారు. గోదాదేవి కళ్యాణ మహోత్సవ వేడుకలలో పాల్గొనే సంతానం లేని దంపతులకు సంతానం కలుగుతుందనేది పురాణ గాథ. పెద్ద సంఖ్యలో భక్తుల రాక పురస్కరించుకొని ఆలయ పర్యవేక్షకులు మల్లికార్జున, ఇన్స్పెక్టర్ లలితా రమాదేవి పటిష్టమైన ఏర్పాట్లు చేశారు. సుమారు 3000 మందికి పైగా కల్యాణోత్సవాన్ని తిలకించేందుకు తరలివచ్చారు. దేవస్థానం అధికారులు భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. భక్తులందరూ కల్యాణోత్సవాన్ని భక్తి పారవశ్యంతో తిలకించారు.

## రాష్ట్ర ప్రజానీకానికి భోగి పండుగ శుభాకాంక్షలు

**: మంత్రి అచ్చెన్నాయుడు**




ఏపీ స్టేట్ బ్యూరో,సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర ప్రజలందరికీ భోగి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తు న్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారు తెలిపారు. భోగి పండుగ అనేది వ్యవసాయ సంస్కృతికి ప్రతీకగా, రైతు జీవితంతో విడదీయరాని పండుగగా నిలిచిందని పేర్కొన్నారు. పాత కష్టాలను వదిలి, కొత్త ఆశలు, ఆకాంక్షలతో ముందుకు సాగాలని భోగి మనకు సందేశం ఇస్తుందన్నారు. రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు అహర్నిశలు శ్రమిస్తూ పాలన సాగిస్తున్నారని, వ్యవసాయం, సాగునీరు, మౌలిక వసతులు, పరిశ్రమల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని మంత్రి తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రానికి అవసరమైన నిధులు, ప్రాజెక్టులు సాధిస్తూ అభివృద్ధి బాటలో ముందుకు తీసుకెళ్తున్నారని చెప్పారు.రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, పంటలకు గిట్టుబాటు ధరలు, సాగునీటి సదుపాయాలు, ఆధునిక వ్యవసాయ సాంకేతికత ద్వారా రైతులకు మరింత మేలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి అచ్చెన్నాయుడు గారు స్పష్టం చేశారు. ఈ భోగి పండుగ రాష్ట్ర రైతులకు మంచి ఫలితాలు తీసుకురావాలని, ప్రతి కుటుంబంలో ఆనందం, ఆరోగ్యం, సమృద్ధి వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

# చంద్రగిరి నియోజకవర్గంలో జల్లికట్టు వేడుకలు..

● జల్లికట్టుకు తిరుపతి, చిత్తూరు, తమిళనాడు నుంచి కోడె గిత్తలు

● జల్లికట్టు వేడుకల్లో పాల్గొని పోటీ పడుతున్న యువకులు



తిరుపతి : తిరుపతి జిల్లాలోని చంద్రగిరి నియోజకవర్గం అనుపల్లిలో కాసేపట్లో జల్లికట్టు వేడుకలు ప్రారంభం కానున్నాయి. ఈ వేడుకల్లో పాల్గొనడానికి చిత్తూరు, తిరుపతి జిల్లాలతో పాటు తమిళనాడు నుంచి కూడా వందలాది కోడె గిత్తలు తరలి వచ్చాయి. పశువుల మెడపై కట్టిన బహుమతులను సొంతం చేసుకునేందుకు యువకులు భారీ సంఖ్యలో పోటీ పడుతున్నారు. పండుగను మరింత ప్రత్యేకంగా మార్చేందుకు యజమానులు ఎద్దులను రంగురంగుల పూలతో, ప్రత్యేక ఆభరణాలతో అందంగా అలంకరించారు.ఇక, ఈ జల్లికట్టును వీక్షించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి వేలాది మంది ప్రజలు అనుపల్లికి చేరుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గ్రామంలో భారీగా మోహరించి, భద్రతను పర్యవేక్షిస్తున్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా గ్రామస్తులు ప్రత్యేకంగా ఇనుప గ్రిల్స్, తాత్కాలిక గ్యాలరీలను ఏర్పాటు చేశారు. అనుపల్లి వైపు వచ్చే వాహనాల రద్దీని దృష్టిలో పెట్టుకుని ప్రధాన రహదారుల్లో పోలీసులు ట్రాఫిక్ మళ్లింపు చేపట్టారు. జల్లికట్టుతో పాటు గ్రామంలోని పురాతన సంప్రదాయాలను పాటిస్తూ నిర్వహించే ఈ వేడుకతో స్థానికంగా పండుగ వాతావరణం నెలకొంది.

# జాతరను తలపిస్తున్న బరులు

● తెలుగు రాష్ట్రాల్లో అంబరాన్నంటుతున్న సంక్రాంతి సంబరాలు ● వేడుకల్లో భాగంగా జోరుగా సాగుతున్న కోడిపందేలు

● బరుల వద్ద పందెం రాయుళ్లు, వీక్షకులతో కోలాహలం



అమరావతి : తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సందడి కొనసాగుతోంది. వేడుకల్లో భాగంగా ఏపీలోని పలు ప్రాంతాల్లో కోడిపందేలు జోరుగా సాగుతున్నాయి. బరుల వద్ద పందెం రాయుళ్లు, వీక్షకులతో కోలాహలం నెలకొంది. ఉమ్మడి కృష్ణా జిల్లాలో కోడిపందేలు జోరుగా సాగుతున్నాయి. కోడి పందేలను చూసేందుకు ప్రజలు పెద్దఎత్తున తరలివస్తున్నారు. సంప్రదాయబద్ధంగానే కోడి పందేలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు చెబుతున్నారు. కంకిపాడులో కోడిపందేలుకు భారీ బరులు ఏర్పాటు చేశారు. రాష్ట్ర నలుమూలల నుంచి పందేలను వీక్షించేందుకు అధిక సంఖ్యలో జనాలు తరలివచ్చారు.జబర్దస్త్ ఫేం రాకెట్ రాఘవ పందేలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కుటుంబ సమేతంగా జరుపుకునే పండగ సంక్రాంతి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సంబరాల్లో పాల్గొనేందుకు తెలంగాణ వాసులు మూడు నెలల ముందు నుంచే ప్రణాళిక సిద్ధం చేసుకుంటారని తెలిపారు. కంకిపాడు జరుగుతున్న పందేలతో మొత్తం పండుగ అంతా అక్కడే ఉన్నట్లు కనిపిస్తుంది. ఈ క్రమంలో రాకెట్ రాఘవ పందేలను ఉద్దేశిస్తూ మాట్లాడారు.'కోడి పందేలు ఉత్సాహభరిత వాతావరణంలో జరుగుతున్నాయి. నిర్వాహకులు ఏర్పాట్లు బాగా చేశారు. నేనూ, మా స్నేహితులు ప్రతీ సంవత్సరం సంక్రాంతి పండుగ కోసం ఎంతగానో ఎదురుచూస్తాం. మాకు మూణ్నెళ్ల ముందు నుంచే సందడి మొదలవుతుంది. స్థానికంగా జరిగే కోడి పందేలు చూడటానికి కుటుంబంతో కలిసి వస్తాం. ఇక్కడ కోడి పందేలు ఎంతో జోరుగా సాగుతున్నాయి.' జబర్దస్త్ ఫేం హాస్య నటుడు రాకెట్ రాఘవ అన్నారు.

**కృష్ణా జిల్లా వ్యాప్తంగా కోడి పందేల జోరు :** విజయవాడ గ్రామీణ ప్రాంతమైన రామవరప్పాడులో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి. కోడి పందేలు పెద్దఎత్తున నిర్వహిస్తున్నారు. బరుల వద్ద ఆకర్షణీయమైన బహుమతులు పెట్టారు. వరుసగా 5 పందేలు లేదా ఆరు పందేలు గెలిచిన వారికి బైకులను గిఫ్ట్ గా ఇవ్వనున్నారు. వీటిని చూసేందుకు జనం పెద్దఎత్తున తరలివచ్చారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో కృష్ణాజిల్లా కేసరపల్లిలో కోడిపందేలు ఉత్సాహ వాతావరణంలో జరుగుతున్నాయి.

వివిధ ప్రాంతాల నుంచి తమ కోళ్లను బరిలో నిలిపేందుకు కేసరపల్లికి చేరుకున్నారు. కోడిపందేలు మన సాంప్రదాయంలో ఒక భాగమని, వాటిని చూడటం చాలా సంతోషంగా ఉందని కోడి పందేలు వీక్షించేందుకు వచ్చిన వారు అంటున్నారు. ఏర్పాట్లన్నీ బాగా చేశారని తెలిపారు.

**జాతరను తలపిస్తున్న బరులు :** భోగి వేడుకలు ప్రారంభమైన నేపథ్యంలో గోదావరి జిల్లాలను తలపించేలా ఉమ్మడి కృష్ణా జిల్లాలో కోడిపందేలు సాగుతున్నాయి. విజయవాడ సమీపంలోని గుణదలలో కోడి పందేలు పెద్దఎత్తున నిర్వహిస్తున్నారు. వీటిని చూసేందుకు ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. కృష్ణాజిల్లా గుడివాడ నియోజకవర్గంలో సంక్రాంతి కోడిపందాలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. కోడిపందాలు, కోత ముక్కలతో లక్షలాది రూపాయలు చేతులు మారుతున్నాయి. సంక్రాంతి బరులు జాతరను తలపిస్తున్నాయి. కోడి పందాలు చూసేందుకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

# జగన్ పాటకు అంబటి మాస్ స్టెప్పులు..

**పవన్‌పై కీలక వ్యాఖ్యలు**



అమరావతి : తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరుగుతున్నాయి. అయితే ఈ సంబరాల్లో గుంటూరులో నిర్వహించిన భోగి వేడుకల్లో మాజీ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబటి రాంబాబు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సంప్రదాయబద్ధంగా సాగిన ఈ వేడుకల్లో ఆయన పార్టీ శ్రేణులతో కలిసి ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. భోగి మంటలు వేసి, లోకకల్యాణం జరగాలని ఆకాంక్షిస్తూ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం కనిపించింది.

**వైసీపీ పాటలకు స్టెప్పులు :** వేడుకల సమయంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి సంబంధించిన వైసీపీ ప్రచార గీతాలు, ఉత్సాహభరితమైన జానపద పాటలు ప్లే చేయగా, అంబటి రాంబాబు తనదైన శైలిలో డ్యాన్స్ చేశారు. ముఖ్యంగా జగన్ నామస్మరణతో సాగే పాటలకు ఆయన వేసిన స్టెప్పులు అక్కడి వారిని ఎంతగానో అలరించాయి. గతంలో కూడా ఆయన పలు సందర్భాల్లో డ్యాన్స్ చేసి వార్తల్లో నిలిచిన సంగతి తెలిసిందే, ఇప్పుడు మరోసారి అదే జోష్‌ను ప్రదర్శించారు.

**కార్యకర్తల్లో నూతనోత్తేజం :** అంబటి రాంబాబు కార్యకర్తలతో మమేకమై డ్యాన్స్ చేయడంతో వైసీపీ శ్రేణులు పెద్ద ఎత్తున కేరింతలు కొట్టారు. తన చుట్టూ ఉన్న నాయకులు, అనుచరులతో కలిసి ఆయన హుషారుగా కదం తొక్కారు. రాజకీయ ఒత్తిళ్ల నడుమ ఇలాంటి పండుగ వేడుకల్లో నాయకులు స్వయంగా పాల్గొని ఉత్సాహాన్ని నింపడం పార్టీ క్యాడర్‌లో నూతనోత్తేజాన్ని నింపిందని స్థానిక నాయకులు అభిప్రాయపడ్డారు.

# మదనపల్లె రహదారులకు మహర్దశ

● కేంద్ర ప్రభుత్వ నిధులతో అద్భుతంగా తయారైన జాతీయ రహదారులు ● 55.90 కి.మీ రహదారి నిర్మాణానికి రూ.1,577 కోట్లు వ్యయం ● సగానికి తగ్గిన దూరాభారం



మదనపల్లె: మదనపల్లె వాసులు తిరుపతి, రాయచోటి, అనంతపురం వెళ్లాలంటే ప్రయాణం ఒకప్పుడు నరకప్రాయంగా ఉండేది. సరైన రహదారి వ్యవస్థ లేక ప్రజలు అవస్థలు పడేవారు. ఇప్పుడు ఆ పరిస్థితులు మారిపోయాయి. మదనపల్లె కేంద్రంగా ఏర్పడిన అన్నమయ్య జిల్లాలో జాతీయ రహదారులకు మహర్దశ వచ్చింది. కేంద్ర ప్రభుత్వ నిధులతో జాతీయ రహదారులు అద్భుతంగా తయారయ్యాయి.మదనపల్లె నుంచి పీలేరుకు: మదనపల్లె నుంచి పీలేరుకు 55.90 కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి రూ.1,577 కోట్లు ఖర్చు చేశారు. పీలేరు నుంచి తిరుపతి సమీపంలోని చెర్లోపల్లె వరకు 38.17 కిలోమీటర్ల దూరం ఉండగా 18.10 కిలోమీటర్ల రహదారి నిర్మాణాన్ని రూ.360 కోట్లతో పూర్తి చేశారు. ఈ రహదారి పూర్తయినప్పటి నుంచి మదనపల్లె, పరిసర మండలాల నుంచే కాకుండా కర్ణాటక రాష్ట్రం నుంచి తిరుపతికి వెళ్లే ప్రయాణికులు, వాహనాల సంఖ్య కూడా భారీగా పెరిగింది. 2.30 గంటల్లో తిరుపతి చేరుకునేలా: మదనపల్లె–తిరుపతి రహదారి ప్రారంభం కావడంతో రవాణా సౌలభ్యం పెరిగింది. గతంలో తిరుపతి వెళ్లాలంటే 3.30 గంటల సమయం పట్టేది. ఇప్పుడు 2.30 గంటల్లోనే తిరుపతికి చేరుకునేలా మారింది. సత్యసాయి జిల్లాకు సులువుగా మదనపల్లె నుంచి ములకల చెరువు రోడ్డు విస్తరణ కోసం 40.46 కిలోమీటర్లకు గాను రూ.342.91 కోట్లు కేటాయించి పనులు పూర్తి చేశారు. దీంతో మదనపల్లె నుంచి సత్యసాయి జిల్లాకు వెళ్లేందుకు రవాణా సౌలభ్యం పెరిగింది.

రాయచోటి నుంచి చాగలమర్రి ప్రాంతానికి జాతీయ రహదారి నిర్మాణానికి రూ.1,250 కోట్లతో పనులు చేపట్టారు. రాయచోటి నుంచి వేంపల్లె వరకు రూ.250 కోట్లు ఖర్చు పెట్టి రోడ్ల నిర్మాణాలు అద్భుతంగా తీర్చిదిద్దారు. దీంతో వైఎస్సార్ కడప జిల్లాకు వెళ్లే మార్గం పూర్తయింది. రాయచోటి నుంచి చిత్తూరు వెళ్లే జాతీయ రహదారి పనులు జరుగుతున్నాయి. జిల్లాలోని మదనపల్లె, పీలేరు, రాయచోటి పరిధిలో రాచమార్గాలుగా మారడంతో రవాణా సౌకర్యాలు పెరగడంతో పాటు మదనపల్లెలోని హార్సిలీ హిల్స్‌కు కూడా పర్యాటకులు పెరుగుతున్నారు.

రేపు ప్రారంభం కానున్న కాజా–గొల్లపూడి బైపాస్: విజయవాడ పశ్చిమ బైపాస్‌లో కాజా నుంచి గొల్లపూడి, ఏలూరు వైపు (ఒకవైపు) వెళ్లే వాహనాలను సంక్రాంతి సందర్భంగా ఈ నెల 15 (గురువారం) నుంచి అనుమతించనున్నారు. ట్రయల్ రన్ కింద ద్విచక్ర వాహనాలు, కార్లు, బస్సులు, లారీలు ఇలా అన్ని రకాల వాహనాలు బైపాస్‌లో ప్రయాణించేందుకు అవకాశం కల్పించనున్నారు. ఈ మేరకు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు.బుధవారం బైపాస్‌ను ఒకసారి పరిశీలించి గురువారం నుంచి వాహనాలను అనుమతించేందుకు సిద్ధమయ్యారు. దీంతో చెన్నై, గుంటూరు వైపు నుంచి వచ్చే వాహనాలు కాజా టోల్‌గేట్ దాటిన తర్వాత పశ్చిమ బైపాస్‌లోకి వచ్చి గొల్లపూడి మీదుగా చిన్నఅవుటపల్లి వరకు వెళ్లి, అక్కడ ఏలూరువైపు హైవేలోకి చేరుకొని వెళ్లిపోవచ్చు. ఇప్పటికే గొల్లపూడి నుంచి చిన్నఅవుటపల్లి మీదుగా వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. గురువారం కాజా వైపు నుంచి వచ్చే వాహనాలు నేరుగా ఏలూరువైపు వెళ్లొచ్చు.

గుంటూరు వైపు నుంచి వచ్చే వాహనాల కోసం: అలాగే గుంటూరు వైపు నుంచి వచ్చే వాహనాలు ఈ బైపాస్‌లో గొల్లపూడి వద్ద విజయవాడ–హైదరాబాద్ హైవేలోకి చేరుకొని హైదరాబాద్ వైపు వెళ్లిపోవచ్చు. దీంతో గుంటూరు వైపు నుంచి వచ్చే వాహనాల్లో ఏలూరు, హైదరాబాద్ వెళ్లే వాహనాలేవీ విజయవాడ నగరంలోకి రావాల్సిన అవసరం ఉండదు. అయితే ఈ పశ్చిమ బైపాస్‌లో గొల్లపూడి వైపు నుంచి వచ్చే వాహనాలకు మాత్రం ప్రస్తుతం కాజా వరకు వచ్చేందుకు అవకాశం లేదని ఎన్‌హెచ్ఏఐ అధికారులు తెలిపారు. మధ్యలో కొన్ని చోట్ల పనులు జరుగుతున్నాయని అధికారులు తెలిపారు. ఆ వాహనాలకు ప్రస్తుతం అనుమతి ఉన్నట్లే గొల్లపూడి వైపు నుంచి వచ్చేటప్పుడు కృష్ణా నది పై వంతెన, సీడ్ యాక్సెస్ రోడ్డు దాటిన తర్వాత మంగళగిరి–మందడం రోడ్డులోకి చేరుకొని సచివాలయం, హైకోర్టు వైపు వెళ్లొచ్చని తెలిపారు.

# ఎక్కడ లిక్కర్ కొన్నా ఒకటే రేటు..!

**ఏపీ ఎక్సైజ్ పాలసీలో కీలక మార్పులు**

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో మద్యం కొనుగోలు చేసే వారికి, అలాగే బార్ వ్యాపారులకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. ఎక్సైజ్ పాలసీలో కీలక మార్పులు చేస్తూ, బార్లపై విధిస్తున్న అదనపు రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్‌ను పూర్తిగా రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో ఇకపై వైన్స్ అయినా.. బార్ అయినా.. ఎక్కడ లిక్కర్ కొనుగోలు చేసినా ఒకే రేటు అమల్లోకి రానుంది. ఈ మేరకు ఏపీ ఎక్సైజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేష్ కుమార్ మీనా కీలక ఉత్తర్వులు జారీ చేశారు. 2019 నవంబర్ నుంచి అమల్లో ఉన్న ప్రత్యేక అదనపు రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్‌ను తొలగిస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేసింది. ఇప్పటివరకు ఒకే మద్యానికి రిటైల్ షాపుల్లో ఒక ధర, బార్లలో మరో ధర ఉండేది. తాజా మార్పులతో ఇకపై రిటైల్ షాపులు, బార్ల మధ్య ధరల తేడా ఉండదు.అయితే, లిక్కర్ ధరల్లో సమానత్వం తీసుకురావడమే ఈ మార్పుల ప్రధాన ఉద్దేశమని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఏపీఎస్‌బీసీఎల్ డిపోల నుంచి బార్లకు సరఫరా చేసే ఐఎంఎఫ్ఎల్, ఎఫ్ఎల్‌పై ఇకపై అదనపు పన్ను విధించరాదని ఉత్తర్వుల్లో స్పష్టంగా పేర్కొన్నారు. అలాగే ఎక్సైజ్ చట్టాల ప్రకారం కొత్త నోటిఫికేషన్ జారీ చేయాలని, 2025 బార్ లైసెన్స్ నిబంధనల్లో అవసరమైన సవరణలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# కోడిపందేలు - ఓడినోడికి అప్పులు

● గెలిచినోడు గొప్పలకు పోయి ఖర్చులు ● కోడిపందేల్లో కష్టార్జితం కోల్పోయి అప్పుల్లో మునిగిపోతున్న సామాన్యులు

● తాహతుకు మించి పందేలు కట్టి ఇల్లు గుల్ల చేసుకుంటున్న వైనం ● కిందటి ఏడాది అప్పుకు వడ్డీ తప్ప అసలు తీర్చలేని పరిస్థితి

అమరావతి : సంక్రాంతి నేపథ్యంలో గ్రామాల్లో సందడి నెలకొంది. పండగ అంటే కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువులంతా ఒక చోట చేరి సరదాగా గడపాల్సిన సమయం. అయితే కొంత మంది దీనిని తమ సంపాదనకు మార్గంగా మార్చేశారు. సంప్రదాయం పేరిట కోడి పందేలు, గుండాటలను విచ్చలవిడిగా నిర్వహిస్తూ రూ.కోట్లు వెనకేసుకుంటున్నారు. ఫలితంగా దీని బారిన పడిన సామాన్యులు కష్టార్జితం కోల్పోయి అప్పుల్లో మునిగిపోతున్నారు. బరిలో ఓ మోస్తరు ఆర్థిక స్థోమత ఉన్నవారు ఉంటుండగా బరి బయట ఉన్న వేల మంది సామాన్యులు పందేలు కట్టి ఇల్లు గుల్ల చేసుకుంటున్నారు.

**అప్పుల్లో కూరుకుపోతున్న కుటుంబాలు:** పండగ మూడు రోజులు జిల్లాలో నిర్వహించే కోడి పందేలు, గుండాట వల్ల అనేక కుటుంబాలు ఆర్థికంగా చితికి పోతున్నాయి. ఒకసారి జూదం ప్రారంభించాక నిండామునిగే వరకు చాలా మంది బయటకు రావడం లేదు. ఇలా రూ.లక్షల్లో పోగొట్టుకుని కష్టాల్లో కూరుకుపోతున్నారు. అప్పులు పెరగడం, ఆస్తులు అమ్మడంతో కుటుంబ కలహాలు ఏర్పడుతున్నాయి.

**కోడిపందేల బారిన చితికిపోయిన కథలెన్నో :** కోనసీమ జిల్లాలో అల్లవరం ప్రాంతానికి చెందిన చిరుద్యోగి జీతం రూ.20 వేలు. గత ఏడాది కోడి పందేల్లో రూ.2.60 లక్షలకుపైగా నష్టపోయాడు. ఏడాదంతా కుటుంబం గడవడం కష్టంగా మారింది.తూర్పుగోదావరి జిల్లా ఉప్పలగుప్తం మండలానికి చెందిన ఓ వ్యక్తి కుమారుడిని ఇంటర్మీడియట్‌లో చేర్పించాలని రూ.2.50 లక్షలు ఉంచాడు. ఈలోగా సంక్రాంతి కోడి పందేల్లో ఆ డబ్బంతా పోగొట్టుకున్నాడు. రాజీపడి చిన్న కళాశాలలో చేర్పించాడు.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో రాజోలుకు చెందిన ఓ వ్యక్తి కోడిపందేల బరుల వద్ద గుండాటలో రూ.2 లక్షలు పోగొట్టుకున్నాడు. ఏడాది గడిచినా వడ్డీ తప్ప అసలు తీరలేని పరిస్థితి ఉండటం గమనార్హం.

**చివరకు లాభపడేది నిర్వాహకులే:** బరిలో రక్తమోడుతూ కోడి కుప్పకూలుతోంది. దాంతో వెంటనే రూ.కోట్లు చేతులు మారుతున్నాయి. కానీ ఓడినవాడు మాత్రం అప్పుల ఊబిలోకి వెళ్లిపోతున్నాడు. గెలిచిన వాడు గొప్పల కొద్దీ ఖర్చుపెట్టి ఆ తర్వాత నెత్తి మీద చెయ్యి పెట్టుకుంటున్నాడు. చివరకు ఈ జూదంలో కొల్లగొట్టేది, లాభపడేది నిర్వాహకులే అవుతున్నారు. విజేతలు పరాజితులు ఇద్దరూ ఈ కోడిపందేల పోటీల్లో బాధితులే కావడం ఆందోళన కలిగించే అంశంగా పరిగణించవచ్చు.

**బరిలో దిగిన కోళ్లు:** తూర్పు గోదావరి జిల్లావ్యాప్తంగా సంక్రాంతి పండుగ మొదటి రోజు కోడి పందేల జాతర మొదలైంది. కోడిపందేలకు అనుమతులు రావడంతో పందెం రాయుళ్లు బరుల వద్దకు పోటెత్తారు. నిడదవోలు నియోజకవర్గవ్యాప్తంగా



గ్రామాల్లో భారీ స్థాయిలో కోడిపందేలు ప్రారంభమయ్యాయి. పెద్దఎత్తున పందెం డబ్బులు చేతులు మారుతున్నట్లు సమాచారం. కోడి పందేలు చూసేవారి కోసం నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఎల్ఈడీ తెరలపై పందేల పోటీలను ప్రదర్శిస్తున్నారు. మహిళలు సైతం కోడి పందేలు తిలకించేందుకు పెద్దఎత్తున తరలివచ్చారు. కోడిపందేలతో పాటు గుండాటలు బాహాటంగా జరుగుతున్నాయి. ఈ 3 రోజుల్లో జిల్లావ్యాప్తంగా 250 కోట్ల రూపాయలు పందెం డబ్బులు చేతులు మారతాయని అంచనా వేస్తున్నారు.

**చేతులు మారుతున్న కోట్లు:** కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజవర్గంలో కోడిపందేలు, గుండాటలు జోరుగా సాగుతున్నాయి. గంగవరం, రామచంద్రపురం, కాజులూరు మండలాల్లో బరులు వేసి పెద్దఎత్తున కోడిపందేలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. కోట్ల రూపాయల్లో చేతులు మారుతున్నా పోలీసు, రెవెన్యూ యంత్రాంగం పట్టించుకోలేదని స్థానికులు చెబుతున్నారు. జూదంలో డబ్బు కోల్పోయిన యువకులు బరుల వద్ద వీరంగం సృష్టిస్తున్నట్లు తెలిపారు.

# సంపాదకీయం

suryaeditpage@gmail.com

## వేగం తగ్గాలి.. విలువ పెరగాలి!

ప్రస్తుత డిజిటల్ యుగంలో నిత్యావసర వస్తువులు, ఆహారం మరియు ఇతర సామాగ్రిని కేవలం 10 నిమిషాల్లోనే ఇంటికి చేర్చే త్వరిత వాణిజ్య విధానం భారతీయ నగరాల్లో విపరీతమైన ప్రజాదరణ పొందింది. వినియోగదారులకు ఇది ఎంతో సౌకర్యవంతంగా అనిపించినప్పటికీ, ఈ మెరుపు వేగంతో కూడిన డెలివరీల వెనుక ఉన్న గిగ్ వర్కర్ల పరిస్థితి అత్యంత దయనీయంగా మారుతోంది. బ్లింకిట్, జెప్టో, స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ వంటి సంస్థలు తమ వ్యాపార పోటీలో భాగంగా ప్రవేశపెట్టిన ఈ 10 నిమిషాల డెలివరీ వాగ్దానం, క్షేత్రస్థాయిలో పనిచేసే కార్మికులపై తీవ్రమైన శారీరక మరియు మానసిక ఒత్తిడిని పెంచుతోంది.ఈ అతివేగపు డెలివరీ వ్యవస్థలో ప్రధాన సమస్య రహదారి భద్రత. పది నిమిషాల గడువును చేరుకోవాలనే ఆందోళనలో డెలివరీ రైడర్లు ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించడం, అతివేగంగా వాహనాలను నడపడం మరియు ప్రమాదకరమైన మలుపులు తీసుకోవడం వంటివి చేస్తున్నారు. భారతీయ నగరాల్లోని రద్దీగా ఉండే రోడ్లు, వాహనాల రాకపోకల ఇబ్బందులు మరియు వర్షం వంటి ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో 10 నిమిషాల్లో డెలివరీ చేయడం అసాధ్యమైనప్పటికీ, అల్గారిథమ్స్ ఇచ్చే లక్ష్యాలను పూర్తి చేయకపోతే తమ ఆదాయం ఎక్కడ తగ్గిపోతుందో అనే భయంతో రైడర్లు తమ ప్రాణాలను పణంగా పెడుతున్నారు.మరోవైపు, ఈ పద్ధతి వల్ల గిగ్ వర్కర్ల ఆర్థిక భద్రత కూడా ప్రశ్నార్థకంగా మారుతోంది. డెలివరీల్లో స్వల్ప ఆలస్యం జరిగినా కంపెనీలు జరిమానాలు విధించడం, వినియోగదారుల నుండి తక్కువ గుర్తింపు రావడం వంటివి వారి నెలవారీ సంపాదనపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. గిగ్ వర్కర్లను కంపెనీలు భాగస్వాములుగా పరిగణిస్తాయి తప్ప పూర్తిస్థాయి ఉద్యోగులుగా గుర్తించవు, దీనివల్ల వారికి కనీస వేతనం, ఆరోగ్య బీమా లేదా ఇతర సామాజిక భద్రతా ప్రయోజనాలు అందడం లేదు. అపరిమితమైన పని గంటలు, సరైన విశ్రాంతి లేకపోవడం వల్ల వీరు చిన్న వయసులోనే వెన్నునొప్పి, మానసిక ఒత్తిడి వంటి ఆరోగ్య సమస్యల బారిన పడుతున్నారు.

ఇటీవల ఈ సమస్యలపై దేశవ్యాప్తంగా గిగ్ వర్కర్లు పెద్ద ఎత్తున నిరసనలు మరియు సమ్మెలు చేపట్టారు. ముఖ్యంగా హైదరాబాద్, బెంగళూరు, ఢిల్లీ వంటి నగరాల్లోని వేలాది మంది డెలివరీ ఏజెంట్లు ఈ 10 నిమిషాల విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై స్పందించిన ప్రభుత్వం జోక్యం చేసుకుని, డెలివరీ సంస్థలు తమ ప్రచారాల నుండి 10 నిమిషాల డెలివరీ అనే ప్రకటనలను తొలగించాలని ఆదేశించింది. భద్రత కంటే వేగానికి ప్రాధాన్యత ఇవ్వడం సమంజసం కాదని, కార్మికుల సంక్షేమం ముఖ్యమని స్పష్టం చేసింది.సాంకేతికత ఎంత వృద్ధి చెందినప్పటికీ, మానవ శ్రమను యంత్రాల వేగంతో పోల్చడం తగదు. వినియోగదారులు కూడా తమకు అందే సౌకర్యం వెనుక ఒక సామాన్యుడి కష్టం, భద్రత దాగి ఉన్నాయని గుర్తించాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం కఠినమైన కార్మిక రక్షణ చట్టాలను తీసుకురావడంతో పాటు, కంపెనీలు తమ లాభాల కంటే కార్మికుల ప్రాణాలకు విలువ ఇచ్చినప్పుడే ఈ డిజిటల్ ఆర్థిక వ్యవస్థ సుస్థిరంగా మారుతుంది.

ప్రస్తుత త్వరిత డెలివరీ విధానంలో తలెత్తుతున్న మరో ప్రధాన సమస్య కార్మికులకు అందుతున్న వేతనం మరియు ప్రోత్సాహకాలలో అస్థిరత. ఈ కంపెనీలు అనుసరిస్తున్న వ్యాపార నమూనా ప్రకారం, డెలివరీ చేసే దూరాన్ని బట్టి కాకుండా చేసే సమయాన్ని బట్టి పనితీరును లెక్కించడం వల్ల గిగ్ వర్కర్లు తీవ్రంగా నష్టపోతున్నారు. నగరాల్లోని అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లలో వాహనం పార్క్ చేయడం, సెక్యూరిటీ తనిఖీలు దాటడం మరియు లిఫ్ట్ కోసం వేచి ఉండటం వంటి వాటికి కనీసం ఐదు నిమిషాల సమయం పడుతుంది, కానీ అల్గారిథమ్ వీటిని పరిగణనలోకి తీసుకోకుండా కేవలం పది నిమిషాల వ్యవధిలోనే పని పూర్తి కావాలని ఒత్తిడి చేస్తుంది. ఇది కార్మికుల ఆదాయంపై మరియు వారి ఉత్పాదకత రేటింగ్‌పై ప్రతికూల ప్రభావాన్ని చూపుతోంది.నిరంతరం పెరుగుతున్న పెట్రోల్ ధరలు మరియు వాహన నిర్వహణ ఖర్చులు కూడా ఈ డెలివరీ భాగస్వాములకు భారంగా మారుతున్నాయి. కంపెనీలు ఇచ్చే కమీషన్లు ఈ ఖర్చులకు ఏమాత్రం సరిపోవడం లేదని, దీనివల్ల వారు రోజుకు 12 నుండి 15 గంటల పాటు విరామం లేకుండా పనిచేయాల్సి వస్తోందని కార్మిక సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ముఖ్యంగా రాత్రి వేళల్లో మరియు ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న సమయాల్లో పని చేయడం వల్ల వారి శారీరక ఆరోగ్యం దెబ్బతింటోంది. అదనంగా, వీరికి ఎటువంటి ప్రమాద బీమా సౌకర్యం లేకపోవడం వల్ల, డెలివరీ సమయంలో చిన్న ప్రమాదం జరిగినా ఆ చికిత్స ఖర్చులు భరించడం వారి ఆర్థిక స్థితికి మించిన భారం అవుతోంది.ప్రభుత్వం ఈ పరిస్థితులను గమనించి గిగ్ వర్కర్ల కోసం సామాజిక భద్రతా నిధిని ఏర్పాటు చేయాలని యోచిస్తోంది. దీని ప్రకారం ప్రతి డెలివరీపై కొంత మొత్తాన్ని కార్మికుల సంక్షేమం కోసం కేటాయించాలని కంపెనీలకు సూచిస్తోంది. అలాగే, కేవలం వేగం ఆధారంగా కాకుండా భద్రత మరియు పని నాణ్యత ఆధారంగా కార్మికుల పనితీరును అంచనా వేసేలా మార్పులు తీసుకురావాలని ఒత్తిడి పెరుగుతోంది. డెలివరీ యాప్‌లలో వినియోగదారులు కూడా 'త్వరగా డెలివరీ చేయండి' అనే ఆప్షన్ కాకుండా 'సురక్షితంగా డెలివరీ చేయండి' అనే అంశానికి ప్రాముఖ్యత ఇచ్చినప్పుడే క్షేత్రస్థాయిలో మార్పు వచ్చే అవకాశం ఉంది.భవిష్యత్తులో ఈ 10 నిమిషాల డెలివరీ వ్యవస్థ కొనసాగాలంటే మానవీయ విలువలని విస్మరించకూడదు. కేవలం కంపెనీల మార్కెట్ వాటా కోసం సామాన్య కార్మికుల ప్రాణాలను పణంగా పెట్టే ధోరణి మారాలి. కార్మికులకు కనీస వేతన గ్యారంటీ, ప్రమాద బీమా మరియు పని గంటలపై నియంత్రణ ఉన్నప్పుడే ఈ డిజిటల్ సేవల రంగం బాధ్యతాయుతంగా ముందుకు సాగగలదు. సాంకేతికత అనేది మనిషి జీవితాన్ని సులభతరం చేయడానికే తప్ప, మనిషిని యంత్రంగా మార్చి పీడించడానికి కాదని పాలకులు మరియు కంపెనీలు గుర్తించాలి.త్వరితగతిన వస్తువులను చేరవేసే ఈ హోరాహోరీ పోటీలో పర్యావరణంపై పడుతున్న ప్రభావం మరియు నగరాల మౌలిక సదుపాయాలపై పడుతున్న ఒత్తిడిని కూడా మనం గమనించాలి. కేవలం ఒకట్రెండు వస్తువుల కోసం కూడా పది నిమిషాల్లో డెలివరీ చేయాలనే నిబంధన వల్ల వాహనాల రాకపోకలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. దీనివల్ల నగరాల్లో కాలుష్యం పెరగడమే కాకుండా, రహదారులపై రద్దీ పెరిగి సామాన్య ప్రజలు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డెలివరీ సంస్థలు తమ గోదాములను నివాస ప్రాంతాలకు అత్యంత సమీపంలో ఏర్పాటు చేయడం వల్ల ఆయా వీధుల్లో వాహనాల రాకపోకలు పెరిగి ప్రశాంతత దెబ్బతింటోందని స్థానికులు ఫిర్యాదు చేస్తున్నారు.-మరోవైపు గిగ్ వర్కర్ల పట్ల సమాజం చూపే దృక్పథంలో కూడా మార్పు రావాల్సిన అవసరం ఎంతో ఉంది. వినియోగదారులు తమకు అందే వస్తువు కొద్ది నిమిషాలు ఆలస్యమైతే డెలివరీ చేసే వ్యక్తిపై ఆగ్రహం వ్యక్తం చేయడం, వారిని దుర్భాషలాడటం వంటి ఘటనలు తరచూ వార్తల్లో నిలుస్తున్నాయి. అల్గారిథమ్ విధించే ఒత్తిడికి తోడు కస్టమర్ల నుండి ఎదురయ్యే ఇటువంటి చేదు అనుభవాలు కార్మికులను తీవ్రమైన మానసిక వేదనకు గురిచేస్తున్నాయి. డెలివరీ చేసే వ్యక్తి కూడా ఒక మనిషేనని, వారికి కూడా కుటుంబం, ఆత్మగౌరవం ఉంటాయని గుర్తించడం నాగరిక సమాజం యొక్క బాధ్యత.

ప్రస్తుతం కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు గిగ్ వర్కర్ల సంక్షేమం కోసం ప్రత్యేక బోర్డులను ఏర్పాటు చేసే దిశగా అడుగులు వేస్తున్నాయి. ముఖ్యంగా రాజస్థాన్ మరియు కర్ణాటక వంటి రాష్ట్రాలు గిగ్ వర్కర్ల హక్కుల పరిరక్షణ కోసం చట్టాలను తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాయి. ఈ చట్టాల ప్రకారం డెలివరీ కార్మికులకు ఫిర్యాదు చేసే అవకాశం కల్పించడం, వారి పని పరిస్థితులను పర్యవేక్షించడం మరియు కంపెనీల ఏకపక్ష నిర్ణయాల నుండి వారిని కాపాడటం వంటివి ప్రధాన అంశాలుగా ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లో కూడా ఇటువంటి పటిష్టమైన చట్టాల అవసరం ఎంతైనా ఉంది, తద్వారా వేలాది మంది యువతకు ఈ రంగంలో భద్రత లభిస్తుంది.

మొత్తం మీద చెప్పాలంటే , 10 నిమిషాల డెలివరీ అనేది ఒక విలాసం మాత్రమే కానీ అత్యవసరం కాదు. ఒక మానవ ప్రాణం కంటే వేగంగా అందే వస్తువు ఎప్పుడూ గొప్పది కాదని కంపెనీలు మరియు వినియోగదారులు గ్రహించాలి. వ్యాపార సంస్థలు తమ లాభాల్లో కొంత భాగాన్ని కార్మికుల సంక్షేమానికి, వారి పిల్లల చదువులకు మరియు ఆరోగ్య భద్రతకు కేటాయించాలి. సాంకేతిక పరిజ్ఞానం మనిషి అభివృద్ధికి తోడ్పడాలి కానీ మనిషి శ్రమను దోచుకోవడానికి ఆయుధంగా మారకూడదు. అప్పుడే ఈ డిజిటల్ విప్లవం నిజమైన అర్థంలో సఫలమవుతుంది మరియు సమాజంలోని అన్ని వర్గాలకు మేలు జరుగుతుంది.

# పంచ' తంత్రం -ఎవరి తంత్రం లాభిస్తుంది ?



■ ఈ ఏడాదిలో ఐదు రాష్ట్రాలలో అసెంబ్లీలకు ఎన్నికలు ■ దేశ రాజకీయ ముఖచిత్రంపై తీవ్రప్రభావం చూపే ఆస్కారం ■ ఆయా రాష్ట్రాలలో బలంగా ఉన్న ప్రాంతీయ పార్టీలు ■ ఎలాగైనా తిష్టవేసేందుకు ఎన్‌డిఏ కూటమి తీవ్ర ప్రయత్నాలు ■ దేశ రా.కీయ సమీకరణలలో పెను మార్పులు చూపనున్న వాటి ఫలితాలు

**తేజస్విని**
**హైదరాబాద్**

2026లో జరగనున్న ఐదు రాష్ట్రాల శాసనసభ ఎన్నికలు భారత రాజకీయ ముఖచిత్రంలో ఒక కీలక ఘట్టంగా మారనున్నాయి. రాజకీయ విశ్లేషకులు 'పంచ పటాకా'గా అభివర్ణిస్తున్న ఈ ఎన్నికలు పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళ, అస్సాం మరియు పుదుచ్చేరి రాష్ట్రాలలో ప్రజాస్వామ్య పండుగను తలపించనున్నాయి. కేంద్రంలో అధికారంలో ఉన్న జాతీయ పార్టీలకు మరియు ఆయా రాష్ట్రాల్లో బలంగా ఉన్న ప్రాంతీయ పార్టీలకు మధ్య ఇది ఒక చావో రేవో తేల్చుకునే సమరంగా పరిణమించబోతోంది.ఈ ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు కేవలం రాష్ట్ర ప్రభుత్వాల ఏర్పాటుకే పరిమితం కాకుండా, దేశవ్యాప్త రాజకీయ సమీకరణాలను మలుపు తిప్పే అవకాశం ఉంది. ముఖ్యంగా దక్షిణ భారతదేశంలో తన ఉనికిని చాటుకోవాలని చూస్తున్న బీజేపీకి, తమ పట్టును నిలుపుకోవాలని చూస్తున్న ప్రాంతీయ పార్టీలకు మధ్య సిద్ధాంతపరమైన పోరాటం జరగనుంది. ఓటర్ల నాడిని పట్టుకోవడానికి పార్టీలు ఇప్పటికే వ్యూహ ప్రతివ్యూహాలతో క్షేత్రస్థాయిలోకి దూసుకువెళ్తున్నాయి.ప్రస్తుత రాజకీయ వాతావరణం గతంలో కంటే భిన్నంగా ఉంది. సోషల్ మీడియా ప్రభావం, యువ ఓటర్ల ఆకాంక్షలు మరియు ఆర్థికాభివృద్ధి చుట్టూ తిరుగుతున్న రాజకీయాలు ఈ ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేయనున్నాయి.

**పశ్చిమ బెంగాల్:** పశ్చిమ బెంగాల్ రాజకీయాలు ఎప్పుడూ ఉత్కంఠభరితంగానే ఉంటాయి. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ తన పదిహేనేళ్ల సుదీర్ఘ పాలనను కొనసాగించాలని చూస్తోంది. 'మా మాటి మానుష్' నినాదంతో ప్రజల్లోకి వెళ్తున్న దీదీ, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంపై చూపిస్తున్న వివక్షను తన ప్రధాన ప్రచారాస్త్రంగా మార్చుకున్నారు. సంక్షేమ పథకాలు, ముఖ్యంగా మహిళల కోసం ప్రవేశపెట్టిన పథకాలు తమను మళ్ళీ గెలిపిస్తాయని ఆమె ధీమాగా ఉన్నారు.మరోవైపు, భారతీయ జనతా పార్టీ బెంగాల్‌ను ఎలాగైనా కైవసం చేసుకోవాలని సర్వశక్తులూ ఒడ్డుతోంది. గత లోక్‌సభ మరియు అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన ఓట్ల శాతాన్ని ఈసారి సీట్లుగా మార్చుకోవాలని వ్యూహాలు రచిస్తోంది. రాష్ట్రంలో పెరిగిన అవినీతి, నిరుద్యోగం మరియు చొరబాట్ల అంశాలను బీజేపీ ప్రధానంగా ప్రస్తావిస్తోంది. జాతీయ నాయకత్వం నేరుగా బెంగాల్ ఎన్నికల బాధ్యతలను భుజాన వేసుకోవడం ఇక్కడ పోటీని మరింత తీవ్రం చేస్తోంది.ఈ ఎన్నికల్లో వామపక్షాలు మరియు కాంగ్రెస్ కూటమి ప్రభావం కూడా కీలకంగా మారనుంది. గతంలో బలమైన ఉనికిని చాటుకున్న ఈ కూటమి, తృణమూల్ మరియు బీజేపీల మధ్య ఓట్లు చీలకుండా తమ ఓటు బ్యాంకును కాపాడుకోవాలని చూస్తోంది. ముఖ్యంగా యువ ఓటర్లు మరియు కార్మిక వర్గాలను ఆకర్షించడానికి వారు కొత్త మేనిఫెస్టోతో ముందుకు వస్తున్నారు. త్రిముఖ పోటీ నెలకొంటే అది ఎవరికి లాభిస్తుందనేది ఆసక్తికరంగా మారింది.చివరగా, బెంగాల్ ఎన్నికల్లో హింసాత్మక ఘటనలు జరగకుండా చూడటం ఎన్నికల సంఘానికి పెద్ద సవాల్‌గా మారింది. సున్నితమైన ప్రాంతాల్లో కేంద్ర బలగాల మోహరింపు, ఓటర్లలో ధైర్యాన్ని నింపడం వంటి చర్యలు తీసుకోవాల్సి ఉంది. బెంగాల్ ఓటరు ఎప్పుడూ స్పష్టమైన తీర్పునిస్తారని చరిత్ర చెబుతోంది, ఈసారి ఆ తీర్పు మమతకు అనుకూలంగా ఉంటుందా లేక మార్పును కోరుకుంటుందా అనేది వేచి చూడాలి.

**తమిళనాడు:** తమిళనాడు రాజకీయాలు దశాబ్దాల కాలంగా డీఎంకే మరియు అన్నాడీఎంకేల చుట్టూనే తిరుగుతున్నాయి. ప్రస్తుత ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ తన పాలనలో 'ద్రవిడ మోడల్' అభివృద్ధిని ప్రదర్శిస్తూ ఓటర్ల ముందుకు వెళ్తున్నారు. సామాజిక న్యాయం, విద్య మరియు వైద్య రంగాల్లో సాధించిన పురోగతి తమను మళ్ళీ అధికార పీఠంపై కూర్చోబెడుతుందని డీఎంకే కూటమి గట్టిగా నమ్ముతోంది.అయితే, ఈసారి సమీకరణాలను మార్చేస్తూ సినీ నటుడు విజయ్ 'తమిళగ వెట్రి కజగం' పార్టీతో రంగంలోకి దిగారు. విజయ్ కున్న విపరీతమైన మాస్ ఇమేజ్ మరియు యువతలో ఉన్న క్రేజ్ సాంప్రదాయ పార్టీల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తోంది. ఆయన పార్టీ ఏ వర్గం ఓట్లను చీలుస్తుంది? డీఎంకే వ్యతిరేక ఓటును విజయ్ తనవైపు తిప్పుకోగలరా? అనేది ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ప్రధాన చర్చ.అన్నాడీఎంకే కూడా ఈ ఎన్నికలను తమ ఉనికిని చాటుకునే అవకాశంగా భావిస్తోంది. జయలలిత మరణం తర్వాత ఎదురైన అంతర్గత సంక్షోభాల నుండి కోలుకుని, ఎడప్పాడి పళనిస్వామి నాయకత్వంలో పార్టీని బలోపేతం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. పాత ఓటు బ్యాంకును కాపాడుకుంటూనే, ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను అనుకూలంగా మార్చుకోవాలని వారు చూస్తున్నారు.బీజేపీ కూడా తమిళనాడులో తన వేళ్లను బలంగా నాటాలని ప్రయత్నిస్తోంది. 'వేల్ యాత్ర' వంటి కార్యక్రమాల ద్వారా హిందూ ఓటర్లను ఏకం చేసే ప్రయత్నం చేస్తోంది. అయితే, ద్రవిడ సెంటిమెంట్ బలంగా ఉన్న ఈ రాష్ట్రంలో బీజేపీ ఏ మేరకు ప్రభావం చూపుతుందనేది సందేహమే. మొత్తం మీద తమిళనాడులో ఈసారి చతుర్ముఖ పోటీ నెలకొనే సూచనలు కనిపిస్తున్నాయి.

**కేరళ:**కేరళ రాజకీయాల్లో ప్రతి ఐదేళ్లకు ఒకసారి ప్రభుత్వం మారుతుందనే ఆనవాయితీని గత ఎన్నికల్లో పినరయి విజయన్ చెరిపివేశారు. వరుసగా రెండోసారి అధికారంలోకి వచ్చి రికార్డు సృష్టించిన ఎల్డీఎఫ్, ఈసారి హ్యాట్రిక్ విజయం సాధించాలని పట్టుదలతో ఉంది. ప్రభుత్వ పాలన, కోవిడ్ నిర్వహణ మరియు ప్రకృతి వైపరీత్యాల సమయంలో చూపిన తెగువ తమకు శ్రీరామరక్ష అని ఎల్డీఎఫ్ భావిస్తోంది.కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ కూటమి ఈసారి అధికారాన్ని చేజిక్కించుకోవాలని తీవ్రంగా శ్రమిస్తోంది. ప్రభుత్వంపై వస్తున్న బంగారు స్మగ్లింగ్ ఆరోపణలు, నిరుద్యోగం మరియు ఆర్థిక ఇబ్బందులను వారు ఎండగడుతున్నారు. రాహుల్ గాంధీ ప్రభావం కేరళలో ఎక్కువగా ఉండటం యూడీఎఫ్ కి కలిసి వచ్చే అంశం. యువత మరియు మైనారిటీ ఓటర్లే లక్ష్యంగా వారు తమ ప్రచారాన్ని సాగిస్తున్నారు.బీజేపీ కేరళలో కూడా తన ఉనికిని చాటుకోవాలని చూస్తోంది. క్రైస్తవ ఓటర్లను ఆకర్షించడానికి బీజేపీ చేస్తున్న ప్రయత్నాలు ఈసారి కొంత ఫలితాన్ని ఇచ్చేలా కనిపిస్తున్నాయి. మెట్రో మ్యాన్ ఈ. శ్రీధరన్ వంటి ప్రముఖులను చేర్చుకోవడం ద్వారా విద్యావంతుల ఓట్లను సాధించాలని చూస్తోంది. కొన్ని నియోజకవర్గాల్లో బీజేపీ ఓట్లు గెలుపోటములను శాసించే స్థాయిలో ఉండటం గమనార్హం. కేరళ ఓటర్లు అత్యంత విజ్ఞులైన వారు కావడంతో, ఇక్కడ అభివృద్ధి మరియు అవినీతి రహిత పాలన ప్రధానాంశాలుగా మారుతాయి. శబరిమల వంటి ఆధ్యాత్మిక అంశాలు కూడా అప్పుడప్పుడు తెరపైకి వస్తుంటాయి. ఎల్డీఎఫ్ తన కోటను కాపాడుకుంటుందా లేదా యూడీఎఫ్ తిరిగి పుంజుకుంటుందా అనేది కేరళ రాజకీయాల్లో అత్యంత ఆసక్తికరమైన అంశం.

**అస్సాం:**ఈశాన్య భారతంలో అత్యంత కీలకమైన అస్సాంలో ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం తన స్థానాన్ని మరింత పటిష్టం చేసుకోవాలని చూస్తోంది. అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల కల్పన మరియు హిందూత్వ నినాదం బీజేపీకి బలమైన పునాదులు వేశాయి. హిమంతబిశ్వ శర్మకు ఉన్న ప్రజాదరణపార్టీకి పెద్ద అస్సెట్ గా మారింది.అయితే, జాతీయ పౌర పట్టిక మరియు పౌరసత్వ సవరణ చట్టం వంటి అంశాలు అస్సాంలో ఇప్పటికీ నివురు గప్పిన నిప్పులా ఉన్నాయి. స్థానిక అస్సామీ అస్తిత్వాన్ని కాపాడతామని హామీ ఇస్తున్న ప్రాంతీయ పార్టీలు, బీజేపీ విధానాలను వ్యతిరేకిస్తున్నాయి. ముస్లిం ఓటర్ల ప్రాబల్యం ఉన్న నియోజకవర్గాల్లో ఏఐయూడీఎఫ్ తన పట్టును నిలుపుకోవాలని చూస్తోంది.కాంగ్రెస్ పార్టీ అస్సాంలో మళ్ళీ పుంజుకోవడానికి ప్రయత్నిస్తోంది. గతంలో దశాబ్దాల పాటు అస్సాంను పాలించిన కాంగ్రెస్, ఇప్పుడు స్థానిక పార్టీలతో పొత్తులు పెట్టుకుని బీజేపీని ఢీకొట్టాలని చూస్తోంది. తేయాకు తోట కార్మికుల సమస్యలు, ధరల పెరుగుదల మరియు గిరిజన ప్రాంతాల అభివృద్ధిని వారు ప్రధానంగా ప్రస్తావిస్తున్నారు.అస్సాం ఎన్నికలు కేవలం అధికారం కోసమే కాకుండా, ఈశాన్య రాష్ట్రాల రాజకీయాలపై పట్టు సాధించడానికి బీజేపీకి చాలా ముఖ్యం. ఇక్కడ గెలుపు మిగిలిన చిన్న రాష్ట్రాలైన మణిపూర్, మేఘాలయ వంటి వాటిపై కూడా ప్రభావం చూపుతుంది. అస్సాం ప్రజలు స్థానికతకు మరియు అభివృద్ధికి మధ్య ఏ అంశానికి మొగ్గు చూపుతారో చూడాలి.

**పుదుచ్చేరి:**కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలో రాజకీయం ఎప్పుడూ ఆసక్తికరంగానే ఉంటుంది. ప్రస్తుతం అధికారంలో ఉన్న ఎన్. రంగస్వామి నేతృత్వంలోని ఎన్ఆర్ కాంగ్రెస్ మరియు బీజేపీ కూటమి తమ అధికారాన్ని కాపాడుకోవాలని చూస్తోంది. కేంద్రం నుండి అందుతున్న నిధులు మరియు అభివృద్ధి పనులను వారు ప్రచారంలో వాడుకుంటున్నారు.మరో వైపు, కాంగ్రెస్ మరియు డీఎంకే కూటమి ఇక్కడ బలంగా ఉంది. ముఖ్యంగా తమిళనాడు రాజకీయాల ప్రభావం పుదుచ్చేరిపైఎక్కువగా ఉంటుంది. తమిళనాడులో డీఎంకే బలంగా ఉండటం ఇక్కడి కూటమికి కొంతవరకు కలిసొచ్చే అంశం. రాష్ట్ర హోదా కల్పించాలనే డిమాండ్‌ను విపక్షాలు ప్రధానంగా వినిపిస్తున్నాయి. పుదుచ్చేరిలో ఓటర్ల సంఖ్య తక్కువగా ఉండటం వల్ల, ప్రతి ఓటు కూడా అభ్యర్థుల గెలుపోటములను ప్రభావితం చేస్తుంది. అభ్యర్థుల వ్యక్తిగత ఇమేజ్ ఇక్కడ పార్టీల కంటే ఎక్కువగా పనిచేస్తుంది. గతంలో జరిగిన రాజకీయ పరిణామాలు, ప్రభుత్వాల కూల్చివేత అంశాలు ఓటర్ల మనసులో బలంగా ఉన్నాయి. ఈ చిన్న కేంద్రపాలిత ప్రాంతంలో గెలుపు ద్వారా తమ దక్షిణాది యాత్రను విజయవంతం చేయాలని బీజేపీ భావిస్తోంది. లెఫ్టినెంట్ గవర్నర్ మరియు ముఖ్యమంత్రి మధ్య ఉండే సంబంధాలు కూడా ఇక్కడ రాజకీయాల్లో చర్చనీయాంశమవుతుంటాయి. పుదుచ్చేరి ఓటర్లు ఈసారి ఎవరికి పట్టం కడతారో అనేది ఒక ఆసక్తికర అంశం.

**ఎన్నికల వ్యూహకర్తలు - డిజిటల్ ప్రచారం:** ప్రస్తుత ఎన్నికల్లో సాంప్రదాయ ప్రచార పద్ధతులతో పాటు డిజిటల్ వ్యూహాలకు పార్టీలు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాయి. గతంలో కంటే భిన్నంగా, ప్రతి నియోజకవర్గానికి ఒక సోషల్ మీడియా సైన్యాన్ని పార్టీలు సిద్ధం చేసుకున్నాయి. వాట్సాప్ గ్రూపులు, ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ మరియు ఫేస్‌బుక్ లైవ్‌ల ద్వారా అభ్యర్థులు నేరుగా ఓటర్ల ఇళ్లలోకి చేరుకుంటున్నారు. ముఖ్యంగా పశ్చిమ బెంగాల్ మరియు తమిళనాడు వంటి రాష్ట్రాల్లో ఐ-ప్యాక్ వంటి వ్యూహకర్తల బృందాలు క్షేత్రస్థాయి గణాంకాల ఆధారంగా అభ్యర్థుల ఎంపికలో కీలక పాత్ర పోషిస్తున్నాయి.యువత మరియు మొదటిసారి ఓటు వేసే ఓటర్ల సంఖ్య ఈసారి గణనీయంగా పెరగడం వల్ల, వారిని ఆకర్షించేలా మేనిఫెస్టోలను రూపొందిస్తున్నారు.నిరుద్యోగభృతి, ఉచిత విద్యుత్ మరియు విద్యా రుణాల మాఫీ వంటి అంశాలు డిజిటల్ ప్రచారంలో ప్రధానంగా కనిపిస్తున్నాయి. కృత్రిమ మేధ సాంకేతికతను ఉపయోగించి అగ్ర నేతల ప్రసంగాలను స్థానిక భాషల్లోకి అనువదించి గ్రామీణ ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయి.మరోవైపు, తప్పుడు వార్తలు మరియు ద్వేషపూరిత ప్రసంగాలను అరికట్టడం ఎన్నికల సంఘానికి పెద్ద సవాల్‌గా మారింది. సోషల్ మీడియాలో జరిగే దుష్ప్రచారాన్ని పర్యవేక్షించడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఓటర్లు కూడా డిజిటల్ సమాచారాన్ని ఎంత వరకు నమ్ముతారనేది ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపుతుంది. అభ్యర్థుల వ్యక్తిగత జీవితాల కంటే వారి పనితీరు మరియు హామీల చుట్టూనే డిజిటల్ చర్చ సాగాలని మేధావులు అభిప్రాయపడుతున్నారు.ఈ ఐదు రాష్ట్రాల్లో దాదాపు 15 కోట్ల మందికి పైగా ఓటర్లు తమ తీర్పును ఇవ్వనున్నారు. ఈ భారీ ఓటింగ్ ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహించడానికి లక్షలాది మంది సిబ్బందిని మోహరిస్తున్నారు. టెక్నాలజీ ఎంత పెరిగినప్పటికీ, బూత్ స్థాయిలో ఓటర్లను పోలింగ్ కేంద్రం వరకు తీసుకురాగలిగే పార్టీకే గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. అందుకే 'డిజిటల్ ప్రచారం - గ్రౌండ్ వర్క్' రెండింటినీ సమన్వయం చేసుకునే పార్టీలే రేసులో ముందుంటాయి.

**మహిళా ఓటర్ల నిర్ణయాత్మక పాత్ర:** భారతీయ ఎన్నికల్లో ఇటీవల 'మహిళా ఓటరు' ఒక ప్రత్యేక వర్గంగా అవతరించింది. బెంగాల్‌లో 'లక్ష్మీర్ భండార్' వంటి పథకాలు మమతా బెనర్జీకి ఏ విధంగా అండగా నిలిచాయో, అదే బాటలో తమిళనాడు మరియు కేరళలో కూడా మహిళా కేంద్రిత పథకాలు ఊపందుకున్నాయి. ఉచిత బస్సు ప్రయాణం, గ్యాస్ సిలిండర్ల సబ్సిడీ మరియు స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు వంటివి మహిళా ఓటర్లను ఆకర్షించడానికి ప్రధాన అస్త్రాలుగా మారాయి.కుటుంబ పోషణలో పెరుగుతున్న ధరల ప్రభావం మహిళా ఓటర్ల తీర్పును శాసించనుంది. ద్రవ్యోల్బణం, వంట గ్యాస్ ధరలు మరియు నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలపై గృహిణులు అసంతృప్తితో ఉన్నారు. ఈ వ్యతిరేకతను అధికార పక్షాలు ఎలా అధిగమిస్తాయి, విపక్షాలు దీనిని ఏ విధంగా తమకు అనుకూలంగా మార్చుకుంటాయి అనేది గెలుపోటములను నిర్ణయిస్తుంది. మహిళా రక్షణ మరియు భద్రత కూడా ఈ ఎన్నికల్లో ప్రధాన ఎజెండాగా మారింది.తమిళనాడులో డీఎంకే ప్రవేశపెట్టిన 'మహిళా హక్కుల నిధి' పథకం గ్రామీణ ప్రాంతాల్లో విశేష ప్రజాదరణ పొందింది. దీనికి పోటీగా అన్నాడీఎంకే మరియు విజయ్ పార్టీలు మరింత ఆకర్షణీయమైన హామీలను ప్రకటిస్తున్నాయి. కేరళలో కుటుంబశ్రీ వ్యవస్థ ద్వారా మహిళలు రాజకీయంగా చైతన్యవంతులయ్యారు, ఇది ఎల్డీఎఫ్ ప్రభుత్వానికి కొంత సానుకూలతను కలిగిస్తోంది. అస్సాంలో కూడా గిరిజన మరియు తేయాకు తోట మహిళా కార్మికుల ఓట్లు అత్యంత కీలకం.రాజకీయ పార్టీలు తమ అభ్యర్థుల జాబితాలో కూడా మహిళలకు కనీసం 33 శాతం సీట్లు కేటాయించాలని మహిళా సంఘాల నుండి ఒత్తిడి పెరుగుతోంది. మహిళా ఓటర్లు ఎవరి వైపు మొగ్గు చూపితే ఆ పార్టీకి విజయం దాదాపు ఖాయమని గత ఫలితాలు చెబుతున్నాయి. అందుకే ఈ 'పంచ పటాకా'లో మహిళా ఓటర్ల మనసు గెలుచుకోవడానికి ప్రతి పార్టీ ప్రత్యేక మేనిఫెస్టోలను విడుదల చేస్తోంది.

**జాతీయ రాజకీయాలపై 2026 ఫలితాల ప్రభావం:** ఈ ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వానికి మరియు విపక్షాల 'ఇండియా' కూటమికి ఒక అసిడ్ టెస్ట్ లాంటివి. పశ్చిమ బెంగాల్ మరియు తమిళనాడులో ప్రాంతీయ పార్టీలు బలమైన విజయం సాధిస్తే, కేంద్రంలో విపక్షాల గళం మరింత పెరుగుతుంది. అదే సమయంలో బీజేపీ కేరళ లేదా తమిళనాడులో కనీసం రెండో స్థానానికి చేరుకున్నా, అది ఆ పార్టీ జాతీయ విస్తరణకు పెద్ద విజయంగా పరిగణించబడుతుంది. తమిళనాడులో విజయ్ వంటి కొత్త నాయకుల రాక, ఇతర రాష్ట్రాల్లోని సినీ ప్రముఖులను కూడా రాజకీయాల వైపు ప్రేరేపించే అవకాశం ఉంది. ఈ ఎన్నికల తర్వాత రాజ్యసభలో సీట్ల సమీకరణాలు మారిపోతాయి, ఇది కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో బిల్లులను ఆమోదించుకోవడానికి కీలకంగా మారుతుంది. ప్రాంతీయ పార్టీల మద్దతు లేకుండా జాతీయ రాజకీయాలు నడవడం కష్టమని ఈ ఎన్నికలు మరోసారి నిరూపించనున్నాయి.కాంగ్రెస్ పార్టీకి కేరళ మరియు అస్సాం ఎన్నికలు చావో రేవో సమస్యగా మారాయి. ఈ రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పుంజుకోకపోతే, జాతీయ స్థాయిలో ఆ పార్టీ నాయకత్వంపై ప్రశ్నలు తలెత్తే అవకాశం ఉంది. రాహుల్ గాంధీ ప్రతిష్ట కూడా ఈ ఫలితాలపై ఆధారపడి ఉంటుంది. బీజేపీకి తన 'దక్షిణాది యాత్ర' విజయవంతం కావాలంటే తమిళనాడు, పుదుచ్చేరిలో చెప్పుకోదగ్గ స్థానాలు సాధించాల్సి ఉంటుంది.చివరగా, 2026 మే నెలలో వెలువడే ఈ ఫలితాలు దేశంలో రాజకీయ స్థిరత్వాన్ని మరియు ప్రజల మూడ్‌ను ప్రతిబింబిస్తాయి. రాష్ట్రాల అభివృద్ధి పథకాలు వర్సెస్ జాతీయ సిద్ధాంతాల మధ్య జరిగే ఈ పోరులో గెలిచేది ఎవరైనా, అంతిమంగా ప్రజాస్వామ్యం బలపడాలని ఆశిద్దాం. ఈ ఫలితాలు వచ్చే సార్వత్రిక ఎన్నికలకు ఒక గట్టి పునాదిని వేస్తాయనడంలో ఎటువంటి సందేహం లేదు.

# పెద్దన్న దుర్బుద్ధి ఇంతింత కాదయా

■ అమెరికాకు కంటగింపుగా భారత్-రష్యా దోస్తాన్ ■ ర తమతోనే బిజినెస్ చేయాలంటూ అగ్రరాజ్యం పట్టు ■ రష్యాను ఆర్థికంగా కుదేలు చేయడమే లక్ష్యంగా అమెరికా పావులు ■ వచ్చే నెలలో బిల్లు తీసుకురానున్నట్లు తెలిపిన సెనేటర్ లిండ్సే ■ ఈ నిర్ణయం అమల్లోకి వస్తే భారత్, చైనాకు తీవ్ర ఇబ్బంది ■ భారత ఫార్మా, టెక్స్‌టైల్స్ ఎక్స్‌పోర్ట్స్‌పై తీవ్ర ప్రభావం

**కృష్ణ మారెపల్లి**
**94909 97935**

భారత్-రష్యా దోస్తాన్ అమెరికాకు కంటగింపుగా మారింది. చేస్తే మాతోనే వ్యాపారం.. వేరే వాళ్లతో వద్దు.. అన్నట్లుగా ప్రవర్తిస్తోంది అమెరికా. ప్రపంచంలో ఎవరైనా తమతోనే ఉండాలనే తలబిరుసుతనం ప్రదర్శిస్తోంది అమెరికా. రష్యాతో ఇక వ్యాపారాలకు ఫుల్‌స్టాప్ పెట్టాలని భారత్‌కు అమెరికా సూచించింది. రష్యాతో ఏ రూపంలోనూ వ్యాపార సంబంధాలు వద్దేవద్దంటోంది యూఎస్. ఒకవేళ వ్యాపారం చేస్తే 500శాతం సుంకాలు విధిస్తామని హెచ్చరించింది. దీనికి సంబంధించి సెనెట్ బిల్లు తెచ్చేందుకు యూఎస్ రెడీ అవుతోంది. ఒకవేళ ఈ నిర్ణయం అమల్లోకి వస్తే రష్యా నుంచి 70శాతం చమురు కొనుగోలు చేస్తున్న భారత్, చైనా దేశాలకు తీవ్ర ఇబ్బందికర పరిస్థితి వస్తుంది. ఈ బిల్లుకు ట్రంప్ ఓకే చెప్పారని సెనేటర్ చెప్పడం.. రష్యాను ఆర్థికంగా ఇబ్బందులు గురిచేసే యూఎస్ ప్రయత్నాల్లో ఒకటిగా తెలుస్తోంది. ఒకవేళ ఈ బిల్లు అమల్లోకి వస్తే.. రష్యా నుంచి పెద్దమొత్తంలో క్రూడాయిల్ కొనుగోలు చేస్తున్న భారత్, చైనాలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. భారత ఎగుమతులకు అమెరికా అతిపెద్ద మార్కెట్. ఏటా అమెరికాకు దాదాపు 120 బిలియన్ డాలర్ల విలువైన ఉత్పత్తులు ఎగుమతి అవుతాయి. ఇప్పటికే 50శాతం టారిఫ్‌తో అనేక రంగాలు ఇబ్బంది పడుతున్నాయి. ఒకవేళ టారిఫ్ 500శాతం అమల్లోకి వస్తే భారత్ నుంచి అమెరికాకు పూర్తి స్థాయిలో ఎగుమతులు ఆగిపోయే ప్రమాదముంది. ముఖ్యంగా టెక్స్‌టైల్స్, జెమ్స్ అండ్ జ్యువెలరీ, ఫార్మాస్యూటికల్స్, ఆటో కాంపొనెంట్స్, ఇంజనీరింగ్ ప్రోడక్ట్స్‌కు పెద్ద ఎదురుదెబ్బ తగిలే అవకాశాలున్నాయి. అలాగే లక్షలాది ఉద్యోగాలు ప్రమాదంలో పడతాయి. ఫ్యాక్టరీలు మూసివేసే పరిస్థితి తలెత్తనుంది. ఆర్థిక మందగమనంతో ఎగమతులు తగ్గితే జీడీపీ వృద్ధి రేటు కూడా నేలచూపులు చూడనుంది. రూపాయి మారకం విలువ మరింత పడిపోయే అవకాశముంది. ద్రవ్యోల్బణానికి రెక్కలు రానున్నాయి. ఫారిన్ ఎక్స్ఛేంజ్ రిజర్వులపై ఒత్తిడి మరింత పెరుగుతుంది. దేశీయ స్టాక్ మార్కెట్లు కుదేలయ్యే ప్రమాదముంది. ఒకవేళ రష్యా నుంచి క్రూడాయిల్ దిగుమతులను తగ్గిస్తే దేశంలో ఇంధన ధరలు మరింత పెరుగుతాయి. దిగుమతుల విలువ 10 బిలియన్ డాలర్లకు పైగా పెరిగే అవకాశముంది. ఇది సామాన్యులపై పెనుభారం పెంచే అవకాశముంది. మరోవైపు భారత్‌పై పెత్తనం చెలాయించేలా అమెరికా సెనెటర్ చేసిన వ్యాఖ్యలపై మోదీ సర్కార్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో అన్నది ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. లేక గుంపులో గోవిందాలో మాదిరిగా ఓ సెనెటర్ వ్యాఖ్యలను భారత్ అంతపట్టించుకోకుండా లైట్‌గా తీసుకుంటుందనే టాక్ వినిపిస్తోంది. ఏదేమైనా భారత్‌తో యూఎస్ ప్రెసిడెంట్‌కు చక్కని ఫ్రెండ్‌షిప్ ఉండటంతో ఈ నిర్ణయం తీసుకోకపోవచ్చనే వాదనలు కూడా వినిపిస్తున్నాయి. ఒకవేళ తీసుకున్నా.. భారత్‌కు అందులో నుంచి మినహాయింపు లభించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఆయా పార్టీల్లో నోటి దూల ఉన్న నేతలు ఉండటం సహజమేనని... వారు చేసే వ్యాఖ్యలను పట్టించుకోవాల్సిన అవసరం లేదనే మరో టాక్ కూడా వినిపిస్తోంది.

మరోవైపు ట్రేడ్ డీల్‌కు భారత్, అమెరికా సిద్ధమవుతున్నాయి. చాలా తక్కువ సుంకాలతోనే ఈ డీల్ ఉండనున్నట్లు తాజాగా ట్రంప్ ప్రకటించారు. భారత్ డీల్‌కు ఒప్పుకుంటే తక్కువ సుంకాలు విధించేలా ఒప్పందం కుదురుతుదని ట్రంప్ చెప్పారు. అయితే తమ పార్టీ సెనేటర్ లిండ్సే చేసిన ప్రకటనపై మాత్రం ట్రంప్ స్పందించలేదు. ఏదేమైనా వీలైనంత తొందరగా వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవాలని ఇరుదేశాలు ప్రయత్నిస్తున్నాయి. ఈ క్రమంలోనే దీనిపై చర్చలు కూడా జరుపుతున్నాయి. త్వరలోనే ఈ డీల్‌పై ఓ క్లారిటీ వచ్చే అవకాశముంది.



# కోట్ల కొద్దీ ఓట్ల గల్లంతు సబబేనా?

ఎన్నికల సంఘం రాష్ట్రాల వారీగా ఓటర్ల జాబితాల్ని సవరించే కార్యక్రమం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరిట మొదలుబెట్టింది.ఇప్పుడు నడుస్తున్న రెండవ దశ లో ఒక్క ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోనే రెండున్నర కోట్ల మంది పేర్లు ముసాయిదా జాబితా నుంచి మాయమయ్యాయి.ఇంకో నెలరోజుల పాటు వాటిపై పునః పరిశీలన, అప్పీల్ జరిగి అసలు జాబితా తయారౌతుంది.ఇంతవరకూ రివిజన్ జరిగిన 12 రాష్ట్రాల్లో రద్దయిన ఓట్లు కోట్లలో ఉన్నాయి.అందులో,సంఖ్య పరంగా చూస్తే ఉత్తర ప్రదేశ్ మొదటి స్థానం, శాతాల పరంగా అయితే 18 శాతం తో రెండోస్థానం.దొంగ ఓట్లను, అనర్హుల ఓట్ల ను జాబితా నుంచి తొలగించడం మంచి పనే కానీ ఈ స్థాయిలో తొలగింపుల్లో తప్పులు దొర్లవంటే నమ్మడం కష్టం.ముఖ్యంగా ఈ రివిజన్ ప్రక్రియ కు కేటాయిస్తున్న టైమ్ తక్కువ.హడావిడిగా జరుగుతోంది.తొలగించబడిన అర్హులైన ఓటరు తన అర్హతను తానే నిరూపించుకుని ఓటు హక్కు పొందాల్సి ఉంటుంది.ఆ అవగాహన లేకపోయినా,సమయానికి అందుబాటులో లేకపోయినా ఆ వ్యక్తి అన్యాయంగా ఓటు హక్కు కోల్పోవడం జరుగుతుంది. కాబట్టి ఈ ప్రక్రియ ని సరళతరం చెయ్యాల్సిన అవసరం ఉంది.టైమ్ పెంచి,ఓటరు తాను నిరూపించుకునే బాధ్యతను తగ్గించి అధికారుల బాధ్యతను పెంచాలి.ఈ ప్రక్రియ కు సంబంధించిన వ్యాజ్యం సుప్రీంకోర్టు లో నడుస్తుంది.తమ వాదన ని బలపర్చుకుంటూ ఎన్నికల కమిషన్ చెప్పిందేమిటంటే పౌరుడు కాని విదేశీ ఎవరూ పొరపాటునైనా ఓటు హక్కు పొందకుండా చూడడం తమ రాజ్యాంగ విధి అని.నిజమే.కానీ ఆ పేరుతో కార్యక్రమం హడావిడిగా జరిగి,అర్హుడైన పౌరుడికి ఆ హక్కు దూరం కావడం కూడా రాజ్యాంగ స్ఫూర్తి కి వ్యతిరేకమే.లొసుగులుల్లేని ఓటర్ల జాబితా కోసం అనుసరించే ప్రక్రియ లోపరహితంగా,పౌరులకు సులభమైన రీతిలో ఉండాలి.ఒక పౌరుడు,ఒక ఓటు,ఒక విలువ అన్న రాజకీయ సమానత్వానికి అదే మొదటి మెట్టు.

డా.డి.వి.జి. శంకరరావు,మాజీ ఎంపీ. 9440836931.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గానీ పంపవలసినదిగా మనవి మెయిల్ : suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# బిజినెస్

## నష్టాల్లో ముగిసిన సూచీలు..

### 25,700 దిగువకు నిఫ్టీ



దేశీయ స్టాక్ మార్కెట్లు ఈ రోజు నష్టాలతో ముగిశాయి. ముఖ్యంగా ఐటి, రియల్టీ రంగాల షేర్లలో బిక్కుబిక్కు అమ్మకాల కారణంగా సూచీలపై ఒత్తిడి ఎక్కువగా కనిపించింది. భారత్-అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం మరియు భౌగోళిక రాజకీయ పరిణామాలపై అనిశ్చితి కొనసాగటంతో మార్కెట్లు స్థిరంగా కదలడం సడలించలేదు.
సెన్సెక్స్ ఉదయం 83,358.54 పాయింట్ల వద్ద నష్టంతో ప్రారంభమైంది. మధ్యలో లాభాల్లోకి రావడం చోటుచేసుకున్నప్పటికీ, ఎక్కువ కాలం లాభ స్థాయిలో నిలవలేదు. ఇంట్రాడేలో 83,185.20 నుంచి 83,809.98 వరకు కదలికలు చోటు చేసుకున్నాయి. చివరగా 244.98 పాయింట్ల నష్టంతో 83,382.71 వద్ద ముగిసింది. నిఫ్టీ 66.70 పాయింట్ల నష్టంతో 25,665.60 వద్ద నిలిచింది.
మార్కెట్‌లో ముఖ్యంగా టీసీఎస్, ఏషియన్ పెయింట్స్, మారుతీ సుజుకీ, సన్ ఫార్మా, హిందుస్థాన్ యూనిలీవర్ షేర్లు నష్టపోయాయి. మరోవైపు టాటా స్టీల్, ఎన్టీపీసీ, యాక్సిస్ బ్యాంక్, అల్ట్రాటెక్ సిమెంట్, ఎటెర్నల్ షేర్లు లాభాల్లో నిలిచాయి. రూపాయి విలువ డాలరుతో 90.31 వద్ద ఉంది.
అంతర్జాతీయ మార్కెట్ల పరిస్థితిని పరిశీలిస్తే, బ్రెంట్ క్రూడ్ 65 డాలర్ల వద్ద, బంగారం ఔన్సు 4,636 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. మహారాష్ట్రలో మున్సిపల్ ఎన్నికల కారణంగా జనవరి 15న మార్కెట్లు మూసివేస్తున్నాయి. శుక్రవారం తిరిగి మార్కెట్లు తెరవనుండగా, ఇన్వెస్టర్ల కోసం పరిస్థితి జాగ్రత్తగా పరిశీలన అవసరం.
మార్కెట్‌లో ప్రధాన కారణంగా ఐటి మరియు రియల్టీ రంగాల్లో అధిక అమ్మకాలు కనిపించటం గమనార్హం. ఈ రంగాల కంపెనీల షేర్లపై మోసపాటు అమ్మకాలు సెన్సెక్స్, నిఫ్టీ సూచీలను ఒత్తిడికి లోనుచేశాయి. ఇన్వెస్టర్లు భౌగోళిక రాజకీయ పరిణామాలు, భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై అనిశ్చితి కారణంగా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు. ఈ పరిస్థితి సూచీలలో స్వల్ప లాభాలను కూడా నిలిపి పెట్టలేకపోతోంది.
మొత్తం సూచీలలో నష్టాలను కొన్ని పెద్ద కంపెనీలు మరింతగా ప్రభావితం చేశాయి. టీసీఎస్, మారుతీ సుజుకీ, సన్ ఫార్మా, ఏషియన్ పెయింట్స్, హిందుస్థాన్ యూనిలీవర్ షేర్లు మార్కెట్‌ను నష్టంలో నెట్టడంలో ప్రధాన పాత్ర వహించాయి. అయితే టాటా స్టీల్, ఎన్టీపీసీ, యాక్సిస్ బ్యాంక్, అల్ట్రాటెక్ సిమెంట్, ఎటెర్నల్ వంటి కంపెనీల షేర్లు కొంత లాభాన్ని సాధించాయి. ఈ విరోధభావాల కారణంగా సూచీలు మధ్యస్థాయిలో స్థిరంగా కదిలాయి.
అంతర్జాతీయ మార్కెట్లు మరియు ధరలు కూడా దేశీయ సూచీలను ప్రభావితం చేశాయి. బ్రెంట్ క్రూడ్ 65 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా, బంగారం ఔన్సు 4,636 డాలర్ల వద్ద కొనసాగుతోంది. రూపాయి విలువ 90.31 వద్ద ఉండటం కూడా ఎక్స్పోర్ట్, ఇంపోర్ట్ వ్యాపారాలపై ప్రభావం చూపుతుంది. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మార్కెట్లు జానవరి 15న మూసివేయడం, ఇన్వెస్టర్లకు తిరిగి మార్కెట్లను జాగ్రత్తగా పరిశీలించాల్సిన పరిస్థితిని సృష్టిస్తోంది.

## మారుతి సుజుకి ఇండియన్ ఆయిల్ సేవల విస్తరణ



మారుతి సుజుకి ఇండియా లిమిటెడ్ మరియు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ దేశవ్యాప్తంగా వాహన సేవలను మరింత అందుబాటులోకి తీసుకురావడానికి అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ భాగస్వామ్యం ద్వారా ఇండియన్ ఆయిల్ ఇంధన కేంద్రాల్లో వాహనాల సాధారణ నిర్వహణ, చిన్న మరమ్మత్తులు మరియు ప్రధాన సేవలు అందించబడతాయి. వినియోగదారులు తరచుగా సందర్శించే ప్రాంతాల్లోనే వాహన సంరక్షణ సౌకర్యాలు లభించడం వల్ల సౌలభ్యం పెరుగుతుంది. ఈ సహకారం మారుతి సుజుకి సేవల విస్తరణకు బలాన్ని చేకూర్చడమే కాకుండా, వినియోగదారులకు మెరుగైన అనుభవం, సులభమైన సేవలు మరియు నమ్మకమైన వాహన యాజమాన్యాన్ని అందించడమే లక్ష్యంగా పెట్టుకుంది.

## బ్యాంక్ ఆఫ్ బరోడాకు ఐదు సాంకేతిక పురస్కారాలు




భారతదేశంలోని ప్రముఖ ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన బ్యాంక్ ఆఫ్ బరోడా, ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ నిర్వహించిన ఇరవై ఒకటవ వార్షిక బ్యాంకింగ్ సాంకేతిక పురస్కారాల్లో ఐదు విభాగాల్లో గుర్తింపు పొందింది. ఆధునిక కృత్రిమ మేధస్సు వినియోగం, ఆర్థిక సాంకేతికత మరియు డిజిటల్ ప్రజా మౌలిక వసతుల స్వీకరణ, సమాచార సాంకేతిక ప్రమాద నిర్వహణ, సాంకేతిక ప్రతిభ అభివృద్ధి వంటి నాలుగు విభాగాల్లో విజేతగా నిలిచింది. అదనంగా ఉత్తమ సాంకేతిక బ్యాంక్ విభాగంలో ప్రత్యేక ప్రశంస పొందింది. ఈ అవార్డులు బ్యాంక్ సాంకేతిక నూతనత, భద్రతా వ్యవస్థలు మరియు వినియోగదారుల కేంద్రిత సేవల పట్ల ఉన్న నిబద్ధతను ప్రతిబింబిస్తున్నాయి.

## భారత్‌క్లౌడ్ జేఎల్‌ఎల్ భాగస్వామ్య విస్తరణ



భారత్‌క్లౌడ్ సంస్థ దేశవ్యాప్తంగా మరియు ఎంపిక చేసిన అంతర్జాతీయ ప్రాంతాల్లో కృత్రిమ మేధస్సుకు అనుకూలమైన సార్వభౌమ మేఘ గణన మౌలిక సదుపాయాల నిర్మాణానికి జేఎల్‌ఎల్‌ను సలహాదారుగా నియమించింది. ఈ భాగస్వామ్యం ద్వారా ప్రధాన మహానగరాలు అలాగే ద్వితీయ, తృతీయ స్థాయి నగరాల్లో ఆధునిక ఎడ్జ్ మేఘ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. ఐదవ తరం సమాచార వ్యవస్థలు, వస్తువుల అంతర్జాలం మరియు కృత్రిమ మేధస్సు ఆధారిత డిజిటల్ పరిపాలనకు అవసరమైన బలమైన పంపిణీ మేఘ వ్యవస్థను అభివృద్ధి చేయడం ఈ లక్ష్యం. డేటా సార్వభౌమత్వం, భద్రత, విస్తరణ సామర్థ్యం, పర్యావరణ అనుకూలతకు ప్రాధాన్యం ఇస్తూ, భారత్ డిజిటల్ అనుసంధాన భవిష్యత్తులో కీలక పాత్ర పోషించే దిశగా ఈ చర్య ముందడుగు గా నిలుస్తుంది.

## అమెజాన్ గణతంత్ర దినోత్సవ భారీ ఆఫర్లు




దేశవ్యాప్తంగా వినియోగదారుల కోసం అమెజాన్ గణతంత్ర దినోత్సవ ప్రత్యేక విక్రయాలను ప్రారంభించింది. ఈ అమ్మకాలలో మొబైల్ ఫోన్లు, దుస్తులు, సౌందర్య ఉత్పత్తులు, గృహోపకరణాలు, ఎలక్ట్రానిక్స్, రోజువారీ అవసరాలపై భారీ రాయితీలు అందుబాటులో ఉన్నాయి. ప్రత్యేక సభ్యత్వం కలిగిన వినియోగదారులకు అదనపు పొదుపు అవకాశాలు, బ్యాంకు రాయితీలు, సులభ వాయిదా చెల్లింపులు, మార్పిడి ఆఫర్లు లభిస్తున్నాయి. పంట పండుగలు మరియు జాతీయ వేడుకల సందర్భంలో అవసరమైన ఉత్పత్తులను ఒకేచోట సులభంగా కొనుగోలు చేసేందుకు ఈ విక్రయాలు సహకరిస్తున్నాయి. ఆధునిక కృత్రిమ మేధస్సు ఆధారిత సౌకర్యాలతో వేగవంతమైన డెలివరీ, వ్యక్తిగత అనుభవం మరియు నమ్మకమైన కొనుగోలు సదుపాయాలను అమెజాన్ అందిస్తోంది.

## హెచ్‌సిఎల్‌టెక్ భారత్ వృద్ధికి కొత్త దిశ వ్యూహం




ప్రపంచ స్థాయి సాంకేతిక సంస్థ అయిన హెచ్‌సిఎల్‌టెక్ భారత్‌ను ప్రధాన వృద్ధి మార్కెట్‌గా బలోపేతం చేస్తూ సందీప్ సక్సేనాను కీలక బాధ్యతకు నియమించింది. భారత్‌తో పాటు మధ్యప్రాచ్యం మరియు ఆఫ్రికా ప్రాంతాల వృద్ధికి నాయకత్వం వహించే బాధ్యత ఆయనకు అప్పగించారు. ఈ నిర్ణయం దేశీయ మార్కెట్‌పై సంస్థ దృష్టిని మరింత కేంద్రీకరించడాన్ని సూచిస్తుంది. భారత్ వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థగా ఉన్న నేపథ్యంలో, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, లోతైన నైపుణ్యం మరియు సంపూర్ణ సామర్థ్యాలతో ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగాలకు డిజిటల్ మార్పును వేగవంతం చేయడమే లక్ష్యంగా హెచ్‌సిఎల్‌టెక్ ముందుకు సాగుతోంది. దేశంలో నుంచే ప్రపంచానికి ఉపయోగపడే మేధోసంపత్తి సృష్టిస్తూ, భారత అభివృద్ధి దృక్పథానికి తోడ్పడాలనే నిబద్ధతను సంస్థ ఈ చర్యతో మరోసారి చాటింది.

## అనన్య పాండే సులభ అలవాట్ల నూతన సంవత్సరం



నటి అనన్య పాండే కొత్త సంవత్సరాన్ని పెద్ద లక్ష్యాల ఒత్తిడి లేకుండా సాదాసీదా అలవాట్లతో స్వాగతిస్తోంది. కొత్త సంవత్సరం వచ్చిందంటే సంపూర్ణ మార్పు కావాలనే ఆందోళనకు బదులుగా, చిన్న కానీ నిలకడైన అలవాట్లే ముఖ్యమని ఆమె చెప్పింది. మంచి నిద్ర, తగినంత నీరు తాగడం, క్రమమైన వ్యాయామం వంటి సాధ్యమైన చర్యలపై దృష్టి పెట్టాలని సూచించింది. తన రోజువారీ ఉదయపు అలవాట్లలో భాగంగా బాదంపప్పు తీసుకోవడం వల్ల శక్తి లభించడమే కాకుండా చర్మ ఆరోగ్యానికి మేలు చేస్తుందని పేర్కొంది. చివరగా అందరికీ హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, దయతో కూడిన ఆలోచనాత్మక సంవత్సరానికి పిలుపునిచ్చింది.

## ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ 'సంపద సంక్రాంతి'




హైదరాబాద్: తెలంగాణ యొక్క సుసంపన్న సాంస్కృతిక పండుగైన సంక్రాంతి సందర్భంగా గాలిపటాలను సురక్షితంగా, బాధ్యతాయుతంగా ఎగరేయడంపై ప్రజల్లో అవగాహన కల్పించే లక్ష్యంతో ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ హైదరాబాద్‌లో సంపద సంక్రాంతి కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. పండుగ సాంస్కృతిక మూలాలను గౌరవిస్తూనే, ప్రజలు, పక్షులను గాయాలపాలు చేస్తున్న ప్రమాదకరమైన చైనా మాంజా, గాజు పూత కలిగిన దారాలకు సంప్రదాయ, పర్యావరణహితమైన ప్రత్యామ్నాయాలపై అవగాహన పెంచేలా ఇది తీర్చిదిద్దబడింది.
కమ్యూనిటీ భద్రత, పర్యావరణ పరిరక్షణపై బాధ్యత, సంస్కృతి సంరక్షణ పట్ల నిబద్ధతను ఈ కార్యక్రమం ప్రతిఫలిస్తుంది. నగరవ్యాప్తంగా వివిధ వర్గాల వారికి దీన్ని చేరువ చేసేలా మూడంచెల వ్యూహంతో ఇది రూపొందించబడింది.
"ప్రతి సంక్రాంతికి గాలిపటాలను ఎగరవేయడానికి సంబంధించి, నివారించతగిన ప్రమాదాలను మనం చూస్తూనే ఉన్నాం. పాఠశాలల్లో, ప్రజల్లో వీటిని చర్చనీయాంశాలుగా మార్చి, సురక్షితమైన, సంప్రదాయకమైన ప్రత్యామ్నాయాల గురించి చాటి చెప్పాలనేది సంపద సంక్రాంతి యొక్క ఉద్దేశం. విద్య, సాంస్కృతిక అభిమానం, ప్రజల భాగస్వామ్యాన్ని మేళవించడం ద్వారా అలవాట్లలో దీర్ఘకాలిక మార్పులను తేవడం, పక్షులు మరియు పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుంటూనే, ప్రజలు పండుగను పూర్తి స్థాయిలో ఆస్వాదించేలా చూడటం ఈ కార్యక్రమం యొక్క లక్ష్యం" అని ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ లక్ష్మణ్ వేలాయుధం తెలిప.

## అంతర్జ్ఞాన వైస్ అసిస్టెంట్ తో ఫ్యూచర్ రైడింగ్




ఉల్ట్రావియోలెట్ సంస్థ లాస్వేగాస్ లో జరిగిన సిఇఎస్ 2026 లో తన కొత్త ఎలక్ట్రిక్ మోటార్‌సైకిల్ ఎఫ్77 లో 'వయోలెట్ట అనే ఇంటెలిజెంట్ వైస్ అసిస్టెంట్ ను ప్రదర్శించింది. సౌండ్‌హౌండ్ ఏఐ తో కలిసి అభివృద్ధి చేసిన ఈ సాంకేతికత ద్వారా రైడర్లు వాయిస్ కమాండ్ల ద్వారా మోటార్‌సైకిల్ ఫంక్షన్స్ ను నియంత్రించగలుగుతారు. రైడ్ మోడ్‌లు మార్చడం, నావిగేషన్ ప్రారంభించడం, యూజర్ మాన్యువల్ సమాచారం పొందడం వంటి ఫీచర్లు సులభతరం అయ్యాయి.
వయోలెట్ వాయిస్ అసిస్టెంట్ రైడర్ సేఫ్టీని ప్రధానంగా దృష్టిలో పెట్టి రూపొందించబడింది. రైడ్ ముందస్తు తనిఖీలు, రైడ్ స్టాటిస్టిక్స్, సర్వీస్ అలర్ట్స్ వంటి అంశాలను రైడర్ వాయిస్ కమాండ్ల ద్వారా తెలుసుకోవచ్చు. ఈ సాంకేతికత రైడింగ్ ను మరింత ఇన్‌ట్యూయిటివ్, ఇమ్మర్సివ్ మరియు భవిష్యత్తుకు సిద్ధంగా చేస్తుంది. సీఈఓ నారాయణ్ సుబ్రహ్మణ్యం ప్రకారం, ఏఐ మోటార్‌సైకిల్ అనుభవాన్ని మార్చే ప్రధాన సాధనం అవుతుంది. వయోలెట్ ఏఐ ద్వారా మానవ-యంత్ర పరస్పర చర్యలను మరింత సులభతరం చేస్తూ రైడర్ పూర్తి కేంద్రీకృతంగా రోడ్ పై ఉండగలుగుతారు. సాంకేతికత మరియు రైడర్ అవసరాలను కలిపి మోటార్‌సైకిల్ అనుభవాన్ని భద్రతపూర్వకంగా, సులభతరం చేస్తుంది.
సిటిఓ నిరజ్ రాజ్మోహన్ తెలిపినట్లుగా, వాయిస్ ఇంటిగ్రేటెడ్ హెల్మెట్ ద్వారా వయోలెట్ ఏఐ ఉపయోగపడుతుంది. ఇది రైడర్ మరియు మోటార్‌సైకిల్ మధ్య ఒక సురక్షిత, డిస్ట్రాక్షన్-ఫ్రీ ఇంటర్‌ఫేస్ ను అందిస్తుంది. ఈ వినూత్నత సేఫ్టీ, కనెక్టివిటీ రెండింటినీ మెరుగుపరుస్తూ, రైడింగ్ అనుభవానికి కొత్త ప్రమాణాలను సృష్టిస్తుంది.
వాయొలెట్ ఏఐ ఉపయోగించటం ద్వారా రైడర్ వర్క్‌లోడ్ తగ్గుతుంది. రైడ్ సమయంలో కేవలం వాయిస్ కమాండ్లతో మోటార్‌సైకిల్ ఫంక్షన్లను నియంత్రించడం వల్ల రైడర్ దృష్టి పూర్తిగా రోడ్ పై ఉండగలుగుతాడు. ఇది సాధారణగా డ్యాష్‌బోర్డ్ లేదా ఫంక్షనల్ బటన్లను సాగే అవసరాన్ని తొలగించి, రైడింగ్ మరింత భద్రతా మరియు సౌకర్యవంతంగా మారుస్తుంది.
వాయొలెట్ ఏఐ రైడర్ వ్యక్తిగత అవసరాలను కూడా అంచనా వేస్తుంది. రైడ్ తరహా, వాహన పరిస్థితులు, సర్వీస్ రికార్డ్స్ ఆధారంగా ఏఐ సూచనలు ఇస్తుంది. ఉదాహరణకి, టైర్ ప్రెజర్, బ్యాటరీ స్థితి, సర్వీస్ డ్యూయ్ అలర్ట్స్ వంటివి ముందే రైడర్‌కు తెలియజేస్తుంది. ఇది అనుకోని పరిస్థితుల నుంచి రైడర్ రక్షిస్తుంది.
భవిష్యత్తులో, ఉల్ట్రావియోలెట్ మరియు సౌండ్‌హౌండ్ ఏఐ ఈ వాయిస్ అసిస్టెంట్ ను మరింత అభివృద్ధి చేసి, ఇతర కనెక్టెడ్ ఫీచర్లు, మల్టీ-వాయిస్ కంట్రోల్ మరియు ప్రెడిక్టివ్ ఏఐ ఫంక్షనాలిటీని జోడించవచ్చు. దీని ద్వారా రైడింగ్ అనుభవం మరింత స్మార్ట్, ఇన్‌ట్యూయిటివ్ మరియు హ్యూమన్-సెంట్రిక్‌గా మారుతుంది, ప్రతి రైడ్ రైడర్ కోసం భద్రత మరియు సౌకర్యాన్ని పెంచుతుంది.

## ఆర్‌సిబి మహిళలతో కల్యాణ్ జువెలర్స్ స్టైల్ భాగస్వామ్యం




కల్యాణ్ జువెలర్స్, భారతదేశంలో విశ్వసనీయమైన ఆభరణ బ్రాండ్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు మహిళల (ఆర్‌సిబి మహిళలు) తో అధికారిక స్టైల్ భాగస్వామ్యాన్ని ప్రకటించింది. ఈ భాగస్వామ్యం మహిళల టి20 లీగ్ 2026 ప్రారంభానికి సంబంధించిన సందర్భంలో ప్రకటించబడింది. భాగస్వామ్యం ద్వారా రెండు బ్రాండ్ల విశ్వాసం, వ్యక్తిత్వం మరియు ఆధునిక భారతీయ గుర్తింపులో సాధారణ భావాలను పంచుకుంటాయి.
అధికారిక స్టైల్ భాగస్వామ్యంగా, కల్యాణ్ జువెలర్స్ ఆర్‌సిబి మహిళలతో కలిసి ఫీల్డ్ లో మరియు ఫీల్డ్ బయట ఆధునిక వ్యక్తిత్వాన్ని మరియు ఆత్మవిశ్వాసాన్ని జరుపుకుంటుంది. ఈ భాగస్వామ్యాన్ని డిజిటల్ మరియు సోషల్ మీడియా ప్రచారాల ద్వారా ప్రదర్శిస్తారు. ఇందులో స్మృతి మంధన, శ్రేయాంకా పాటిల్, లారెన్ బెల్ వంటి ఆటగాళ్లు ప్రధానంగా పాల్గొంటారు. ఆభరణాలను వ్యక్తిగత శైలీ మరియు ఆత్మవిశ్వాసం లో విస్తరణగా చూపిస్తూ, క్రీడ మరియు ఆధునిక సౌందర్యాన్ని కలుపుతుంది.
భాగస్వామ్యం కేవలం ప్రచారానికి మాత్రమే కాకుండా, అభిమానులు మరియు కస్టమర్లతో ఉత్సాహభరితమైన ఇంటరాక్షన్ ను కూడా పెంచుతుంది. సీజన్ సమయంలో ప్రత్యేక మల్టీ-ఇవెంట్ అవకాశాలు, ఆటగాళ్లను కలుసుకోవడం, మ్యాచ్ టిక్కెట్లు మరియు ఆన్-గ్రౌండ్ అనుభవాలు ఏర్పాటు చేయబడతాయి. ఇవి అభిమానులను టీమ్‌కు మరింత దగ్గరగా తీసుకువెళ్తాయి.
కల్యాణ్ జువెలర్స్ ఎక్సిక్యూటివ్ డైరెక్టర్ రమేశ్ కల్యాణరామన్ మరియు ఆర్‌సిబి సీఓఓ రాజేష్ మెనన్ ప్రకారం, భాగస్వామ్యం మహిళల క్రికెట్ లో నాణ్యత, వ్యక్తిత్వం మరియు ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబిస్తుంది.
ఈ సీజన్ లో భాగస్వామ్యం వలన భారత మహిళల క్రీడా రంగంలో మార్పులను, ఆత్మవిశ్వాసాన్ని మరియు ఆధునిక భారతీయ మహిళా వ్యక్తిత్వాన్ని పురస్కరిస్తుంది.

## హెచ్‌డిఎఫ్‌సి ఏఎంసి త్రైమాసిక లాభం మరియు మార్కెట్ విజయాలు

HDFC
ASSET MANAGEMENT COMPANY LIMITED

హెచ్‌డిఎఫ్‌సి అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ లిమిటెడ్ డిసెంబర్ 31, 2025 ముగిసిన త్రైమాసికానికి ఫైనాన్షియల్ రిజల్ట్స్ ప్రకటించింది. ప్రాఫిట్ బిఫోర్ టాక్స్ ₹10,350 మిలియన్లు చేరి గత ఏడాది ఇదే కాలానికి 22% పెరుగుదలను సాధించింది. ఆపరేటింగ్ ప్రాఫిట్ ₹8,557 మిలియన్లు ఉండగా, రివెన్యూ ₹10,743 మిలియన్లుగా నమోదైంది.
క్యూఏఏయుఎం పరంగా, కంపెనీ మొత్తం ₹9,249 బిలియన్ సొంతదారుల పెట్టుబడులను నిర్వహిస్తోంది, దేశీయ మ్యూచువల్ ఫండ్ మార్కెట్‌లో 11.4% షేర్ కలిగి ఉంది. యాక్టివ్‌గా మేనేజ్ అయిన ఈక్విటీ-ఓరియెంటెడ్ ఫండ్స్‌లో క్యూఏఏయుఎం ₹5,661 బిలియన్, మార్కెట్ షేర్ 13% గా ఉంది. మొత్తం పెట్టుబడుల్లో ఈక్విటీ మరియు నాన్-ఈక్విటీ ఫండ్ల నిష్పత్తి 65:35 గా ఉంది, ఇది పరిశ్రమ సగటు 56:44 కంటే ఎక్కువ.
డిసెంబర్ 2025 లో 14.5 మిలియన్ల సిస్టమెటిక్ ట్రాన్సాక్షన్స్ ₹47.3 బిలియన్ విలువతో ప్రాసెస్ అయ్యాయి. 1,06,000కు పైగా డిస్ట్రిబ్యూషన్ పార్ట్‌నర్స్ ద్వారా 280 ఆఫీసులు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి, అందులో 196 ఆఫీసులు బి-30 ప్రాంతాల్లో ఉన్నాయి. మొత్తం నెలవారీ ఏయుఎంలో బి-30 ప్రాంతం 19.5% తో భాగస్వామ్యం చేస్తుంది. త్రైమాసికం మరియు తొమ్మిది నెలల ఫైనాన్షియల్ హైలైట్స్ ప్రకారం, ప్రాఫిట్ బిఫోర్ టాక్స్ మరియు ప్రాఫిట్ ఆఫ్టర్ టాక్స్ లలో వంశసగా 22% మరియు 20% పెరుగుదలు నమోదయింది. వ్యక్తిగత ఇన్వెస్టర్లు కంపెనీ మొత్తం ఏయుఎంలో 69% తో ప్రధాన భాగస్వామ్యం కలిగి ఉన్నారు. లైవ్ అకౌంట్లు 27.7 మిలియన్లకు చేరగా, ప్రత్యేక కస్టమర్లు 15.4 మిలియన్లుగా గుర్తించబడ్డారు, ఇది పరిశ్రమలో 26% చొచ్చుకుపోవడం

## టాటా కెమికల్స్ ఆర్ ప్రభాకర్ 25వ సౌరాష్ట్ర హాఫ్ మారథన్




టాటా కెమికల్స్ లిమిటెడ్ 04 జనవరి 2026న మిథపూర్‌లో శ్రీ ఆర్ ప్రభాకర్ స్మారక 25వ ఓపెన్ సౌరాష్ట్ర హాఫ్ మారథన్ ను నిర్వహించింది. ఈ కార్యక్రమం స్థానిక సమాజంలో ఆరోగ్యం, ఫిట్నెస్ పట్ల జాగ్రత్త మరియు చైతన్యం పెంపొందించడమే కాక, మరణించిన శ్రీ ఆర్ ప్రభాకర్ వారసత్వాన్ని గౌరవించడంలో కూడా దోహదపడ్డింది. ఈ మారథన్‌లో 21.1 కి.మీ హాఫ్ మారథన్ మరియు 10 కి.మీ రన్ అని రెండు రన్ శ్రేణులు ఉన్నాయి, వేర్వేరు వయసుల వారు, పైన వర్గాల నుండి 519 మంది పాల్గొన్నారు. ఈ మారథన్ ఉదయం 6:00 గంటలకు ప్రారంభమై, 114 మంది హాఫ్ మారథన్ లో మరియు 405 మంది 10 కి.మీ రన్‌లో పాల్గొన్నారు. 190 మంది టాటా కెమికల్స్ ఉద్యోగులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని సామూహిక స్ఫూర్తిని పెంచారు. ప్రతి రన్నర్‌కు పూర్తి చేసిన సమయంలో మెడల్ మరియు డిజిటల్ సర్టిఫికెట్ ఇచ్చి, ఆరోగ్యం, ఫిట్నెస్ మరియు ఉత్సాహ భరితమైన పాల్గొనడానికి సన్మానం ఇచ్చారు.
హాఫ్ మారథన్ పురుషుల వర్గంలో ప్రభవ్ కాశ్యప్ విజేతగా 1:19:34 గంటల్లో రేస్ పూర్తి చేసారు, రజేష్ నకుమ్ రెండవ స్థానం 1:29:07 గంటల్లో సాధించారు. మహిళల వర్గంలో సంగీత కంబాద్ 2:17:18 గంటల్లో విజేతగా నిలిచారు, ప్రతిభ భగవనప్ప 2:23:12 గంటల్లో రెండవ స్థానంలో నిలిచారు. ఉద్యోగుల వర్గంలో పరేశ్ గిరి గోసాయి మరియు జగ్దీశ్ సింహ్ వాధర్ విజేత, రెండవ స్థానంలో నిలిచారు.

## సామ్‌సంగ్ శిక్షణతో యువతకు నైపుణ్య బలము



ఉత్తర ప్రదేశ్‌లో సామ్‌సంగ్ ఇన్నోవేషన్ క్యాంపస్ కార్యక్రమం ద్వారా వెయ్యి ఏడు వందల యాభై మంది యువతకు ఆధునిక సాంకేతిక నైపుణ్యాలపై ధ్రువపత్రాలు అందించబడాయి. కృత్రిమ మేధస్సు, వస్తువుల అంతర్జాలం, విశాల డేటా విశ్లేషణ, కోడింగ్ వంటి రంగాల్లో పరిశ్రమకు అనుగుణమైన శిక్షణతో పాటు వ్యక్తిగత నైపుణ్యాలపై కూడా శ్రద్ధ పెట్టడం ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపడేలా ఈ కార్యక్రమం రూపొందించబడింది. ఇప్పటివరకు రాష్ట్రంలో మూడు వేల తొమ్మిది వందల మంది విద్యార్థులు శిక్షణ పొందగా, ఐదు వేల మందికి నైపుణ్యాభివృద్ధి లక్ష్యంగా సామ్‌సంగ్ ముందుకు సాగుతోంది. ఈ ప్రయత్నం యువతను భవిష్యత్‌కు సిద్ధం చేస్తూ, రాష్ట్రం మరియు దేశ అభివృద్ధికి బలమైన పునాది వేస్తోంది.

## ముంబై మారథన్‌లో క్యాన్సర్ అవగాహనకు బ్యాంకు మద్దతు




హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ పరివర్తన్ కార్యక్రమం ద్వారా ముంబై మారథన్‌లో క్యాన్సర్ అవగాహన మరియు ముందస్తు నిర్ధారణకు మద్దతుగా సుమారు వెయ్యి ఐదు వందల మంది ఉద్యోగులు పాల్గొననున్నారు. భారతదేశంలో క్యాన్సర్ సంరక్షణకు అంకితమైన సంస్థతో భాగస్వామ్యం ద్వారా ప్రజల్లో అవగాహన పెంచడం, పరీక్షల ప్రాధాన్యతను చాటడం ఈ ప్రయత్నం లక్ష్యం. ముందుగానే గుర్తిస్తే సులభంగా చికిత్స చేయగల వ్యాధులపై దృష్టి సారిస్తూ, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ఈ కార్యక్రమం తోడ్పడుతోంది. ఉద్యోగులు, క్యాన్సర్ నుంచి కోలుకున్న వారు కలిసి పాల్గొనడం ధైర్యం, ఆశ మరియు సమిష్టి బాధ్యతను ప్రతిబింబిస్తూ, చిన్న ప్రయత్నాలు కూడా పెద్ద మార్పుకు దారితీస్తాయనే సందేశాన్ని సమాజానికి అందిస్తోంది.

## ఫెడ్‌ఎక్స్-జెపిక్ భాగస్వామ్యం వహరి ఉత్పత్తుల ఎగుమతులు




ఫెడ్‌ఎక్స్ మరియు ఇండియా జెమ్స్ అండ్ జువెల్‌రీ ఎక్స్పోర్ట్ ప్రొమోషన్ కౌన్సిల్ (జిజెఇపిసి) ఒకసారిగా మెమోరాండం ఆఫ్ అండర్‌స్టాండింగ్ (ఎంఓయూ) కుదిర్చి, భారత రత్న మరియు నగల ఎగుమతులను బలోపేతం చేయడానికి సహకరించనున్నారు. ఈ భాగస్వామ్యం ద్వారా ఎంఎస్‌ఎంఈలతో పాటు కొత్త యుగ ఎగుమతిదారులు అంతర్జాతీయ మార్కెట్లకు భరోసాదాయక, సమయపరిమిత, సమగ్ర సరఫరా గొలుసు సేవలను పొందగలుగుతారు. ఫెడ్‌ఎక్స్ సమగ్ర షిప్‌మెంట్ వీక్షణ, కస్టమ్స్ క్లియరెన్స్ మరియు అంతర్జాతీయ నెట్ల ద్వారా సరళమైన, వేగవంతమైన మరియు నిశ్చితమైన ఎగుమతులను సులభతరం చేస్తుంది. ఈ పద్ధతులు భారతీయ ఎగుమతిదారులకు గ్లోబల్ మార్కెట్లలో మరింత భరోసా, వేగం మరియు నమ్మకాన్ని అందించడంతో, దేశ రత్న మరియు నగల వ్యాపారాన్ని స్థిరమైన వృద్ధికి తోడ్పడతాయి.

## సీఈఎస్ ప్రదర్శనలో ఎల్జీ కృత్రిమ మేధస్సు అనుభవం



సీఈఎస్ ప్రదర్శనలో ఎల్జీ ఎలక్ట్రానిక్స్ కృత్రిమ మేధస్సు రోజువారీ జీవితంలో ఎలా సహజంగా కలిసిపోతుందో ప్రత్యక్షంగా చూపించింది. గృహం, రవాణా, వినోదం వంటి విభిన్న వాతావరణాలను అనుసంధానిస్తూ, పరిసరాలను అర్థం చేసుకుని స్పందించే సానుభూతి మేధస్సును ప్రదర్శించింది. టెలివిజన్లు, గృహోపకరణాలు, వాహనాలు, రోబోలు ఒకే వ్యవస్థలా కలిసి పనిచేస్తూ సౌలభ్యం, భద్రత మరియు వ్యక్తిగత అనుభూతిని అందించాయి. శ్రమలేని గృహ భావన, మేధస్సుతో నడిచే వాహనాలు, లోతైన వినోద అనుభవాలు మరియు అందరికీ అనుకూలమైన రూపకల్పన ద్వారా సాంకేతికత మనకు అనుగుణంగా మారాల్సిందే అన్న దృక్పథన్ని ఎల్జీ ఈ ప్రదర్శనలో స్పష్టంగా తెలియజేసింది.

## సౌదియా-ఎయిర్ ఇండియా కొత్త కోడ్‌షేర్



సౌదియా మరియు ఎయిర్ ఇండియా ఫిబ్రవరి నుండి కోడ్‌షేర్ ఒప్పందం అమలు చేస్తాయి. దీని ద్వారా ప్రయాణికులు మరిన్ని దేశీయ మరియు అంతర్జాతీయ గమ్యస్థానాలకు సులభంగా చేరుకునే అవకాశం పొందుతారు. ఒకే టికెట్, సమన్వయమైన సామాను చెకింగ్ మరియు సౌకర్యవంతమైన కనెక్షన్లతో ప్రయాణం మరింత సులభమవుతుంది. సౌదియా ఇండియాలోని ప్రధాన నగరాలకూ ఎయిర్ ఇండియా జెడ్డా, రియాద్‌కు సౌదియా విమానాల ద్వారా మినహిత కనెక్షన్లను అందిస్తుంది, అలాగే భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ గమ్యస్థానాలను కూడా చేరుకోవచ్చు.

## షాడోఫ్యాక్స్ ఐపిఓ వివరాలు విడుదల




షాడోఫ్యాక్స్ టెక్నాలజీస్ లిమిటెడ్ జనవరి 20 నుండి 22, 2026 వరకు తమ ప్రారంభ పబ్లిక్ ఆఫర్‌ను ప్రారంభిస్తుంది. ఈ షేర్ల ధర 118 నుండి 124 రూపాయల మధ్య ఉంది మరియు కనీసంగా 120 షేర్లతో బిడ్ చేయవచ్చు. మొత్తం ఆఫర్ సైజ్ 1907.27 కోట్ల రూపాయల వరకు ఉంది, అందులో 1000 కోట్లు ఫ్రెష్ ఇష్యూ మరియు 907.27 కోట్లు ఆఫర్ ఫర్ సేల్. షేర్లు ఎన్‌ఎస్‌ఈ, బీఎస్‌ఈ స్టాక్ ఎక్స్చేంజ్‌లలో లిస్టింగ్ అవుతాయి. క్యూఐబి, ఎన్‌ఐబి, రీటైల్ మరియు ఉద్యోగుల కోసం కేటాయింపులు ఉండగా, అన్ని బిడ్లు ఏఎస్‌బిఏ ద్వారా చేయాలి. ఆంకర్ ఇన్వెస్టర్లు ప్రత్యేకంగా బిడ్ చేయగలరు.

SRG HOUSING FINANCE LIMITED
CIN: L65922RJ1999PLC015440
నమోదిత కార్యాలయం: 321, యస్‌యం లోధ కాంప్లెక్స్ , శాస్త్రి సర్కిల్ దగ్గర, ఉదయ్‌పూర్-313001, (రాజస్థాన్)
Phone: 0294-2412609 E-mail: info@srghousing.com Website: www.srghousing.com

సర్ఫేసి చట్టం 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు

మీరు, దిగువ పేర్కొన్న రుణగ్రహీత, సహ-రుణగ్రహీతలు, తనఖాదారులు మరియు హామీదారులు, ఇకపై రుణగ్రహీతలుగా పిలవబడేవారు, SRG హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SRGHFL) నుండి మీ స్థిరాస్తులను తనఖా పెట్టి రుణ సౌకర్యాన్ని పొందారు మరియు దాని తిరిగి చెల్లింపులో విఫలమయ్యారు, తద్వారా NPA (నిరర్థక ఆస్తి)గా వర్గీకరించబడ్డారు. అధీకృత అధికారి, సదరు కేటాయింపుకు అనుగుణంగా మరియు బకాయిల వసూలు కోసం, ఫైనాన్షియల్ అసెట్స్ సెక్యూరిటైజేషన్ మరియు పునర్నిర్మాణం మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ అమలు చట్టం, 2002 (చట్టం)లోని సెక్షన్ 13(12) ప్రకారం సంక్రమించిన అధికారాన్ని ఉపయోగించి, సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాలు, 2002 (నియమాలు)తో కలిపి చదివిన దాని ప్రకారం, సదరు చట్టంలోని సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసును జారీ చేశారు. రుణగ్రహీత లేదా అతని ఏజెంట్ నోటీసును స్వీకరించకుండా తప్పించుకుంటున్నారని లేదా మరేదైనా కారణం వల్ల నోటీసును అందజేయడం సాధ్యం కావడం లేదని అధీకృత అధికారికి విశ్వసించడానికి కారణం ఉంది. దానిలోని విషయాలు ప్రత్యామ్నాయ సేవా పద్ధతి ద్వారా మీకు ఇక్కడ ప్రచురించబడుతున్నాయి. కాబట్టి, మీరు, రుణగ్రహీతలు, ఈ నోటీసు జారీ చేసిన 60 రోజులలోపు, దిగువ పేర్కొన్న విధంగా భవిష్యత్ వడ్డీ, ఇతర ఖర్చులు, రుసుములు మొదలైన వాటితో సహా డిమాండ్ చేయబడిన మొత్తాన్ని పూర్తిగా చెల్లించాలని కోరబడింది. మీరు సదరు మొత్తాన్ని భవిష్యత్ వడ్డీ, ఇతర ఖర్చులు, రుసుములు మొదలైన వాటితో సహా ఇప్పటి వరకు ఉన్న మొత్తాన్ని ఆన్‌లైన్ పద్ధతిలో (డెబిట్ / క్రెడిట్ / NEFT / RTGS / UPI) www.srghousing.com లోకి లాగిన్ చేసి చెల్లించవచ్చు మరియు విజయవంతంగా చెల్లించిన తర్వాత వివరాలను పంచుకోవచ్చు. అలా చేయడంలో విఫలమైతే, దిగువ సంతకం చేసిన వారు చట్టంలోని సెక్షన్ 13(4) & 14 ప్రకారం చర్యలు తీసుకోవలసి వస్తుంది. సురక్షిత ఆస్తులను విమోచించుకోవడానికి అందుబాటులో ఉన్న సమయం మరియు మా సమ్మతి లేకుండా సురక్షిత ఆస్తులను అమ్మడం, లీజుకు ఇవ్వడం లేదా మరే విధంగానూ బదిలీ చేయకూడదనే విషయానికి సంబంధించి సెక్షన్ 13(8) & 13(13)లోని నిబంధనల వైపు మీ దృష్టిని ఆకర్షిస్తున్నాము.

| S. NO. | Loan Account No. రుణగ్రహీత / సహ-రుణగ్రహీత / హామీదారు | 1) డిమాండ్ నోటీసు తేది 2) డిమాండ్ నోటీసు ప్రకారం క్లెయిమ్ వ్యయం | స్థిరాస్తి యొక్క వివరణ (దానిపై నిర్మించిన మరియు నిర్మించబోయే భవనాలు మరియు నిర్మాణాలతో పాటు, భూమికి అమర్చిన ఫిక్చర్లు మరియు ఫిట్టింగ్‌లు మరియు భూమికి జోడించబడిన ఏదైనా వస్తువుతో సహా.) |
|---|---|---|---|
| 1. | HLR00000000021277 శ్రీ బుగులు విక్రమ్ సేన రెడ్డి తండ్రి శ్రీ బుగులు తిమ్మారెడ్డి (రుణగ్రహీత) శ్రీ బుగులు సుజాత తండ్రి శ్రీ బుగులు తిమ్మారెడ్డి (సహ-రుణగ్రహీత) శ్రీ తూరుపు సుధాకర్ రెడ్డి తండ్రి శ్రీ టి. వెల్లా రెడ్డి (హామీదారు) | 1. డిమాండ్ నోటీసు తేదీ - నవంబర్ 15, 2025 2. డిమాండ్ నోటీసు ప్రకారం క్లెయిమ్ మొత్తం రూ. 41,86,710/- (అక్షరాల నలభై ఒక్క లక్షల ఎనభై ఆరు వేల ఏడు వందల పది రూపాయలు మాత్రమే) నవంబర్ 07, 2025 నాటికి, అదనంగా నవంబర్ 08, 2025 నుండి భవిష్యత్ వడ్డీ, ఇతర ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు మొదలైనవి. | ఆ భూమి అంతా మరియు పార్శిల్ యజమాని:- మిస్టర్ బుగులు విక్రమ్ సేన రెడ్డి పేరుతో శ్రీ బుగులు తిమ్మారెడ్డి ఇంటి నంబర్ 5-71, అసెస్‌మెంట్ నంబర్ - 176, సర్వే నంబర్ - 489, గ్రామ-కొచెరువు, గ్రామ పంచాయతీ - కొచెరువు, తహసీల్ - ధోన్, జిల్లా - నంద్యాల (ఆంధ్రప్రదేశ్) వద్ద ఉంది. 400.00 చదరపు గజాల విస్తీర్ణంలో ఉంది. చుట్టూ:- తూర్పు - ఓపెన్ సైట్, పడమర - చిన్న మద్దిలేటి ఇల్లు, ఉత్తరం - ఈశ్వరమ్మ ఇల్లు, దక్షణం - రాస్తా |

స్థలం:- ఆంధ్రప్రదేశ్
తేది:- -01-2026
సం/-
అధీకృత అధికారి SRG హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్




# తమిళ సంస్కృతి యావత్ దేశ ఉమ్మడి సంస్కృతి

● తమిళ సంస్కృతిని ప్రేమించే వారిలో నేనూ ఒకడిని ● 'పొంగల్ అంతర్జాతీయ పండుగగా మారింది
● కేంద్ర మంత్రి ఎల్ మురుగన్ నివాసంలో పొంగల్ వేడుకలకు ప్రధాని హాజరు ● అన్నదాతల శ్రమను గుర్తిస్తూ, ప్రకృతి మాతకు కృతజ్ఞతలు తెలిపే సందర్భం ● తెలుగు ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోదీ



చెన్నై : ఇప్పుడు 'పొంగల్ల అంతర్జాతీయ పండుగగా మారిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. తమిళులతో పాటు యావత్ ప్రపంచంలో తమిళ సంస్కృతిని ప్రేమించే వారు ఆనందోత్సాహాలతో పొంగల్ వేడుకను జరుపుకుంటారని ఆయన పేర్కొన్నారు. తమిళ సంస్కృతిని ప్రేమించే వారిలో తాను కూడా ఒకడినని మోదీ తెలిపారు. అందరితో కలిసి పొంగల్ వేడుకలలో భాగం కావడాన్ని తాను ప్రత్యేక గౌరవంగా భావిస్తున్నానని చెప్పారు. బుధవారం దేశ రాజధాని ఢిల్లీలో కేంద్ర మంత్రి ఎల్ మురుగన్ నివాసంలో జరిగిన పొంగల్ వేడుకల్లో ప్రధాని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పలువురు కేంద్ర మంత్రులు, బ్యూరోక్రాట్లు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. పొంగల్ పండుగ మన జీవితానికి ఆనందకర అనుభవాన్ని ప్రసాదిస్తుందని మోదీ అన్నారు. అన్నదాతల శ్రమను గుర్తిస్తూ, ప్రకృతి మాతకు, పుడమి తల్లికి, సూర్య భగవానుడికి కృతజ్ఞతలు తెలుపుకునే అపురూప సందర్భం పొంగల్ అని ఆయన కొనియాడారు. ప్రకృతి, కుటుంబం, సమాజం మధ్య సమతూకాన్ని పాటించే బాటను ఈ పండుగ చూపిస్తుందన్నారు. నేల సారాన్ని కాపాడటం, జల పరిరక్షణ, భవిష్యత్ తరాల కోసం వనరుల సద్వినియోగం అవసరమని మోదీ తెలిపారు. ఈ విలువలను కాపాడేందుకే 'మిషన్ లైఫ్', 'ఏక్ పేడ్ మా కే నామ్', 'అమృత్ సరోవర్ల లాంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. పొంగల్ లాంటి పండుగల వల్లే 'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్' స్ఫూర్తికి మరింత బలం చేకూరుతోందన్నారు.

**తమిళ సంస్కృతి యావత్ దేశ ఉమ్మడి సంస్కృతి :** 'తమిళ సంస్కృతి కేవలం తమిళనాడుకు పరిమితం కాదు. ఇది యావత్ భారతదేశ ఉమ్మడి సంస్కృతి. ఇతర ప్రపంచ దేశాల్లోనూ దాని ఉనికి ఉంది. ప్రపంచ మానవత్వ వారసత్వంతోనూ తమిళ సంస్కృతికి అవినాభావ సంబంధం ఉంది. గతేడాది కూడా తమిళ సంస్కృతితో ముడిపడిన వివిధ కార్యక్రమాల్లో పాల్గొనే గొప్ప అవకాశం నాకు లభించింది. తమిళనాడులోని 1000 సంవత్సరాల ప్రాచీన గంగైకొండ చోళపురం ఆలయంలో నేను పూజలు నిర్వహించాను. ఉత్తరప్రదేశ్లోని వారణాసిలో నిర్వహించిన 'కాశీ తమిళ సంగమం' కార్యక్రమంలోనూ నేను భాగమయ్యాను. దేశ సాంస్కృతిక ఐకమత్యాన్ని బలోపేతం చేసేందుకు ఆ కార్యక్రమాన్ని నిర్వహించారు. పంబన్ వంతెనను ప్రారంభించడానికి రామేశ్వరానికి వెళ్లినప్పుడు మరోసారి నేను తమిళ చరిత్ర ఘనతకు సాక్షిగా నిలిచాను' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

**మకర సంక్రాంతి, లోహ్రీ, మాఘ్ బిహు వేడుకలు :** 'దేశంలోని వివిధ ప్రాంతాల ప్రజలు పొంగల్తో పాటు లోహ్రీ, మకర సంక్రాంతి, మాఘ్ బిహు వంటి పండుగలను ఉత్సాహంగా జరుపుకుంటున్నారు. భారత్లోని, విదేశాల్లో ఉన్న తమిళ సోదరులు, సోదరీమణులకు నా తరపున హృదయపూర్వక పొంగల్ శుభాకాంక్షలు. ఇదొక కుటుంబపరమైన పండుగ. వికాసం, కృతజ్ఞత, ఐకమత్యం అనే భావనలను కుటుంబాలు సంతోషంగా వ్యక్తపర్చడానికి పొంగల్ వేడుక సరైన సందర్భం' అని ప్రధాని మోదీ తెలిపారు.

**ఏపీ, తెలంగాణ, కర్ణాటక ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు :** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల ప్రజలకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ ఎక్స్ వేదికగా ప్రధాని మోదీ ఓ ట్వీట్ చేశారు. పంట చేతికొచ్చే సమయంలో జరిగే ఈ పండుగ భారతదేశ సాంస్కృతిక సుసంపన్నతను అద్దం పడుతుందన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో విభిన్న రకాలుగా స్థానిక సంప్రదాయాలకు అనుగుణంగా సంక్రాంతి వేడుకలు జరుగుతాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికీ సంతోషం, వికాసం, ఆరోగ్యాలను ప్రసాదించాలని ఈసందర్భంగా సూర్య



భగవానుడిని తాను ప్రార్థిస్తున్నట్లు మోదీ తెలిపారు. ఉత్తరాయణ పుణ్య కాలం వేళ జరిగే సంక్రాంతి వేడుక అందరిలో సామాజిక ఐక్యతా భావాన్ని పెంచాలని, వికాసానికి బాటలు వేయాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్తును సానుకూల దృక్పథం, ఆశావాదం, ఆత్మవిశ్వాసంతో చూడాలనే గొప్ప సందేశాన్ని సంక్రాంతి ఇస్తుందన్నారు. కాగా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల ప్రజలకు స్థానిక భాషల్లో పొంగల్/సంక్రాంతి శుభాకాంక్షలను తెలుపుతూ ప్రత్యేక లేఖలను ప్రధాని మోదీ రాశారు. చాలామంది జీమెయిల్ ఖాతాలకు ఈ లేఖలు అందాయి.

**పొంగల్ గిఫ్ట్ ప్యాక్లు, జల్లికట్టు పోటీలు :** పొంగల్ పండుగను తమిళనాడులో ఘనంగా జరుపుకుంటారు. ఈసందర్భంగా రాష్ట్రంలోని ప్రజలందరికీ పొంగల్ గిఫ్ట్ ప్యాక్లను డీఎంకే సర్కారు పంపిణీ చేస్తోంది. ఈ ప్యాక్లో 1 కేజీ ముడి బియ్యం, 1 కేజీ చక్కెర, 1 చెరకు గడ ఉంటాయి. దీంతోపాటు మదురై జిల్లాలోని అవనియాపురం, పాలమేడు, అలంగనల్లూర్లలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జల్లికట్టు పోటీలను నిర్వహిస్తారు. జనవరి 15 నుంచి జనవరి 17 వరకు ఈ పోటీలు జరుగుతాయి.

**పొంగల్ వండిన ప్రధాని :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పొంగల్ వంటకం తయారు చేశారు. ఢిల్లీలోని కేంద్ర మంత్రి మురుగన్ నివాసంలో జరిగిన పొంగల్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ తొలుత పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పొంగల్ వండి, గోవులకు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, రామ్మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు. పొంగల్ పండుగ సందర్భంగా తమిళనాడు ప్రజలకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తమిళులకు మోదీ శుభాకాంక్షలు తెలియజేశారు.

# మీరిద్దరూ ఢిల్లీకి రండి

● డీకే, సిద్ధరామయ్యలకు రాహుల్ సూచన ● ఎయిర్పోర్టులో రాహుల్తో ఇరువురు నేతలూ భేటీ ● సీఎం మార్పుపై క్లారిటీ కోరిన సీఎం, డిప్యూటీ సీఎంలు ● కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయంపై సర్వత్రా ఉత్కంఠ



బెంగళూరు : రాహుల్ గాంధీ తాజా పర్యటనతో 'సీఎం మార్పు' అంశం కర్ణాటకలో మరోసారి హాట్ టాపిక్గా మారింది. దీనిపై ఒక్కో వైపు నుంచి ఒక్కో రకం సమాచారం బయటికొస్తోంది. షరా మామూలుగానే సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ లేదు లేదు, కాదు కాదు అని మంగళవారం రోజు బదులిచ్చారు. కానీ దీనిపై చర్చించేందుకు సంక్రాంతి తర్వాత ఢిల్లీకి రావాలని సిద్ధరామయ్య, డీకేలకు రాహుల్ సూచించారని కాంగ్రెస్ వర్గాలు చెప్పాయి. ఈనేపథ్యంలో బుధవారం కర్ణాటక డిప్యూటీ సీఎం స్వరం మార్చారు. జనవరి 16న ఢిల్లీకి వెళ్తున్నానని ప్రకటించారు. సీఎం సిద్ధరామయ్య స్పందిస్తూ, దీనిపై మాట్లాడే అధికారం తనకు, డీకేకు మాత్రమే ఉందన్నారు. ఇంతకీ కన్నడ నాట ఏం జరగబోతోంది? కాంగ్రెస్ హైకమాండ్ మనసులో ఏముంది? సిద్ధరామయ్య, డీకే వ్యాఖ్యలు ఇస్తున్న సంకేతాలు ఏమిటి? అని చర్చలు జరుగుతున్నాయి.

**క్లారిటీ కోరిన సీఎం, డిప్యూటీ సీఎం?**

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు ప్రత్యేక విమానంలో కర్ణాటకలోని మైసూరులో ఉన్న మండకల్లి విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆయనకు సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ స్వాగతం పలికారు. కొన్ని నిమిషాల పాటే ఆ ఎయిర్పోర్టులో రాహుల్ ఉన్నారు. ఈ అతి స్వల్ప వ్యవధిలోనే రాహుల్ ఎదుట సీఎం మార్పు అంశాన్ని సిద్ధరామయ్య, డీకే ప్రస్తావించారనే టాక్ వినిపిస్తోంది. దీనిపై ఊహాగానాలకు ముగింపు పలికేలా క్లారిటీని ఇవ్వమని వారు కోరారనే ప్రచారం జరుగుతోంది. రాష్ట్ర మంత్రివర్గ పునర్ వ్యవస్థీకరణపైనా దిశానిర్దేశం చేయమని రాహుల్ను సీఎం కోరినట్లు సమాచారం. ఈ అంశాలపై చర్చించడానికి సంక్రాంతి తర్వాత ఢిల్లీకి రావాలని సీఎం, డిప్యూటీ సీఎంలకు రాహుల్ సూచించారని కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. ఇందుకోసం నిర్దిష్ట తేదీని రాహుల్ చెప్పలేదని పేర్కొన్నాయి. ఈ స్వల్ప మంతనాలు ముగిసిన వెంటనే ప్రత్యేక హెలికాప్టర్లో తమిళనాడులోని గుడలూర్కు రాహుల్ గాంధీ వెళ్లారు.

**రాహుల్ను రెండోసారి కలిసిన డీకే :** ఢిల్లీకి తిరిగి వెళ్లేందుకు మంగళవారం సాయంత్రంకల్లా గుడలూర్ నుంచి మండకల్లి విమానాశ్రయానికి హెలికాప్టర్లో రాహుల్ చేరుకున్నారు. ఈసందర్భంగా ఆయనతో డిప్యూటీ సీఎం డీకే కాసేపు సంభాషించారు. విమానాశ్రయంలో రాహుల్, డీకే మాట్లాడుకున్న ఫొటోలు కర్ణాటక అధికార పక్షంలో సంచలనం సృష్టించాయి. ఇంతకీ వారు ఏం చర్చించారు ? డీకే ఏం అడిగారు? రాహుల్ ఏం చెప్పారు? అనే దానిపై ఉత్కంఠ నెలకొంది. ఈ భేటీ తర్వాత ప్రత్యేక విమానంలో ఢిల్లీకి రాహుల్ వెళ్లిపోయారు.

**జనవరి 16న ఢిల్లీకి వెళ్తాను : డిప్యూటీ సీఎం డీకే :** ఈ పరిణామంపై ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ బుధవారం కీలక వ్యాఖ్యలు చేశారు. జనవరి 16న తాను ఢిల్లీకి వెళ్తున్నట్లు వెల్లడించారు. తాను కర్ణాటక రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడి హోదాలో లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో జరిపిన సమావేశాలు, చర్చల వివరాలను బయటికి చెప్పలేనని ఆయన స్పష్టం చేశారు. ఈ మీటింగ్లన్నీ కాంగ్రెస్ పార్టీ ప్రొటోకాల్ ప్రకారం జరుగుతాయన్నారు. సీఎం మార్పు అంశంపై రాహుల్, తాను అస్సలు డిస్కస్ చేయలేదన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరును మార్చడం, కర్ణాటక రాష్ట్ర అభివృద్ధి, స్థానిక రాజకీయ పరిస్థితులు, రాష్ట్రంలో బీజేపీ రాజకీయాలపై చర్చించామని డీకే తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు పనితీరు బాగానే ఉందని, అలాగే పనిని కొనసాగించమని రాహుల్ సూచించారన్నారు.

**సీఎం మార్పుపై మేమిద్దరమే మాట్లాడాలి :** సీఎం సిద్ధరామయ్య

డీకే తాజా వ్యాఖ్యలపై సీఎం సిద్ధరామయ్య బుధవారం స్పందించారు. సీఎం మార్పు అంశంపై మాట్లాడే అధికారం తనకు లేదా ఉప ముఖ్యమంత్రి డీకేకు మాత్రమే ఉందన్నారు. దీనిపై ఎమ్మెల్యేల కంటే మీడియానే ఎక్కువగా చర్చిస్తోందని ఆయన మండిపడ్డారు. దీనిపై కొంతమంది అధికార కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఇటీవలే చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, పరిస్థితి గురించి వారికి పూర్తిగా అవగాహన లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో అధికార పంపిణీపై విభేదాలు లేవని, ఈ ఊహాగానాలన్నీ మీడియా సృష్టేనని ముఖ్యమంత్రి తేల్చి చెప్పారు. మంగళవారం రోజు రాహుల్ గాంధీతో ఎటువంటి రాజకీయ చర్చలు జరపలేదన్నారు. తద్వారా కాంగ్రెస్ హైకమాండ్ ఆదేశాలే తనకు శిరోధార్యం అనే సంకేతాన్ని సిద్ధరామయ్య ఇచ్చారు.

**సంక్రాంతి తర్వాతే ఢిల్లీకి డీకే, సిద్ధు :** ఢిల్లీకి రావాలని కర్ణాటక సీఎం, డిప్యూటీ సీఎంలకు రాహుల్ గాంధీ సూచించారని కాంగ్రెస్ ఎమ్మెల్యే అశోక్ పట్టన్ బుధవారం బెంగళూరులో వెల్లడించారు. అయితే ఏ తేదీన వారిద్దరితో కాంగ్రెస్ పెద్దలు భేటీ అవుతారు అనేది నిర్దిష్టంగా తెలియదన్నారు. డేట్ ఫిక్స్ అయ్యాక సిద్ధరామయ్య, డీకే ఢిల్లీకి వెళ్తారన్నారు. సంక్రాంతి తర్వాతే ఈ డేట్ ఫిక్స్ అయ్యే అవకాశాలు ఉన్నాయని అశోక్ పట్టన్ పేర్కొన్నారు. మంత్రివర్గ పునర్ వ్యవస్థీకరణ కోసం కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఆశగా ఎదురు చూస్తున్నారని, ఆశావహుల జాబితాలో తాను కూడా ఉన్నానని ఆయన తెలిపారు.

**కాంగ్రెస్ ఏం చేయబోతోంది?**

కర్ణాటకలో సీఎం మార్పు అంశంపై పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే గతంలో కీలక వ్యాఖ్య చేశారు. సీఎం, డిప్యూటీ సీఎంలతో కాంగ్రెస్ హైకమాండ్ చర్చలు జరిపే తేదీని ముందే బహిర్గత పర్చలేమని ఆయన స్పష్టం చేశారు. అవసరమైనప్పుడు పార్టీ హైకమాండ్ నేరుగా వారిని పిలిచి మాట్లాడుతుందన్నారు. ఢిల్లీకి వచ్చి కలవాలని రాహుల్ గాంధీ కూడా డీకే, సిద్ధరామయ్యలకు సూచించారనే టాక్ వినిపిస్తోంది. తద్వారా సీఎం మార్పుపై చర్చలకు తాము సిద్ధమనే సంకేతాలను కాంగ్రెస్ హైకమాండ్ పంపుతోంది. సామరస్యంగా, లౌక్యంతో దీనికి ఒక పరిష్కారాన్ని కనుగొనే దిశగా అడుగులు వేస్తోంది. మరోవైపు దీనిపై డీకే శివకుమార్ పట్టు వీడటం లేదని తేటతెల్లం అవుతోంది. చెరో రెండున్నర ఏళ్లపాటు సీఎం పదవి పంపకంపై 2023లో తనకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేస్తున్నారని సంబంధిత వర్గాలు అంటున్నాయి. 2025 నవంబరు 20 నాటికే కర్ణాటకలో కాంగ్రెస్ సర్కారు రెండున్నర ఏళ్ల పాలనా కాలాన్ని పూర్తి చేసుకుంది. నాటి నుంచే సీఎం మార్పు అంశంపై రాజకీయ ప్రతిష్టంభన నెలకొంది.

# ఎల్ఓసీ వెంబడి డ్రోన్ల హంగామా

● అప్రమత్తమైన భద్రతా బలగాలు, ఆపై కాల్పులు ● పాక్కు ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది హెచ్చరికలు

న్యూఢిల్లీ : సరిహద్దు వెంబడి ఉగ్రవాద కదలికలు జోరందుకున్న నేపథ్యంలో పాకిస్తాన్కు ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది హెచ్చరిక చేశారు. ఇది జరిగిన కొద్దిగంటలకు కీలక పరిణామం చోటు చేసుకుంది. జమ్మూ కాశ్మీర్లోని అంతర్జాతీయ సరిహద్దు నియంత్రణ రేఖ వెంబడి పాకిస్తాన్కి చెందిన డ్రోన్లను భద్రతా దళాలు గుర్తించడం, ఆపై కాల్పులు జరపడం చకచకా జరిగిపోయింది.

**జమ్మూకాశ్మీర్ సరిహద్దుల్లో డ్రోన్ల కలకలం :** జమ్మూకాశ్మీర్లోని నియంత్రణ రేఖ–ఎల్ఓసీ వెంబడి పాకిస్తాన్కి చెందిన డ్రోన్లు చక్కర్లు కొట్టాయి. దీంతో భద్రతా బలగాలు అప్రమత్తం అయ్యాయి. రాజౌరి జిల్లాలోని కేరి సెక్టార్, దూంగా గాలి ఏరియాల్లో అర్ధరాత్రి సమయంలో డ్రోన్లు సంచరిస్తున్నట్లు గుర్తించాయి బలగాలు. దీంతో కొద్ది గంటలపాటు అక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.

సరిహద్దుల నుంచి వచ్చిన డ్రోన్ల ద్వారా ఆయుధాలు లేకుంటే మాదకద్రవ్యాలను తరలించే ప్రయత్నం జరుగుతున్నట్లు బలగాలు అనుమానిస్తున్నాయి. పదేపదే డ్రోన్లు హంగామా చేయడంతో భారత సైన్యం రియాక్ట్ అయ్యింది. వాటిని అడ్డుకునేందుకు కాల్పులు జరిపాయి. ఆ తర్వాత డ్రోన్లు అదృశ్యమైనట్టు బలగాలు తెలిపాయి. అప్రమత్తమైన బలగాలు.. ఆపై కాల్పులు, గాలింపు డ్రోన్ల ద్వారా నిషేధిత వస్తువులు ఏమైనా జార విడిచి ఉంటారేమోనన్న అనుమానంతో ఆయా ప్రాంతాల్లో గాలింపు చేపట్టాయి. ఆ ప్రాంతమంతా అటవీ ప్రాంతం కావడంతో ఓ వైపు గాలింపు చేస్తూ మరోవైపు డ్రోన్ల సాయంతో జల్లెడ పడుతున్నారు. రాజౌరి సెక్టార్లో 48 గంటల్లో ఇలాంటి ఘటన జరగడం రెండోసారి. ఎల్ఓసీతో పాటు అంతర్జాతీయ సరిహద్దు వెంబడి డ్రోన్ కార్యకలాపాలు క్రమంగా పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో బలగాలను అప్రమత్తం చేశారు. అలాగే గస్తీ కూడా కట్టుదిట్టం చేశారు. గతేడాది మే నెలలో నిర్వహించిన ఆపరేషన్ సిందూర్ తర్వాత వరుసగా డ్రోన్లు కనిపించడం ఇదే



తొలిసారి. చలికాలంలో మంచు విపరీతంగా కురుస్తున్న నేపథ్యంలో డ్రోన్ల ద్వారా అక్రమ రవాణాకు పాల్పడే అవకాశం ఉందని నిఘా వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఎల్ఓసీ వెంబడి అన్ని చెకింగ్ పాయింట్ వద్ద హైఅలర్ట్ ప్రకటించారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో నిఘా కట్టుదిట్టం చేశారు. అంతేకాదు యాంటీ–డ్రోన్ వ్యవస్థను విస్తృతంగా వినియోగిస్తున్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముందు భద్రతను కట్టుదిట్టం చేశారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో పెట్రోలింగ్ చేపడుతున్నారు.

# ఇరాన్ను వీడండి

●భారతీయులకు విదేశాంగశాఖ సూచన
●అల్లర్ల నేపథ్యంలో అందుబాటులో ఉన్న రవాణా మార్గాల ద్వారా భారత్ చేరుకోవాలని సూచన



ఇరాన్ : ఇరాన్లో చెలరేగిన అల్లర్లు తీవ్రరూపం దాల్చడంతో భారత్ అప్రమత్తమైంది. ఇరాన్లో నివసిస్తున్న భారతీయులు వెంటనే ఆ దేశాన్ని విడిచి తిరిగి స్వదేశానికి రావాలని ఆదేశించింది. ఈ మేరకు భారత విదేశాంగ శాఖ అత్యవసర అడ్వైజరీ జారీ చేసింది. తాజా పరిణామాల దృష్ట్యా ఇరాన్కు ప్రయాణాలు మానుకోవాలని సూచించింది. భారత పౌరులు ప్రస్తుతం అందుబాటులో ఉన్న రవాణా మార్గాల ద్వారా ఇరాన్ను వీడాలని పేర్కొంది. ప్రయాణానికి అవసరమైన పాస్పోర్ట్, ఐడీ కార్డు, ఇతర ఇమ్మిగ్రేషన్ పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపింది. ఇరాన్లో ఉన్న భారత పౌరులు, భారత సంతతికి చెందిన వారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వెల్లడించింది. నిరసన ప్రదర్శనలు జరిగే ప్రాంతాలకు దూరంగా ఉండాలని తెలిపింది. ఎలాంటి సహాయం కావాలన్న టెహ్రాన్లోని భారత రాయబార కార్యాలయాన్ని సంప్రదించాలని భారత విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఇరాన్లో చెలరేగిన మార్గదర్శకాలు జారీ చేసింది.

# అమెరికాలో 'పాలక్ పన్నీర్కు దక్కిన న్యాయం



● రెండేళ్ల పాటు భారత విద్యార్థుల పోరాటానికి ఫలితం
● వివక్షపై రూ.1.8 కోట్ల పరిహారం చెల్లించాలన్న కొలరాడో డిస్ట్రిక్ట్ కోర్టు
● ఎట్టకేలకు రాజీకి వచ్చి పరిహారమిచ్చేందుకు అంగీకరించిన విశ్వ విద్యాలయం

వాఇంగ్టన్ : అగ్రరాజ్యం అమెరికాలో ఇద్దరు భారతీయ విద్యార్థులు రెండేళ్ల పాటు చేసిన న్యాయపోరాటం ఎట్టకేలకు ఫలించింది. 'పాలక్ పనీర్ల విషయంలో ఎదురైన వివక్షపై వారు చేసిన పోరాటానికి గానూ రూ.1.8 కోట్ల పరిహారం లభించింది. భారత్కు చెందిన ఆదిత్య ప్రకాశ్, ఊర్మి భట్టాచార్య రెండేళ్ల క్రితం యూనివర్సిటీ ఆఫ్ కొలరాడోలో పీహెచ్డీ చదువుతున్న సమయంలో వారికి వివక్ష ఎదురైంది. 2023 సెప్టెంబరు 5న ఆదిత్య లంచ్ కోసం మైక్రోవేవ్లో పాలక్ పనీర్ వేడి చేసుకునేందుకు తన డిపార్ట్మెంట్ స్టాఫ్ క్యాంటీన్కు వెళ్లారు. అయితే, అక్కడ ఉన్న సిబ్బంది ఆయనను అడ్డుకున్నారు. ఇలాంటి ఆహారంతో భరించలేని వాసన వస్తోందని, దాన్ని వేడి చేయొద్దని చెప్పారు. దీంతో అసహనానికి గురైన ఆదిత్య తన స్నేహితురాలు ఊర్మితో కలిసి యూనివర్సిటీ యాజమాన్యానికి ఫిర్యాదు చేశారు. కానీ, అటువైపు నుంచి ఎలాంటి స్పందనా రాలేదు.

వస్తారనుకున్నాం.. మేమూ వద్దామనుకున్నాం

ఆ తర్వాత కూడా పలుమార్లు ఆసియా వంటకాలపై యూనివర్సిటీ సిబ్బంది నుంచి వివక్ష ఎదురైనా యాజమాన్యం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఈ క్రమంలోనే ఎలాంటి కారణం చెప్పకుండా ఊర్మిని టీచింగ్ అసిస్టెంట్ జాబ్ను తొలగించడం మరింత వివాదానికి దారితీసింది. మరోవైపు, వీరి మాస్టర్స్ డిగ్రీలను ఇచ్చేందుకు విశ్వవిద్యాలయం నిరాకరించడంతో వీరిద్దరూ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. కొలరాడోలోని డిస్ట్రిక్ట్ కోర్టులో సివిల్ దావా వేశారు. దీంతో దిగొచ్చిన యూనివర్సిటీ వీరితో సెటిల్మెంట్ చేసుకుంది. భారతీయ విద్యార్థులకు 2లక్షల డాలర్ల (భారత కరెన్సీలో దాదాపు రూ.1.8కోట్లు) పరిహారం చెల్లించేందుకు అంగీకరించింది. వారి మాస్టర్స్ డిగ్రీలను కూడా ఇచ్చేస్తామని తెలిపింది. దీంతో ఈ వివాదం సద్దుమణిగింది. ఇటీవలే వీరిద్దరూ స్వదేశానికి తిరిగొచ్చారు. ఈ విషయంపై తాజాగా ఊర్మి భట్టాచార్య పోస్ట్ చేయడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. 'తినే తిండి విషయంలో స్వేచ్ఛ కోసం మేం పోరాటం చేయాల్సి వచ్చింది. మరోవైపు, వీరి మాస్టర్స్ డిగ్రీలను ఇచ్చేందుకు విశ్వవిద్యాలయం నిరాకరించడంతో వీరిద్దరూ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. కొలరాడోలోని డిస్ట్రిక్ట్ కోర్టులో సివిల్ దావా వేశారు. ఇది మన ఆత్మగౌరవానికి సంబంధించిన విషయం. రెండేళ్ల ఈ పోరాటంలో మేం పరిహారంతో గెలిచి తలెత్తుకుని భారత్కు తిరిగొచ్చాం" అని ఊర్మి రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్గా మారింది. ఆదిత్య స్వస్థలం మధ్యప్రదేశ్లోని భోపాల్ కాగా.. చెందినవారు.

## రాష్ట్రపతిని కలిసిన
# అమెరికా రాయబారి సెర్గియా గోర్

● రాయబారిగా నియమితులైన పత్రాలు అందజేత
● ఇటీవలే ప్రధాని మోదీని కలిసిని సెర్గియో గోర్



న్యూఢిల్లీ రాష్ట్రపతి భవన్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును భారత్లో అమెరికా రాయబారి సెర్గియా గోర్ కలిశారు. ఈ సందర్భంగా రాయబారిగా నియమితులైన పత్రాలను అందజేశారు. సెర్గియో గోర్ నుంచి అక్రిడిటేషన్ పత్రాలను ద్రౌపది ముర్ము స్వీకరించారు. సెర్గియా గోర్ ట్రంప్ సన్నిహితుడు. గతేడాది భారత్లో రాయబారిగా నియమితులయ్యారు. ఇటీవలే రాయబారిగా బాధ్యతలు స్వీకరించారు. ప్రధాని మోడీని కలిసిన ఫోటోను ఎక్స్లో పెట్టారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. భారత్–అమెరికా మధ్య మంచి సంబంధాలు ఉన్నాయని.. త్వరలోనే అన్ని సర్దుకుంటాయని చెప్పారు. రెండు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందం కూడా జరుగుతుందని తెలిపారు. అన్నట్టుగానే తాజాగా అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో–భారత విదేశాంగ మంత్రి జైశంకర్ మధ్య ఫోన్ సంభాషణ జరిగింది. వాణిజ్యం, కీలక ఖనిజాలు, అణు సహకారం, రక్షణ, ఇంధనం గురించి చర్చించినట్లు జైశంకర్ పేర్కొన్నారు. అంతేకాకుండా ఇతర విషయాలపై కూడా ఒకరితో ఒకరు సంప్రదింపులు జరుపుతూ ఉండాలని అంగీకరించినట్లుగా స్పష్టం చేశారు. త్వరలోనే రెండు దేశాలు ఒక కీలక నిర్ణయం తీసుకోబోతుందని ఎక్స్లో వెల్లడించారు.

# మకరజ్యోతిగా దర్శనమిచ్చిన మణికంఠుడు

● శబరిగిరుల్లో భక్తి పారవశ్యం
● శరణు ఘోషతో దద్దరిల్లిన శబరిమల



హరిహర సుతుడు, కలియుగ వరదుడైన అయ్యప్ప స్వామి కొలువై ఉన్న శబరిమల పుణ్యక్షేత్రం మకర సంక్రాంతి పర్వదినం వేళ భక్తజన సంద్రమైంది. స్వామియే శరణం అయ్యప్ప అన్న శరణుఘోషతో శబరిగిరులు మారుమోగాయి. శనివారం సాయంత్రం పొన్నాంబలమేడు పర్వత శిఖరాలపై మకరజ్యోతి దర్శనమివ్వడంతో భక్తులు పులకించిపోయారు. మకర సంక్రాంతి వేడుకల్లో భాగంగా పందాళం రాజప్రసాదం నుంచి శనివారం సాయంత్రం తిరువాభరణాల ఊరేగింపు శబరిమలకు చేరుకుంది. ఈ ఆభరణాలను ఆలయ ప్రధాన అర్చకులు అయ్యప్ప స్వామికి భక్తిశ్రద్ధలతో అలంకరించారు. అనంతరం మూలమూర్తికి మహా హారతి ఇచ్చారు. ఈ మహత్తర ఘట్టాన్ని వీక్షించేందుకు దేశవ్యాప్తంగా.. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు తరలివచ్చారు. సరిగ్గా సూర్యాస్తమయం సమయంలో ఆలయానికి ఈశాన్య దిశలో ఉన్న పొన్నాంబలమేడు పర్వతశ్రేణుల నుంచి దివ్యమైన జ్యోతి దర్శనమిచ్చింది. క్షణాల్లో చీకట్లను తొలగిస్తూ వెలుగులీనుతున్న ఆ జ్యోతిని చూడగానే భక్తులందరూ భక్తిపారవశ్యంతో చేతులెత్తి మొక్కుతూ స్వామి నామస్మరణ చేశారు. కాంతమాల కొండలపై దేవతలు, రుషులు కలిసి అయ్యప్ప స్వామికి హారతి ఇస్తారని భక్తుల ప్రగాఢ విశ్వాసం. మకరజ్యోతి దర్శనం కోసం భక్తులు రోజుల తరబడి కొండలపై నిరీక్షించారు. సన్నిధానం, మాళికాపురం, పాండితావళం వంటి పరిసర ప్రాంతాలన్నీ భక్తులతో నిండిపోయాయి. కేరళ ప్రభుత్వం, ట్రావెన్కోర్ దేవస్వం బోర్డు భక్తుల కోసం భారీ ఏర్పాట్లు చేశాయి. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ భద్రతను ఏర్పాటు చేశారు. మకరజ్యోతి దర్శనంతో శబరిమల యాత్రలో అత్యంత ప్రధాన ఘట్టం ముగియడంతో భక్తులు తమ ఇళ్లకు తిరుగు ప్రయాణమయ్యారు.

# ఆధారాలు చూపకుండా భారత్పై కెనడా ఆరోపణలు

● ఉగ్రవాదాన్ని అరికట్టడంలో కెనడా కొన్నేళ్లుగా విఫలం
● కెనడాపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించిన భారత హైకమిషనర్- దినేశ్ పట్నాయక్




న్యూఢిల్లీ : ఉగ్రవాదాన్ని అరికట్టడంలో కెనడా 40 ఏళ్లుగా విఫలమవుతూనే ఉందని ఆ దేశ భారత హైకమిషనర్ దినేశ్ పట్నాయక్ అన్నారు. అందువల్లే భారత్ వ్యతిరేక కుట్రలకు ఒట్టావా కేంద్రంగా మారుతోందని విమర్శించారు. ఓ స్థానిక మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడిన దినేశ్ పట్నాయక్, కెనడా ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. ఎయిర్ఇండియా బాంబు దాడి కేసులో ఇప్పటివరకు దర్యాప్తు కొలిక్కి రాలేదని, ఇది కెనడా అసమర్థతకు నిదర్శనమని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యలో భారత్ ఏజెంట్ల ప్రమేయం ఉందన్న ఆరోపణలను దినేశ్ తీవ్రంగా ఖండించారు. ఆధారాలు చూపకుండా భారత్పై నిందలు వేయడం సరికాదన్నారు. ఉగ్రవాద అంశంపై భారత్ లేవనెత్తినప్పుడు తమకు ఆధారాలు చూపాలని కెనడా డిమాండ్ చేస్తోందన్న దినేశ్, ఈ విషయంలో కెనడా ద్వంద్వ ప్రమాణాలను పాటిస్తోందన్నారు. "కెనడా గడ్డ నుంచి జరుగుతోన్న ఉగ్ర కుట్రల గురించి మేం 40 ఏళ్లుగా చెబుతున్నాం. ఉగ్రవాద కట్టడికి ఈ దేశ నేతలెవరైనా చర్యలు చేపట్టారా? ఎయిర్ఇండియాపై బాంబు దాడి ఘటనను పరోక్షంగా ప్రస్తావిస్తూ ఈ కేసుల్లో కనీసం ఒక్కరికైనా శిక్ష పడిందా? కెనడా ద్వంద్వ ప్రమాణాలను పాటిస్తోంది. ఉగ్రవాదుల గురించి భారత్ లేవనెత్తినప్పుడు ఆధారాలు కావాలని డిమాండ్ చేస్తోంది. మరి మా దేశంపై కెనడా ఆరోపణలు చేసినప్పుడు కూడా (నిజ్జర్ హత్య కేసు విషయంలో) ఆధారాలు చూపించాలి కదా! ఆరోపణలు చేయడం సులువే. ఆ ఘటనలో భారత ఏజెంట్ల పాత్ర ఉందని చెప్పేందుకు కచ్చితమైన సమాచారం ఉందని కెనడా పదే పదే చెబుతోంది. మరి అందుకు తగిన ఆధారాలెక్కడ."

అని భారత రాయబారి దినేశ్ పట్నాయక్, అన్నారు. నిజ్జర్ హత్య కేసుకు సంబంధించి కెనడాలో నలుగురు వ్యక్తులపై కేసు నమోదైందని, ఇప్పటివరకు భారత ప్రభుత్వంపై ఎలాంటి అభియోగాలు లేవని దినేశ్ పట్నాయక్ స్పష్టం చేశారు. ఈ కేసులో చట్టం తన పని తాను చేసుకుపోతుందని తెలిపారు. మరోవైపు, భారత్తో దౌత్యపరమైన సంబంధాలు బలోపేతం చేసుకోవడంపై కెనడా ప్రయత్నిస్తున్న తరుణంలో దినేశ్ పట్నాయక్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యాన్ని సంతరించుకున్నాయి.




# తెలంగాణ అభివృద్ధిపైనే మా దృష్టి

● విద్యా, వైద్యానికి పెద్ద పీట వేస్తున్నాం ● పేదలు,రైతుల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తున్నాం

● గృహజ్యోతి పథకం కింద 6వేల కోట్లు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కోసం చెల్లించాం

● దేవరకద్రలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తూ మంత్రులు కోమటిరెడ్డి , వాకిటి శ్రీహరి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర పట్టణంలో పలు అభివృద్ధి పనులకు మంత్రులు కోమటిరెడ్డి , వాకిటి శ్రీహరి , ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డిలు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ మా దృష్టి తెలంగాణ అభివృద్ధిపైనే ఉందని, విద్యా, వైద్యానికి పెద్ద పీట వేస్తున్నామన్నారు. పేదలు, రైతుల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తున్నామని, గృహజ్యోతి పథకం కింద 6వేల కోట్లు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కోసం చెల్లించామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 10వేల కోట్లు మహిళల ఫ్రీ బస్సు కోసం ఖర్చు చేస్తున్నామన్నారు. 20వేల కోట్లు రైతు రుణమాఫీ చేసి రైతులకు అండగా నిలిచామని, పేద విద్యార్థులకు కార్పోరేట్ స్థాయి విద్య అందించేందుకు 20వేల కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. కేసీఆర్ 7లక్షల కోట్ల అప్పు చేస్తే...వాటిని చెల్లిస్తూ..మేము ఆర్థిక క్రమ శిక్షణ పాటిస్తూ రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్నాం.. బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ కానీ ఆ పార్టీని గానీ తిట్టేందుకు ఆయనకూతురు కవిత సరిపోతుంది. మనకు వారిని విమర్శించే అవసరం లేదు. అధికారంలో లేకున్నా 2019లో ముగ్గురం కాంగ్రెస్ ఎంపీలం గెలిచాం. పదేళ్లు అధికారంలో ఉండి..బంగారు తెలంగాణ చేశామని చెప్పిన కేసీఆర్ అధికారం కోల్పోయిన 6నెలల్లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క సీటు సాధించలేదు. బిఆర్ఎస్ పార్టీ గురించి మాట్లాడాల్సిన అవసరం లేదు..ప్రజలు చూసుకుంటారు. అన్ని మున్సిపాలిటీలను గెలిపిస్తే ఇంకా ఎక్కువ బలంతో పనిచేసే అవకాశం ఉంటుంది. మున్సిపాలిటీలలో పార్టీ గుర్తుతో ఎన్నికలు ఉంటాయి. పార్టీ గుర్తులతో లేని పంచాయతీ ఎన్నికల్లో 40% స్థానాలు గెలిచామని కేటీఆర్ గొప్పలు చెబుతున్నాడు. మన సత్తా ఏంటో మున్సిపల్ ఎన్నికల్లో చూపించండి అని కోమటిరెడ్డి పిలుపు నిచ్చారు.

**కేసీఆర్‌పై విమర్శలు..**

కోమటిరెడ్డి మాట్లాడుతూ.. మాజీ సీఎం కేసీఆర్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు 90 శాతం పనులు పూర్తయినట్లు బీఆర్అబశ్రీశ్రీఎస్ చెబుతోందని.. కానీ రూ.27000 కోట్లు మాత్రమే ఎలా ఖర్చు అయిందని ఆయన ప్రశ్నించారు. దక్షిణ తెలంగాణపై కేసీఆర్‌కు ప్రేమ లేదని.. అందుకే ఇక్కడ కేవలం మూడు సీట్లు మాత్రమే వచ్చాయని మంత్రి వ్యాఖ్యానించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు డిపాజిట్లు కూడా దక్కలేదని విమర్శించారు.

**కాంగ్రెస్‌కు మద్దతివ్వండి..**



20 రోజుల్లో మునిసిపల్ ఎన్నికలు, త్వరలో జిల్లా పరిషత్ ఎన్నికలు రాబోతున్నాయని కోమటిరెడ్డి వెంకట రెడ్డి తెలిపారు. ఈ రెండు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అండగా ఉండాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తున్నారని తెలిపారు. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ ఎప్పుడో ఒకసారి బయటకు వచ్చేవారని.. కానీ రేవంత్ రెడ్డి ఎల్లవేళలా ప్రజల్లోనే ఉంటారని మంత్రి పేర్కొన్నారు.

ఈ సందర్భంగా భూత్పూర్‌లో వివిధ అభివృద్ధి పనులకు మంత్రులు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం వాకిటి శ్రీహరి మాట్లాడుతూ

మహబూబ్‌నగర్, నల్గొండలు వెనకబడిన జిల్లాలని.. ఇప్పుడు ఈ రెండు జిల్లాలు అభివృద్ధి దిశగా ముందుకు వెళ్తున్నాయని పేర్కొన్నారు. ఈ ప్రాంత బిడ్డ అయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి జరుగుతోందన్నారు. నేడు రూ.60 కోట్లతో మూడు మున్సిపాలిటీలలో అభివృద్ధి పనులు చేస్తున్నామని తెలిపారు. అలాగే కురుమూర్తి స్వామి దేవాలయానికి ఘాట్ రోడ్డు కోసం రూ.140 కోట్లు కేటాయించినట్లు మంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భూత్పూర్ ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

# మత్స్యకారుల అభివృద్ధికి చర్యలు

**చెరువుల్లో చేప పిల్లలు, రొయ్యలు విడుదల చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్**

తెలంగాణ బ్యూరోప్రతినిధిః మత్స్యకారుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. బుధవారం మత్స్య అభివృద్ధి, స్టేట్ సెక్టార్ పథకం ద్వారా 100 శాతం రాయితీ పై శనిగరం చెరువులో రొయ్యపిల్లలు విడుదల చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్.. కార్యక్రమంలో పాల్గొన్న సిద్దిపేట గ్రంథలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి,కోహెడ మార్కెట్ కమిటీ చైర్మన్ నిర్మలా జయరాజ్, శనిగరం సర్పంచ్ లింగంపల్లి లక్ష్మీ నారాయణ ,మత్స్య సొసైటీ నాయకులు ,ఇతర అధికారులు , ముఖ్య నేతలు పాల్గొన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో మొత్తం 47 మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు ఉన్నాయి..వాటిలో 4144 మంది సభ్యులు ఉన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో మొత్తం 166 చెరువులకు గాను 38 లక్షల 92 వేల చేప పిల్లలు విడుదలకు ప్రణాళికలు వేయగా ఇప్పటి వరకు 26 చెరువుల్లో 26 లక్షల 69 వేల 860 చేప పిల్లలు విడుదల చేయడం జరిగింది.. దీని వ్యయం 46.08 లక్షలు హుస్నాబాద్ నియోజకవర్గంలో 2 చెరువులకు గాను 5 లక్షల రొయ్య పిల్లలను విడుదల చేయుటకు ప్రణాళికను సిద్ధం చేయడం జరిగింది. దీని వ్యయం 13.58 లక్షలు. శనిగరం రిజర్వాయర్ లో మొత్తం 9.87 లక్షలు ఇందుకు గాను ప్రభుత్వం 17.04 లక్షలు ఖర్చు చేసింది. శనిగరం రిజర్వాయర్ లో ఈ సంవత్సరానికి గాను 4.00 లక్షల రొయ్య పిల్లలను విడుదల చేయుటకు ప్రణాళికలు సిద్ధం చేయగా ప్రభుత్వం 10?84 లక్షలు ఖర్చు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. అందరికీ భోగి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు. శనిగరం చెరువులో రొయ్యపిల్లలు విడుదల చేయడం జరిగింది. మత్స్య సంపద ప్రకృతి లో పెరిగేది శరీరానికి ఆరోగ్యానికి చేపలు మంచివి. చెరువుల్లో ప్రభుత్వమే చేప పిల్లలు ,రొయ్యలు విడుదల చేస్తుంది. కరీంనగర్ ,హుస్నాబాద్ చెరువులో మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి చేప పిల్లలు విడుదల చేశారు. మన చెరువుల్లో రొయ్యపిల్లలు విడుదల చేస్తున్నాం. మీ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటా. రాజీవ్ రహదారి మెయిన్ రోడ్డు పై ఫిష్ మార్కెట్ పెట్టాలని ప్రతిపాదనలు చేశా. కరీంనగర్ ,గోదావరి ఖని ఇతర జిల్లాల వాళ్ళు హైదరాబాద్ నుండి వచ్చి పోయే వరకు కొనుగోళ్ళు చేస్తారు. స్థల సేకరణ జరగగానే ఇక్కడ ఫిష్ మార్కెట్ ఏర్పాటు చేస్తాం. బొమ్మ చేపల ఉత్పత్తి కరీంనగర్ కేంద్రంగా ప్రకటించారు. శనిగరం చెరువులో చేప పిల్లలు పెంపకానికి అనువుగా ఉంది.. అక్కడ నుండి పిల్లలు పోయాయి. మత్స్య సంపద పై ప్రభుత్వం ఉపాధి కల్పన కు చర్యలు తీసుకుంటుంది.



చేప ఉత్పత్తి కేంద్రాల్లో చేప పిల్లలు పెంపకాలు జరుగుతున్నాయి.. ముదిరాజ్, గంగ పుత్రుల కోసం వాకిటి శ్రీహరి గారు తపన పడతారు. ఉత్తర తెలంగాణ లో అయిన కరీంనగర్ జిల్లాల్లో ప్రతి చెరువులో చేప పిల్లలు వేయాలి. వరదలకు ముందు వేయడం వల్ల చేప పిల్లలు కొట్టుకుపోతున్నాయి. ప్రతి సంవత్సరం వరదలు పోయిన తర్వాత నే అన్ని చెరువుల్లో చేప పిల్లలు వేసేలా చర్యలు తీసుకోవాలి. మరింత శ్రమ పడి రాజకీయాలు అతీతంగా మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుందాం.. ఏ సమస్య ఉన్న పరిష్కారం చేసుకుందాం. గ్రామాల్లో శానిటేషన్ , గ్రీనరీ ,ప్లాంటేషన్ మీ పరిధిలో ఉన్నవి మీరు చేయండి. బద్దిపడగ మీదుగా బ్రిడ్జి కూడా వస్తుంది. చేప పిల్లలు,రొయ్యలు మనకి ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి ఉపయోగపడుతుంది అని పేర్కొన్నారు.



# సమ్మక్క-సారలమ్మ మహా జాతరకు భారీ ఏర్పాట్లు

● తుది దశకు చేరుకున్న ఏర్పాట్లు ● క్షేత్ర స్థాయిలోనే ఉండి, ప్రతి విభాగం పనితీరును సమీక్షిస్తూ దిశానిర్దేశం చేస్తున్న మంత్రి సీతక్క

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : మేడారం సమ్మక్క--సారలమ్మ మహాజాతర--2026కు తెలంగాణ ప్రభుత్వం భారీ స్థాయిలో ఏర్పాట్లు చేపట్టింది. కోట్లాది భక్తులు తల్లుల దర్శనానికి వచ్చే ఈ మహా పర్వంలో ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట చర్యలు తీసుకుంటోంది. ఈ ఏర్పాట్లన్నిటిపై నిత్యం ప్రత్యక్ష పర్యవేక్షణ చేయడానికి మంత్రి సీతక్క మేడారంలోనే బస చేస్తూ, క్షేత్రస్థాయిలో ప్రతి అంశాన్ని పరిశీలిస్తున్నారు. భక్తుల సౌకర్యం, సుభిక్ష దర్శనం ఆమె ప్రథమ ప్రాధాన్యతగా మారింది. ఈ సారి సుమారు మూడు కోట్ల మంది భక్తులు వస్తారనే అంచనాతో, ఎక్కడా ఇబ్బందులు లేకుండా అన్ని శాఖలు కలిసి సమగ్ర ప్రణాళికతో పని చేసేలా మంత్రి సీతక్క నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ఈ జాతర కోసం మొత్తం 21 శాఖలకు చెందిన 42,027 మంది అధికారులు, సిబ్బంది మేడారం, పరిసర ప్రాంతాల్లో విధులు నిర్వహించనున్నారు. వీరికి అదనంగా 2 వేల మంది ఆదివాసీ యువత వాలంటీర్లుగా తమ సేవలు అందించనున్నారు.

మొబైల్ నెట్ వర్క్ కి ఎలాంటి అంతరాయం కలగకుండా 27 శాశ్వత టవర్లతో పాటు తాత్కాలిక పద్దతిలో 33 మొబైల్ టవర్లను, 450 వెరీ హై ఫ్రీక్వెన్సీ సెట్లను ఏర్పాటు చేశారు.

భక్తుల రద్దీని క్రమబద్ధంగా నియంత్రించేందుకు మేడారం ప్రాంతాన్ని 8 పరిపాలనా జోన్లుగా, 42 సెక్టర్లుగా విభజించారు. ఒక్కో జోన్ కు జిల్లా స్థాయి అధికారి ఇంచార్జ్ గా వ్యవహరిస్తారు. ఒక్కో సెక్టార్ కు మండల స్థాయి అధికారి భాధ్యతలు నిర్వర్తిస్తారు.

ఆలయ ప్రాంగణం, గద్దెలు, జంపన్నవాగు, ఆర్టీసీ బస్టాండ్, ఊరట్టం, శివరాం సాగర్, నర్లాపూర్, పడిగాపూర్ వంటి అన్ని కీలక ప్రాంతాల్లో కంట్రోల్ రూములు, మిస్సింగ్ పర్సన్స్ క్యాంపులు, అత్యవసర స్పందన బృందాలు ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.

భక్తుల రాకపోకల్లో ఇబ్బందులు రాకుండా మొత్తం 525 చోట్ల రహదారి సమస్యలను గుర్తించి పరిష్కరించారు. జాతరకు ఉపయోగపడే కొత్త రోడ్లు, మరమ్మత్తులు, కల్వర్టులతో రవాణా వ్యవస్థను బలోపేతం చేశారు. వాహనాల రద్దీ తగ్గించేందుకు అటవీ, గిరిజన సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో మొత్తం 1,418 ఎకరాల విస్తీర్ణంలో 42 పార్కింగ్ ప్రాంతాలు సిద్ధం చేశారు. తాగునీటి సమస్య తలెత్తకుండా మిషన్ భగీరథ ద్వారా నిరంతం తాగు నీటి సరఫరా జరిగేలా ఏర్పాట్లు పూర్తి చేశారు. మొత్తం 5,482 తాగు నీటి నల్లాలు ఏర్పాటు చేసి భక్తులకు శుద్ధమైన నీటిని అందిస్తున్నారు. జంపన్నవాగులో పవిత్ర స్నానాలు చేసే భక్తుల కోస 119 డ్రెస్సింగ్ రూములు ఏర్పాటు చేయడంతో పాటు నీటి పరిశుభ్రత కోసం ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేయనున్నారు.

285 బ్లాకుల్లో 57అబశ్రీశ్రీఅబశ్రీశ్రీ00 టాయిలెట్లను సిద్ధం చేశారు. వీటికి అధనంగా మొబైల్ టాయిలెట్స్ ను అందుబాటులోకి తేనున్నారు. పారిశుధ్య నిర్వహణ కోసం 5 వేల మంది సిబ్బందిని, 150 ట్యాంకర్లు, 100 ట్రాక్టర్లు, 18 స్వీపింగ్ మిషిన్లు, 12 జేసీబీ, 40 స్వచ్ఛ ఆటోలు, 16 డోజర్లను రంగంలోకి దింపారు.

జాతర ప్రాంతంలో విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా టీజీఎన్‌పీడీసీఎల్ ద్వారా 196 ట్రాన్స్‌ఫార్మర్లు, 911 విద్యుత్ స్తంభాలు, 65.75 కిలోమీటర్ల విద్యుత్ లైన్లు ఏర్పాటు చేశారు. విద్యుత్ అంతరాయం తలెత్తకుండా 350 మంది సిబ్బందిని నియమించారు.

ఆలయాలు, ప్రధాన మార్గాలు, పార్కింగ్ ప్రాంతాల్లో వేల సంఖ్యలో హై పవర్ లైట్లు వెలుగులు పంచుతుండగా, అత్యవసర పరిస్థితుల కోసం 28 డీజిల్ జనరేటర్లు బ్యాకప్‌గా సిద్ధంగా ఉన్నాయి.

భక్తులు సులభంగా మేడారానికి చేరుకునేందుకు టీజీఆర్టీసీ ఈసారి 4000 బస్సులను వినియోగంలోకి తెచ్చి 51,000 ట్రిప్పులు నిర్వహిస్తోంది. ప్రత్యేక బస్టాండ్లు, ప్రత్యేక రూట్లతో రవాణా వ్యవస్థను మరింత సమర్థంగా నిర్వహిస్తున్నారు. జాతర కోసం 10441 మంది ఆర్టీసీ సిబ్బంది సేవలందించనున్నారు. గంటకు 15 బస్సులు ప్రయాణించేలా ప్లాన్ చేస్తున్నారు.

జాతర సమయంలో ఆరోగ్య సేవల కోసం మొత్తం 5,192 మంది వైద్య సిబ్బందిని నియమించారు. భక్తులకు సేవలందించేందుకు 30 అంబులెన్సులు, 40 బైక్ అంబులెన్సులు, 50 పడకల ప్రధాన ఆసుపత్రి, రోజుకు 30 మెడికల్ క్యాంపులు పనిచేస్తాయి. జంపన్నవాగులో ప్రమాదాలను నివారించేందుకు 210 మంది గజ ఈతగాళ్లు, 12 మంది సింగరేణి రెస్క్యూ సిబ్బంది, 100 ాణ=ఖీ బృందాలు నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారు. అగ్నిప్రమాదాలను ఎదుర్కొనేందుకు 15 ఫైర్ బ్రిగేడ్ వాహనాలు, 268 మంది ఫైర్ ఫైటర్లు సిద్ధంగా ఉన్నారు.

అటవీ శాఖ ద్వారా పార్కింగ్, రోడ్లతో పాటు పర్యావరణ సంరక్షణ చేపడుతుండగా, ఐటిడీఏ ఆధ్వర్యంలో గిరిజనులకు కొబ్బరి కాయ, బెల్లం, ఇతర వ్యాపారాల కోసం లైసెన్సులు ఇచ్చి ఉపాధి కల్పిస్తున్నారు.

మొత్తంగా మేడారం మహాజాతర--2026ను ప్రపంచ స్థాయిలో నిర్వహించాలనే లక్ష్యంతో, అన్ని శాఖల సమన్వయంతో భక్తులకు త్వరితగతిన తల్లుల దర్శనం, సురక్షితమైన, సౌకర్యవంతమైన వాతావరణాన్ని కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తోంది.

**మేడారం మహా జాతర కు భారీ ఏర్పాట్లు ఇలా..**

భక్తుల అంచనా: సుమారు 3 కోట్లు
విధుల్లో సిబ్బంది: 21 శాఖలు, 42,027 మంది
ఆదివాసీ వాలంటీర్లు: 2,000 మంది
పరిపాలనా విభజన: 8 జోన్లు, 42 సెక్టర్లు

**కమ్యూనికేషన్ -- టెక్నాలజీ**

శాశ్వత మొబైల్ టవర్లు: 27
తాత్కాలిక మొబైల్ టవర్లు: 33

**రవాణా -- పార్కింగ్**

పార్కింగ్ స్థలాలు: 42
మొత్తం విస్తీర్ణం: 1,418 ఎకరాలు
టీజీఎస్‌ఆర్టీసీ బస్సులు: 4,000
మొత్తం ట్రిప్పులు: 51,000
ఆర్టీసీ సిబ్బంది: 10,441

**తాగునీరు డ్రెస్సింగ్ రూములు**

తాగునీటి నల్లాలు: 5,482
జంపన్నవాగు వద్ద డ్రెస్సింగ్ రూములు: 119

పారిశుధ్యం

బ్లాకులు: 285
టాయిలెట్లు: 5,700
పారిశుధ్య సిబ్బంది: 5,000
ట్యాంకర్లు: 150
ట్రాక్టర్లు: 100
స్వీపింగ్ మెషిన్లు: 18
జీజదీలు: 12
స్వచ్ఛ ఆటోలు: 40
డోజర్లు: 16

**విద్యుత్ -- లైటింగ్**

ట్రాన్స్‌ఫార్మర్లు: 196
విద్యుత్ స్తంభాలు: 911
విద్యుత్ లైన్లు: 65.75 కి.మీ
విద్యుత్ సిబ్బంది: 350
డీజిల్ జనరేటర్లు (బ్యాకప్): 28

**వైద్యం వైద్య సిబ్బంది: 5,192**

అంబులెన్సులు: 30
బైక్ అంబులెన్సులు: 40
ప్రధాన ఆసుపత్రి: 50 పడకలు
రోజుకు మెడికల్ క్యాంపులు: 30

**జంపన్నవాగు భద్రత**

గజ ఈతగాళ్లు: 210
సింగరేణి రెస్క్యూ: 12
బృందాలు: 100

**అగ్నిమాపక సిబ్బంది**

ఫైర్ బ్రిగేడ్ వాహనాలు: 15
ఫైర్ ఫైటర్లు: 268

# కొత్త సర్పంచులు ట్రైనింగ్‌కు రండి

● పంచాయతీరాజ్ చట్టంపై శిక్షణకు అధికారుల ఏర్పాట్లు ● ఈ నెల 19 నుంచి 5 విడతలుగా ప్రారంభం కానున్న శిక్షణ

● పంచాయతీరాజ్ చట్టంపై అవగాహన కల్పించాలని నిర్ణయించిన రాష్ట్ర ప్రభుత్వం - వంద మందికి ఒక బ్యాచ్ చొప్పున విభజించి శిక్షణ




హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల్లో నూతనంగా ఎన్నికైన పాలకవర్గాలకు పల్లె పాలనతో పాటు పంచాయతీరాజ్ చట్టంపై అవగాహన కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా ఈ నెల 19 నుంచి సర్పంచులకు శిక్షణ ఇచ్చేందుకు పంచాయతీ అధికారులు ఏర్పాట్లను చేస్తున్నారు. జిల్లా కేంద్రంలో సర్పంచులకు ఈ నెల 19 నుంచి రెసిడెన్షియల్ పద్ధతిలో 5 రోజుల పాటు గ్రామాల పరిపాలనపై శిక్షణ ఇవ్వనున్నారు. అందరికీ ఒకేసారి కాకుండా వంద మందికి ఒక బ్యాచ్ చొప్పున విభజించి ఐదు విడతలుగా అవగాహన తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 12,702 మంది సర్పంచిలతో పాటు ఉపసర్పంచిలు వార్డు మెంబర్లు ఈ కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఇందుకోసం కరదీపికలను సిద్ధం చేశారు.

తర్వాత ఉపసర్పంచులు, వార్డు సభ్యులకు : ఒక్కో బ్యాచ్‌లో 50 మందికి ఒకటి చొప్పున రెండు తరగతులుగా ట్రైనింగ్ ఇచ్చేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎంపీడీవోలు, డీఎల్‌పీవోలు, ఎంపీవోలతో పాటు రిటైర్డ్ ఎంపీడీవోలను రిసోర్సు పర్సన్లుగా ఎంపిక చేశారు. వారికి హైదరాబాద్‌లోని గ్రామీణాభివృద్ధి సంస్థ(ఐఆర్‌డీ)లో ఈ నెల 5 నుంచి 10 వరకు శిక్షణకు సంబంధించిన వివరాలపై తర్ఫీదునిచ్చారు. దానికి హాజరైన వారంతా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే సర్పంచుల శిక్షణ కార్యక్రమంలో భాగస్వాములవుతారు. సర్పంచుల శిక్షణ పూర్తయిన తర్వాత ఉప సర్పంచులు, వార్డు సభ్యులకు డివిజన్, మండల కేంద్రాల్లో ట్రైనింగ్ ఇవ్వనున్నారు.

24 అంశాలపై అవగాహన : గ్రామ పాలనలోని వ్యవస్థలు, నూతన పంచాయతీరాజ్ చట్టం-2018 ప్రకారం గ్రామ పంచాయతీల అధికారాలు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యుల విధులు, బాధ్యతలు తదితర 24 అంశాలకు సంబంధించి అవగాహన కల్పించనున్నారు. గ్రామసభల నిర్వహణ, పంచాయతీ సమావేశాలు, జనన, మరణాల నమోదు, ప్రజారోగ్యం, పారిశుద్ధ్యం, జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం, వ్యవసాయం, ఈ అప్లికేషన్, పంచాయతీరాజ్ ఈ పాలన, ఆర్థికాభివృద్ధిలో గ్రామ పంచాయతీల పాత్ర, కేంద్ర ఆర్థిక సంఘం, ఎస్ఎఫ్‌సీ నిధుల వినియోగం, ఖర్చు తదితర అంశాలపై సర్పంచులకు పూర్తిగా వివరించనున్నట్టు పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులు తెలిపారు.

రిసోర్స్ పర్సన్‌లకు తర్ఫీదు పూర్తి : సర్పంచులకు శిక్షణ తరగతులు నిర్వహించేందుకు జిల్లాకు 8 మంది చొప్పున రిసోర్స్ పర్సన్‌లను అధికారులు ఎంపిక చేశారు. ఇందులో డీఎల్‌పీవోలు, ఎంపీడీవోలు, ఎంపీవోలు కూడా ఉన్నారు. వీరికి ఈ నెల 5 నుంచి 10 వరకు హైదరాబాద్‌లోని టీజీ ఐఆర్‌డీ(గ్రామీణాభివృద్ధి సంస్థ)లో తర్ఫీదు ఇచ్చారు. వారు సంక్రాంతి పండుగ అనంతరం ఆయా జిల్లాల్లో శిక్షణ తరగతులు నిర్వహించనున్నారు.

తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగి పాలకవర్గాలు ఏర్పాటైన సందర్భంలో రాష్ట్రానికి రావాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.2,500 కోట్ల విడుదలకు కేంద్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా ఆమోదం తెలిపింది. ఇందులో రూ.వెయ్యి కోట్లను జనవరి నెలాఖరులోపు, రూ.1,500 కోట్లు వచ్చే నెలలో విడుదల చేస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం అందించింది. రాష్ట్రంలో పంచాయతీ పాలకవర్గాలకు 2024 జనవరిలో గడువు ముగియగా 2023-24 ఆర్థిక సంవత్సరం వరకు కేంద్రం నుంచి నిధులు వచ్చాయి. 2024-25లో ఎన్నికలు జరగకపోవడంతో పాలకవర్గాలు లేక ఆ సంవత్సరానికి రావాల్సిన రూ.2,500 కోట్లను కేంద్రం నిలిపివేసింది.డిసెంబరు నెలలో మూడు విడతలుగా 12,702 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరిగాయి. ఇందులో 7,522 గ్రామ పంచాయతీలను కాంగ్రెస్ పార్టీ సొంతం చేసుకోగా, 820 సర్పంచి స్థానాల్లో కాంగ్రెస్ రెబల్ అభ్యర్థులు గెలిచారు. 62 శాతం సర్పంచ్ స్థానాలను కాంగ్రెస్ పార్టీ గెలిచి అగ్రస్థానంలో నిలిచింది. మిగతా స్థానాలను బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు గెలిచాయి.

## జర్నలిస్టుల అరెస్టులు ప్రభుత్వ పతనానికి నాంది :మాజీ ఎంపి జివిఎల్ నరసింహరావు

హైదరాబాద్ : జర్నలిస్టుల అరెస్టులు, మీడియా సంస్థల్లో పోలీసుల తనిఖీలు చివరికి ప్రభుత్వ పతనానికి దారితీస్తాయని హెచ్చరించారు బీజేపీ సీనియర్ నేత, మాజీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు.. ఎన్టీవీ జర్నలిస్టుల అరెస్ట్, హైదరాబాద్‌లోని ఎన్టీవీ కార్యాలయంలో పోలీసుల సోదాలపై స్పందించిన ఆయన.. అధికారంలో ఉన్నవారికి అన్ని వార్తలు నచ్చకపోవచ్చు. అంత మాత్రాన జర్నలిస్టులను అరెస్టు చేస్తామంటూ బెదిరించే ప్రయత్నాలు చేయడం సరికాదని అన్నారు. ఇది మీడియాను భయపెట్టే ధోరణిలో భాగమేనని వ్యాఖ్యానించారు. ఇలాంటి వైఖరి ఏ రాష్ట్రంలోనూ సమర్థనీయమేమీ కాదని జీవీఎల్ స్పష్టం చేశారు. వార్తా కథనం అసత్యమని భావిస్తే సంబంధిత మీడియా సంస్థను వివరణ కోరవచ్చని, లేదా బ్రాడ్‌కాస్టింగ్ కౌన్సిల్ వద్ద ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. అంతేగానీ పోలీసు బలాన్ని, అధికార యంత్రాంగాన్ని ఉపయోగించి మీడియాపై ఒత్తిడి తేవడం ప్రజాస్వామ్యానికి హానికరమని తీవ్రంగా ఖండించారు బీజేపీ సీనియర్ నేత, మాజీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు..

# 18న ఖమ్మం జిల్లాలో సీఎం పర్యటన

**మున్సిపాలిటిలో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈనెల 18న ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఖమ్మం జిల్లాలో నిర్వహిస్తున్న సీపీఐ జాతీయ మహసభల్లో పాల్గొననున్నారు. అదేరోజు ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మద్దులపల్లిలో రూ.25 కోట్లతో నూతనంగా నిర్మించిన మద్దులపల్లి మార్కెట్ యార్డ్, రూ.25 కోట్లతో నిర్మించిన నర్సింగ్ కళాశాల ను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. అదేవిధంగా రూ.108 కోట్లతో నిర్మించబోయే జేఎన్‌టీయూ భవన నిర్మాణానికి వర్చువల్‌గా సీఎం శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం బహిరంగ సభ నిర్వహించే అవకాశం ఉంది. అందులో భాగం గా మద్దులపల్లి మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ ప్రాంతాన్ని సీపీ సునీల్‌దత్, ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ పిల్లి.రాంప్రసాద్, మార్కెట్ చైర్మన్ హరినాదబాబులు ఈ మేరకు పరిశీలించారు. ఇప్పటికే తెలంగాణలో జిల్లాల పునర్విభజన అంశం పొలిటికల్ హీట్ పెంచుతోంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇష్టానుసారం జిల్లాలను ఏర్పాటు చేసిందని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలో జిల్లాల పునర్విభజన అంశంపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేసే అవకాశం ఉంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అశాస్త్రీయంగా జిల్లాలను ఏర్పాటు చేసిందని, రాబోయే రోజుల్లో హేతుబద్ధంగా పునర్విభజన చేపడతామని తెలిపారు. దీనికోసం విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలో ఉన్నత స్థాయి కమిషన్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు.

## బాధితులను పరామర్శించిన మంత్రి కొండా సురేఖ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తమను నమ్ముకున్న ప్రజలు ఆపదలో ఉన్నారని తెలియగానే ఆగమేఘాల మీద కదిలే నాయకులు ఎవరైనా ఉన్నారు అంటే అది కేవలం మంత్రి కొండా సురేఖ మాత్రమే ఈరోజు పండుగ అనే మాట కూడా పక్కకు పెట్టి నేరుగా వరంగల్ సంరక్ష హాస్పిటల్ చికిత్స పొందుతున్న పలువురు బాధితులను ఈరోజు వెళ్లి పరామర్శించారు. ఇటీవల గుండెపోటుతో చికిత్స పొందుతున్న మాజీ మార్కెట్ డైరెక్టర్ సంగరబోయిన చందర్‌ని ఈరోజు వెళ్లి మంత్రి కొండా సురేఖ పరామర్శించారు. అనంతరం హాస్పిటల్ వైద్యులతో మాట్లాడి చికిత్స గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. బాధితులకు చికిత్స విషయంలో స్పెషల్ కేర్ తీసుకోవాలని వైద్యులకు మంత్రి సురేఖ సూచించడం జరిగింది.

# చేనేతకు కొత్త ఫ్యాషన్

● లేటెస్ట్ డిజైన్లపై కార్మికులకు ట్రైనింగ్ ● చేనేతలో కొత్త డిజైన్లు సృష్టించాలని ప్రభుత్వం నిర్ణయం ● ఫ్యాషన్, మార్కెట్ ట్రెండ్‌లపై 35 సమూహాల్లో కార్మికులకు ట్రైనింగ్ ● ఉత్పత్తికి ప్రభుత్వ సహకారం, కొనుగోళ్లు - టెస్కో దుకాణాలకు సరఫరా



హైదరాబాద్ : నేత వస్త్రాలు కొత్త సొబగులు అద్దుకుంటున్నాయి. మారుతున్న అభిరుచులకు అనుగుణంగా ఆకట్టుకునే డిజైన్లతో తయారుచేస్తున్నారు. ఇందుకు నేత కార్మికులకు చేనేత శాఖ సహకారం అందిస్తోంది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 35 చేనేత సమూహాలలో ఆధునిక డిజైన్లపై కార్మికులకు అవగాహన, ట్రైనింగ్ తరగతులు నిర్వహిస్తోంది. ఇప్పటి వరకు తెలంగాణలోని కార్మికులు మగ్గాలపై సంప్రదాయ చీరలు, బెడ్‌షీట్లు, తివాచీలు, రుమాళ్లు, దుప్పట్లు, ఇతర రకాల ఉత్పత్తులు తయారు చేస్తున్నారు. వీటిని చేనేత సహకార సంఘానికి (టెస్కోకు) అమ్ముతున్నారు. మరోవైపు సంతల్లో, వస్త్రదుకాణాలకు ఈ దుస్తులను విక్రయిస్తున్నారు. సంప్రదాయ రకాలుగా గుర్తింపు ఉన్నా కొనుగోళ్లు సరిగా లేక తగిన నగదు రావడం లేదు. ఈ నేపథ్యంలో కార్మికుల స్థితిగతులపై గత ఏడాది ఆగస్టులో చేనేత, జౌళిశాఖ అధ్యయనం చేయించింది. ఈ సందర్భంగా మహిళలు నూతన డిజైన్లు, ఆకట్టుకునే రంగులు కావాలని అడుగుతున్నారు. ఆధునికత ఉట్టిపడేలా ఉండాలని యువత చెప్పింది. దీంతో చేనేత శాఖ జాతీయ చేనేత అభివృద్ధి కార్యక్రమం కింద తెలంగాణ రాష్ట్రంలో 35 నూతన సమూహాలను ఏర్పాటు చేసింది. వీటి ద్వారా ఆధునిక ఫ్యాషన్, మార్కెట్ ట్రెండ్ను అందిపుచ్చుకుంటూ డిజైన్లను మార్చి చీరలతో పాటు బెడ్‌షీట్లు, డ్రెస్‌మెటీరియల్, లుంగీలు, తివాచీలు, రుమాళ్లు, కర్టెన్లు, టేబుల్ క్లాత్‌ల తయారీకి పూనుకుంది.

టెస్కో దుకాణాలకు సరఫరా : తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు అయిన చేనేత సమూహాలలో ఆధునిక డిజైన్లపై చేనేత సంఘాల్లోని కార్మికులకు అవగాహన, నైపుణ్య అభివృద్ధి ట్రైనింగ్ క్లాస్లను గత ఏడాది అక్టోబరులో మొదలుపెట్టింది. అధునాతన మగ్గాలను ఆయా సమూహాల్లో ఏర్పాటు చేసింది. ఏ వయసు వారు ఎలాంటి వస్త్రాలు ఇష్టపడుతున్నారో వారికి నిపుణులు, డిజైనర్లు, జాతీయ చేనేత సాంకేతిక సంస్థ (ఐఐహెచ్‌టీ), పాలిటెక్నిక్ డిప్లొమా హోల్డర్ల ద్వారా వివరణ ఇస్తోంది. డిజైన్ అభివృద్ధికి కంప్యూటర్ ఎయిడెడ్ డిజైనింగ్‌ని వినియోగిస్తున్నారు. ట్రైనింగ్కు ప్రతి సమూహంలో రూ.30,000 వరకు వెచ్చిస్తోంది. దుస్తుల తయారీకి అవసరం అయిన నూలు, పట్టు, రంగులు, రసాయనాలను పంపిణీ చేస్తోంది. వీటి సహాయంతో కార్మికులు చీరలకు ఆధునిక హంగులు అద్దుతున్నారు. పోచంపల్లి, దుబ్బాక, గద్వాల, చేర్యాల, సిద్దిపేట, భువనగిరి, వరంగల్, సిరిసిల్ల, శాయంపేట తదితర చోట్ల కార్మికులు కొత్త డిజైన్లతో వస్త్రాలను తయారు చేస్తున్నారు. వీటిని వివిధ ఎగ్జిబిషన్లలో ప్రదర్శిస్తున్నారు. కొన్ని సమూహాల నుంచి టెస్కో దుకాణాలకు సరఫరా చేస్తున్నారు. వాటిల్లో అమ్మకాలు ప్రారంభమయ్యాయి.

సంఘాలను చైతన్యపరుస్తున్నాం : చేనేత కార్మికుల ఆదాయాన్ని పెంచి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి, ఈ రంగాన్ని స్థిరంగా నిలబెట్టడానికి వైవిధ్యం చాలా అవసరమని నేత, జౌళిశాఖ ముఖ్యకార్యదర్శి శైలజా రామయ్యర్ అన్నారు. ఈ విషయంలో సంఘాలను చైతన్యపరుస్తున్నామని తెలిపారు. సంప్రదాయ రకాలను నూతనంగా తీర్చిదిద్దడం ద్వారా వాటి పరిరక్షణతో పాటు వాడకం, ఆదరణ పెరుగుతోందని, పీతాంబరం వంటి రకాలకు చక్కని ఆదరణ లభిస్తోందని పేర్కొన్నారు. “చేనేత కార్మికుల ఆదాయాన్ని పెంచి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి, ఈ రంగాన్ని స్థిరంగా నిలబెట్టడానికి వైవిధ్యం చాలా అవసరం. ఈ విషయంలో సంఘాలను చైతన్యపరుస్తున్నాం. సంప్రదాయ రకాలను నూతనంగా తీర్చిదిద్దడం ద్వారా వాటి పరిరక్షణతో పాటు వాడకం, ఆదరణ పెరుగుతోందని, పీతాంబరం వంటి రకాలకు చక్కని ఆదరణ లభిస్తోంది.” చేనేత, జౌళిశాఖ ముఖ్యకార్యదర్శి,- శైలజా రామయ్యర్, అన్నారు.

కార్మికులకు మేలు చేస్తుంది : వృత్తినే నమ్ముకొని జీవిస్తున్న చేనేత కార్మికుల్లో క్రమేపీ మార్పు వస్తోందని కొత్తవాడ చేనేత సహకార సంఘం అధ్యక్షుడు ఎలుగం భద్రయ్య అన్నారు. నూతన పంథలో వెళ్లడం ద్వారా వృత్తిని రక్షించడంతోపాటు జీవనోపాధి మెరుగవుతుందని నమ్ముతున్నామని తెలిపారు.



# కొత్తకాంతులు వెదజల్లే .. సంక్రాంతి





ఇంటిల్లిపాదిని ఆనందడోలికల్లో
ఊయలలూగించేదే
తెలుగు వారి పండుగ

ఆహ్లాద భరిత వాతావరణంలో
కేరింతలు కొడుతున్న
తెలుగు ముంగిళ్లు

**పట్నం ప్రజలు పల్లెబాట పట్టారు. బడులకు ఓ వారం రోజుల పాటు తాళాలేశారు. పిల్లలు అమ్మతో కలిసి అమ్మమ్మ.. నాయినమ్మ ఊళ్లకు వెళ్లిపోవటంతో పట్టణాలన్ని దాదాపుగా బోసి పోయాయి. పల్లెలన్ని ఆప్యాయతల ఆలింగనాలతో కేరింతలు కొడుతున్నాయి. ఇప్పుడిదంతా ఎందుకనుకుంటారా.. అదేనండి సంక్రాంతి సందడి మొదలైంది. తెలుగు ప్రజలు ఘనంగా జరుపుకొనే పండుగల్లో సంక్రాంతి ఒకటి. ఈ పండుగ హిందువులకు చాలా ముఖ్యమైనది.తెలుగు రాష్ట్రాలతో పాటు ప్రపంచ వ్యాప్తంగా జరుపుకొనే సంక్రాంతి రాక తో ప్రతిగడప ముస్తాబైంది. బంధుమిత్రులకు తోరణాలు స్వాగతం పలుకుతున్నాయి. ఈ సంక్రాంతి వేడుకల గురించి మనమోసారి పరికిస్తే...**

**(టి.వి. రమణమూర్తి, 9441567516)**

ప్రతి ఇంటి ముంగిట్లో రంగు రంగుల రంగవల్లికలు.. భోగి మంటలు, కొత్త బట్టలు, పిండి వంటలు, గాలిపటాలు ఎగరేస్తూ సందడి చేసే పిల్లలు, బొమ్మల కొలువులు, హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల విన్యాసాలు, కోడిపందేలు.. ఇలా సంక్రాంతి అంటేనే ఓ సంబరం.. ఓ ఎమోషన్. అంగరంగ వైభవంగా చేసుకునే సంక్రాంతి పండుగ 2026 తేదీలు, విశిష్టత తెలుసుకుందాం.. ప్రతియేటా జనవరి నెల సంక్రాంతి పండుగ సమయంలో ఉత్తరాయణం మొదలవుతుంది. దీన్నే ఉత్తరాయణం పుణ్యకాలంగా పిలుస్తాం. ఈ సమయంలోనే పంటలూ చేతికొస్తాయి. అందుకే సంక్రాంతి పండుగకి ఒక వైపు సూర్యారాధన చేస్తూనే మరోవైపు ఆహారం ఇచ్చే నేలతల్లినీ అందమైన రంగవల్లికలతో, పుష్పాలతో పూజిస్తాం. ఈ సంక్రాంతి పండుగ భోగి పండుగతో మొదలై కనుమ పండుగతో ముగుస్తుంది

.



**అసలు సంక్రాంతి అంటే...**

సంక్రాంతి" లేదా "సంక్రమణం" అంటే చేరుట అని అర్థం. జయసింహ కల్పద్రుమం అనే గ్రంథంలో "సంక్రాంతి"ని ఇలా నిర్వచించారు .. తత్ర మేషాదిషు ద్వాదశ రాశి క్రమణేషు సంచరతః సూర్యస్య పూర్వస్మాద్రాశే ఉత్తరః రాశౌ సంక్రమణ ప్రవేశః సంక్రాంతిః - మేషంతో మొదలైన 12 రాశులలో సంచరించే సూర్యుడు ముందున్న రాశి నుండి తరువాతి రాశిలోనికి ప్రవేశించడమే సంక్రాంతి.అబశ్రీశ్రీ సూర్యుని చలనంలో (రథయాత్రలో) ఘట్టాలు నాలుగు. అవి మేష, తుల, కటక, మకర సంక్రమణాలు. వీటిలో మకర సంక్రమణాన్ని "సంక్రాంతి పండుగ"గా వ్యవహరిస్తారు.

ప్రతి ఏటా వచ్చినట్లుగానే ఈ ఏడాది(2026) కూడా జనవరి నెలలోనే వచ్చింది ఈ గాలిపటాల పండుగ. సకల జీవరాశులకు ప్రత్యక్ష దర్శనమిచ్చే సూర్య భగవానుడు 14 న మధ్యాహ్నం 3.43 గంటలకు మకర రాశిలోని ప్రవేశించాడు. ఆ నేపథ్యంలోనే భారత్‌లో జనవరి 15న మకర సంక్రాంతిని జరుపుకునే వేళైందన్నది పండితుల వాచ.

ఉ

**ఉత్తరాయణం మొదలు**

మార్గశిరం పూర్తి కాగానే ఉత్తరాయణం మొదలవుతుంది. ఉత్తరాయణ పుణ్యకాలమైన సంక్రాంతి రోజున చేయు ఏ దానమైన శ్రేష్టమైనదని ప్రతీతి. ధాన్యం, ఫలాలు, విసనకర్ర, వస్త్రం, కాయగూరలు, దుంపలు, నువ్వులు, చెరకు మొదలయినవి దానం చేస్తారు. ఇవి కాక ఈ కాలమందు చేయు గోదానం వలన స్వర్గవాసం కలుగునని ప్రజలు విశ్వసిస్తారు. సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే కాలమే మకర సంక్రమణము. మకర సంక్రమణము నుండి ఉత్తరాయణ పుణ్యకాలము ప్రారంభము అవుతుంది. ఆ తరువాత కుంభ, మీన, మేష, వృషభ, మిథున రాశులలో కొనసాగినంత కాలము ఉత్తరాయణము. శారీరక పరిశ్రమకు, పూజలకు, సాధనలకు, కృషికి అనువైన, ఆవశ్యకత ఉన్న కాలము ఉత్తరాయనము. కర్కాటక రాశిలోకి సూర్యుడు ప్రవేశించిన దగ్గరినుండి మొదలై, ఆ తరువాత సింహ, కన్య, తుల, వృశ్చిక, ధనూరాశులలో కొనసాగినంత కాలము దక్షిణాయ- ణము. మానసికమైన అర్చనకు, ధ్యానానికీ, యోగానికీ, దీక్షలకు, బ్రహ్మచర్యానికి, నియమ నిష్టలకు అనువైన, ఆవశ్యకత న్న కాలము దక్షిణాయణము.

ఉ



పన్నెండు నెలల సంవత్సర కాలములో ఆరు నెలల దక్షిణాయణము దేవతలకు ఒక రాత్రి, ఆరు నెలల ఉత్తరాయణము దేవతలకు ఒక పగలు. కనుక దేవతలు మేలుకునే కాలము ఉత్తరాయణ పుణ్య కాలము. కనుకనే ఉత్తరాయనము వరకూ ఎదురు చూసి ఉత్తరాయణము ప్రవేశించిన తర్వాత తనువును చాలించాడు మహానుభావుడైన భీష్ముడు. అందువల్ల సంక్రాంతికి అంత ప్రత్యేకత చేకూరింది. భోగభాగ్యాల తో,సిరి సంపదలను కురిపిస్తూ... కొత్తకాంతులను విరజిమ్ముతూ... కొత్త ధాన్యాలతో ... సంక్రాంతి లక్ష్మి ప్రవేశిస్తుందని కవులు వర్ణిస్తారు. పిల్లలూ... పెద్దలూ.. ఇంటిల్లిపాదీ ఎంతో శోభాయమానంగా జరుపుకుంటారు. ఈ పండుగను మూడు రోజులు జరుపుకోవడం ఆనవాయితీ.

**ఆంగ్ల ఏడాదిలో తొలి పండుగ సంక్రాంతే**

ప్రతీ ఏడాది పండుగలు సంక్రాంతితో మొదలవుతాయి. అందుకే సంక్రాంతిని సంవత్సరంలో తొలి పండుగగా చెబుతారు. ఏడాది మొత్తం కష్టపడి పండించిన పంటలు ఇళ్లకు చేరే సమయం కావడం వల్ల ఇంటిల్లిపాది ఆనందడోలికల్లో ఊయలలూగుతుంటారు. గంగిరెద్దుల ఆటలతో, హరిదాసుల సంకీర్తనలతో, అమ్మాయిల గొబ్బి పాటలతో, కొత్త అల్లుళ్ళ సందళ్ళతో ఊరంతా సందడిగా మారే రోజు సంక్రాంతి.. రైతుల పండుగ... జానపదుల పండుగ.. శ్రమ జీవుల పండుగ... జంతువులలో సైతం దివ్యత్వాన్ని ప్రతిబింబించే పండుగ.. దక్షిణాదిన శుభకార్యాలన్నీ సంక్రాంతి తరువాతనే ఆరంభిస్తారు. సంక్రాంతికి నెల రోజుల ముందే సూర్యుడు ధనస్సు రాశిలోకి ప్రవేశిస్తాడు. అప్పటి నుంచి పండుగ నెల ప్రారంభమవుతుంది.

**ముగ్గులే స్వాగత తోరణాలు**

రంగు రంగు ముగ్గులతో ధనుర్మాసానికి స్వాగతం పలుకుతారు ఆడపడుచులు. నెల రోజులపాటు ఇంటి లోగిళ్లు ముగ్గులతో కళకళలాడుతాయి. మన పెద్దవాళ్లు ఎన్నో ఆరోగ్య సూత్రాలతో తరతరాల నుంచీ ఈ ఆచారాలను పాటిస్తున్నారు. శీతాకాలంలో చలి ప్రభావానికి కండరాలు పట్టేసే అవకాశం ఉంది. తెల్లవారు జామునే లేచి ముగ్గులు వేస్తే బద్ధకం పోతుంది. వాటికోసం కోసం నడుము వంచడం. అటూఇటూ కదలడం వల్ల కండరాలకు కూడా మంచి వ్యాయామం దొరుకుతుందనేది పూర్వీకుల ఆలోచన.

**మకర సంక్రాంతితో .. క్రాంతి**

క్రాంతి' అంటే వెలుగు... సం... అంటే చేరుకో వడం... సంక్రాంతి పండుగ అంటే వెలుగును ఆహ్వానించడం అని అర్థం . సూర్యుడు ధనుస్సు రాశి నుంచి మకరరాశిలోకి ప్రవేశించిన రోజు మకర సంక్రాంతి. ఈ రోజును పవిత్ర పుణ్య దినంగా బావిస్తారు. ఇలాంటి పుణ్య ఘడియలు ఆషాడశుద్ధ ఏకాదశి వరకు ఉంటాయి. సంక్రాంతి రోజున కొత్త కుండలో పాలు పొంగించి, కొత్త బియ్యం, కొత్త బెల్లంతో పొంగలి వండుతారు. ఇదే రోజు హరిహరసుతు తనయుడు.. కేరళలో వేంచేసిన.. ధర్మశాస్తుడు.. అయ్యప్పస్వామి జ్యోతి రూపంలో భక్తులకు దర్శనమిస్తాడని పురాణాల ద్వారా తెలుస్తుంది. మకరరాశికి అధిపతి శని. అందుకే మకర సంక్రాంతి రోజున శనికి ప్రీతికరమైన నల్ల నువ్వులు బెల్లంతో చేసిన లడ్డూలు గుమ్మడికాయలు దానం చేస్తారు. ఇలా లచేస్తే ఆరోగ్యం. సిరిసంపదలు వృద్ధి చెందుతాయని విశ్వాసం. ఈ రోజున ఏ దైవాన్ని పూజించినా, యజ్ఞం చేసినా విశేష ఫలితం ఉంటుందంటారు. ఈ రోజున పితృదేవ తల ప్రీతి కోసం తర్పణాలు వదులుతారు. అంతేకాదు సంక్రాంతి రోజున మరణిస్తే స్వర్గప్రాప్తి కలుగుతుందని విశ్వసిస్తారు.



**పల్లెపల్లెనా..**
**సంక్రాంతి**
**సంబరాలు**

సంక్రాంతికి తెలుగు లోగిళు ్ళ సంబరాల్లో మునిగి తేలుతూ ఉంటాయి. మకర సంక్రాంతిని తెలుగు వాళ్లు సంక్రాంతి అని, తమిళనాడు లో 'పొంగల్ల అని, బెంగాల్ లో తిల ప్రా "సంక్రాంతి అని, పంజాబ్ లో 'లోహిడి' అని, మహారాష్ట్రలో 'సిటీ' సంక్రాతి అని వివిధ ప్రాంతాలలో వివిధ పేర్లతో పిలుస్తారు. కొన్ని ప్రాంతాలలో ఎడ్ల పందేలు జరుపుతారు. మరికొన్ని ప్రాంతాలలో సంక్రాంతి రోజున పితృదేవతల పేరిట వస్త్రదానం చేస్తారు. ఇలా దేశవ్యాప్తంగా తెలుగు వారు ఉన్న ప్రతీ చోటా సంక్రాంతి సంబరాలు అంబరాన్ని తాకుతునే ఉంటాయి.

## మకర సంక్రాంతి రోజున తప్పక చేయవలసినవి

మకర సంక్రాంతి రోజున ఇతర వ్యక్తులతో చెడుగా ప్రవర్తించడం ... ఇతరులతో అనుచితంగా ప్రవర్తించడం మానుకోవాలి.
సంక్రాంతి పండుగ రోజున సూర్య భగవానుని పూజించాలి. గంగా నదిలో స్నానం చేసి దోసిళ్లతో నీటిని సూర్య భగవానుడికి సమర్పించాలి.
గంగా నది అందుబాటులో లేకపోతే.. దగ్గరలోని నది కాని.. లేదా ఇంట్లో ఉండే మోటారు దగ్గర స్నానం చేయాలి.
ఒకవేళ మీరు గంగా నదిలో కాకుండా మరేదైనా నదిలో స్నానం చేస్తుంటే..ఆ నది ఆశీర్వాదం కోసం ప్రార్థించండి.
కుల దేవతలకు పూజ చేసి వారి ఆశీర్వాదం కోసం ప్రార్థించాలి
మకరసంక్రాంతి రోజున శివుడు, విష్ణువు, లక్ష్మీ దేవిని కూడా పూజించాలి.
దేవతలకు నువ్వులు, బెల్లం, పెరుగు, తాజా బియ్యంతో ( కొత్త బియ్యం) చేసిన పాయసం చేసి దేవుడికి నివేదించి.. ప్రసాదంగా తీసుకోవాలి.
మకర సంక్రాంతి రోజున కొత్త చీపురును కొని ఇంటికి తెచ్చుకోండి. అలా చేస్తే లక్ష్మీదేవిని ఆహ్వానించినేట్లనని పండితులు చెబుతున్నారు.
నువ్వులు, బెల్లం లడ్డూలను తయారు చేయడం, దేవతలకు సమర్పించడం ఈ పండుగ సందర్భంగా పాటించే ముఖ్యమైన ఆచారాలలో ఒకటి.
పెద్దలు, పూర్వీకుల నుంచి ఆశీర్వాదం పొందండి. పూర్వీకులకు ఈ రోజున నమస్కరించాలి. అలాగే బ్రాహ్మణులకు స్వయం పాకం.. బట్టలు.. దక్షిణ తాంబూలం ఇచ్చి వారి ఆశీర్వాదం తీసుకోంది. పితృదోషాలు తొలగుతాయని పండితులు చెబుతున్నారు.
పేదలకు అవసరమైన వస్తువులను..ధన సహాయం చేయండి.
దగ్గరలోని దేవాలయాలను సందర్శించి.. పూజారి ఆశీర్వాదం తీసుకోండి.
వ్యవసాయ భూములను ఉత్పాదకంసాగు భూమిగా ఉంచడంలో సహాయపడినందుకు నదులు, నీటి వనరులు, సూర్యుడు, ప్రకృతి పట్ల కృతజ్ఞతలు తెలిపేందుకు పూజలు చేయాలి.
మకర సంక్రాంతి రోజున చేయకూడనివి
మకర సంక్రాంతి రోజున పవిత్ర నదులలో స్నానం చేస్తారని నమ్ముతారు. ఈ రోజు స్నానం చేసిన తర్వాత మాత్రమే ఆహారం తీసుకోవాలి. సాయంత్రం, రాత్రి వేళల్లో తినకూడదు
చెట్లు, మొక్కలను నరకకూడదు. ఎందుకంటే మకర సంక్రాంతి పండుగ ముఖ్య ఉద్దేశం ప్రకృతిని ప్రార్థించి, గౌరవించడం..
మాంసాహారం, మద్యం, పొగాకు, గుట్కా వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి.
వెల్లుల్లి, ఉల్లిపాయలు వంటి ఆహారాలు తినకూడదు.
ఈ రోజున ఎవరైనా సన్యాసి మీ ఇంటికి వస్తే, అతన్ని ఖాళీ చేతులతో వెళ్లనివ్వవద్దు. వారికి ఏదో ఒకటి దానం చేస్తే మీకు మంచి జరుగుతుంది
సంక్రాంతి పండుగ రోజున ఇతరులతో చెడుగా, అనుచితంగా ప్రవర్తించకూడదు.

## కనుమ .. కర్షకుల పండుగ

సంక్రాంతి తరువాత రోజును కనుము పండుగగా జరుపుతారు. ఇది కర్షకుల పండుగ . ఈ రోజు పాడిపంటలను, పశుసంపదలను లక్ష్మీస్వరూపంగా పూజిస్తారు. ఈ పండుగ రోజున ఆడపడుచులు పసుపుకుంకుమలు ఇచ్చి పుచ్చుకుంటారు. సంవత్సరమంతా రైతులకు చేదోడువాదోడుగా ఉండే పశువులను కృతజ్ఞతాపూర్వకంగా ఈ రోజున అలంకరించి పూజిస్తారు. పశువుల కొమ్ములకు రంగులు వేసి అలంకరిస్తారు. గంగిరెద్దుల వాళ్లు ఇల్లిల్లూ తిరుగుతూ ఎద్దుల అందరికి ఆశీర్వాదాలు ఇస్తూ ఆడి పాడి అలరిస్తారు. సంక్రాంతికి వారు సంపాదించేది. సంవత్సరమంతా వస్తుందని చెబుతారు. కొన్ని ప్రాంతాలలో ప్రభలను ఊరేగిస్తారు. కలియుగ వైకుంఠం తిరుపతిలో శ్రీవాది పార్వేటి ఉత్సవం కనుమ రోజు ఎంతో కన్నుల పండుగగా జరుగుతుంది.

## ముక్కనుమ .. ఆధ్యాత్మిక లోగిలి



పండుగను మూడు రోజులు జరిపి నాలుగో రోజు ఆనందాల నుంచి ఆధ్యాత్మికంలోకి వస్తారు. చాలా ఊళ్లలో గ్రామ దేవతలకు నైవేద్యాలు పెట్టి సంబరాలు జరుపుతారు. రంగు రంగు ముగ్గులకు స్వస్తి పలికి రథం ముగ్గులను ఇళ్లముందు వేసి పండుగను వీడ్కోలు పలుకుతారు. చెన్నై లో దీనిని తిరుగుడు పండగ అంటారు. ఈ రోజు ఎవరూ ఇంట్లో ఉండరు. పగలంతా బయట తిరిగి, రాత్రి సమయానికి ఇల్లు చేరుతారు. ఈ ఆచారం తెలుగునాట కొన్ని ఊర్లలో మాత్రమే కనబడుతుంది.

# రాహుల్ సెంచరీ చేసినా
# భారత్ ఓటమి




జనవరి 14 బుధవారం రాజ్కోట్లోని నిరంజన్ షా స్టేడియంలో జరిగిన సిరీస్లోని రెండవ వన్డేలో న్యూజిలాండ్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. టాస్ గెలిచిన తర్వాత ఆతిథ్య జట్టు ముందుగా బ్యాటింగ్ ఎంచుకునేదని భారత కెప్టెన్ శుభ్మన్ గిల్ అన్నారు. రెండు జట్ల ప్లేయింగ్ ఎలెవన్లో ఒక మార్పు ఉంది.మ్యాచ్ అప్డేట్లు ఇక్కడ నుండి ప్రారంభమవుతాయి కెఎల్ రాహుల్ వీరత్వానికి ధన్యవాదాలు, భారతదేశం మంచి స్కోరును నమోదు చేయగలిగింది. కుడిచేతి వాటం బ్యాట్స్మన్ 92 బంతుల్లో 11 బౌండరీలు మరియు ఒక సిక్సర్తో 112 పరుగులు చేయగలిగాడు. భారతదేశం 191/5 వద్ద కష్టాల్లో ఉంది, కానీ అతని ఆట 284/7 స్కోరును సాధించడంలో సహాయపడింది. శుభ్మన్ గిల్ కూడా 53 బంతుల్లో 56 పరుగులతో కీలక పాత్ర పోషించాడు. క్రిస్టియన్ క్లార్క్ మూడు వికెట్లతో బౌలింగ్ ఎంచుకున్నాడు.భారత బ్యాట్స్మెన్ షాట్లను సులభంగా టైం చేయడంలో ఇబ్బంది పడుతుండటంతో ఉపరితలం మందకొడిగా కనిపించింది. ఇది బంతిని కొంచెం పట్టుకుంది, మరియు అది భారత స్పిన్నర్లను ఆటలోకి తీసుకురావచ్చు. జట్టు మార్పులు భారతదేశం తరపున, సిరీస్ నుండి తొలగించబడిన వాషింగ్టన్ సుందర్ స్థానంలో నితీష్ కుమార్ రెడ్డి ప్లేయింగ్ ఇ×లో ఉన్నారు. సిరీస్ ప్రారంభ సమయంలో సుందర్ ఎదుర్కొన్న సైడ్ స్ట్రెయిన్ కారణంగా అతను అవుట్ అయ్యాడు. సందర్శకుల తరపున, జేడెన్ లెన్నాక్స్కు జట్టు తన వన్డే అరంగేట్రం అప్పగించింది మరియు అతను ఆదిత్య అశోక్ స్థానంలో లైనప్లో ఉంటాడు.ప్లేయింగ్ ఇ× భారతదేశం: రోహిత్ శర్మ, శుభ్మాన్ గిల్(కెప్టెన్), విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, కెఎల్ రాహుల్(కెప్టెన్), రవీంద్ర జడేజా, నితీష్ కుమార్ రెడ్డి, హర్షిత్ రాణా, కుల్దీప్ యాదవ్, మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ.న్యూజిలాండ్: డెవాన్ కాన్వే, హెన్రీ నికోల్స్, విల్ యంగ్, డారిల్ మిచెల్, గ్లెన్ ఫిలిప్స్, మిచెల్ హే(కెప్టెన్), మైఖేల్ బ్రేస్వెల్(కెప్టెన్), జకారీ ఫౌల్క్స్, జేడెన్ లెన్నాక్స్, క్రిస్టియన్ క్లార్క్, కైల్ జామిసన్. కుడిచేతి వాటం బ్యాట్స్మన్ 92 బంతుల్లో 11 బౌండరీలు మరియు ఒక సిక్సర్తో 112 పరుగులు చేయగలిగాడు. భారతదేశం 191/5 వద్ద కష్టాల్లో ఉంది, కానీ అతని ఆట 284/7 స్కోరును సాధించడంలో సహాయపడింది. శుభ్మన్ గిల్ కూడా 53 బంతుల్లో 56 పరుగులతో కీలక పాత్ర పోషించాడు. క్రిస్టియన్ క్లార్క్ మూడు వికెట్లతో బౌలింగ్ ఎంచుకున్నాడు.భారత బ్యాట్స్మెన్ షాట్లను సులభంగా టైం చేయడంలో ఇబ్బంది పడుతుండటంతో ఉపరితలం మందకొడిగా కనిపించింది.మ్యాచ్ అప్డేట్లు ఇక్కడ నుండి ప్రారంభమవుతాయి కెఎల్ రాహుల్ వీరత్వానికి ధన్యవాదాలు, భారతదేశం మంచి స్కోరును నమోదు చేయగలిగింది. కుడిచేతి వాటం బ్యాట్స్మన్ 92 బంతుల్లో 11 బౌండరీలు మరియు ఒక సిక్సర్తో 112 పరుగులు చేయగలిగాడు. ఇది బంతిని కొంచెం పట్టుకుంది, మరియు అది భారత స్పిన్నర్లను ఆటలోకి తీసుకురావచ్చు. ఈ దశలో క్రీజులోకి వచ్చిన కేఎల్ రాహుల్, ఇన్నింగ్స్ను చక్కదిద్దే బాధ్యతను భుజాలపై వేసుకున్నాడు. తొలుత రవీంద్ర జడేజా (27)తో, ఆ తర్వాత నితీశ్ కుమార్ రెడ్డి (20)తో కలిసి కీలక భాగస్వామ్యాలు నెలకొల్పాడు. కేవలం 92 బంతుల్లో 11 ఫోర్లు, ఒక సిక్సర్తో 112 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. రాహుల్ ఒంటరి పోరాటం వల్లే భారత్ ఈ పోరాడగలిగే స్కోరును సాధించగలిగింది.



# గ్రీజ్మాన్ గోల్ అట్లెటికో విజయం




గ్రీజ్మాన్ గోల్ అట్లెటికో విజయంఆంటోయిన్ గ్రీజ్మాన్ చక్కటి ఫ్రీ-కిక్ షాట్తో గోల్ చేయడంతో అట్లెటికో మాడ్రిడ్ జట్టుకు సెకండ్ డివిజన్ క్లబ్ డిపోర్టివో లా కొరునాపై 1-0 తేడాతో విజయం సాధించి, మంగళవారం జరిగిన కోపా డెల్ రే టోర్నమెంట్లో క్వార్టర్ ఫైనల్స్లో చోటు దక్కించుకుంది. గ్రీజ్మాన్ 61వ నిమిషంలో డెడ్లాక్ను బద్దలు కొట్టాడు, ఎడమ పాదం కర్లింగ్ స్ట్రైక్తో కుడి ఎగువ మూలను కనుగొన్నాడు. "గోల్ కీపర్ వైపుకు లేదా అతనిపైకి ఎక్కడ కొట్టాలో నాకు తెలియదు మరియు నేను దానిని గోడపై ఉంచడానికి ప్రయత్నించాను." 34 ఏళ్ల గ్రీజ్మాన్కు గత ఆరు మ్యాచ్లలో ఇది ఐదవ గోల్. "గ్రీజ్మాన్ గేమ్-ఛేంజరు అని అట్లెటికో కోచ్ డియెగో సిమియోన్ అన్నారు. "పోటీ పడాలని మరియు జట్టుకు సహాయం చేయాలనే కోరిక అతనికి ఇప్పటికీ ఉంది." ఫలితం అట్లెటికో కోసం రెండు ఆటల స్కిడ్ను ముగించింది. సౌదీ అరేబియాలో జరిగిన స్పానిష్ సూపర్ కప్ సెమీఫైనల్లో రియల్ మాడ్రిడ్ చేతిలో 2-1 తేడాతో ఓడిపోవడం మరియు స్పానిష్ లీగ్లో రియల్ సోసిడాడ్తో 1-1 తేడాతో డ్రాగా ముగిసిన తర్వాత సిమియోన్ జట్టు జట్టు బరిలోకి దిగుతోంది.స్పానిష్ లీగ్ సీజన్లో అట్లెటికో నాల్గవ స్థానంలో ఉంది, ఆ జట్టు ఆధిక్యంలో ఉన్న బార్సిలోనా కంటే 11 పాయింట్లు వెనుకబడి ఉంది.గ్రీజ్మాన్తో ఢీకొన్న తర్వాత డెపోర్టివో గోల్ కీపర్ జర్మన్ పర్రెనో నోటికి గాయం కావడంతో 70వ నిమిషం సమీపంలో మ్యాచ్ కొన్ని నిమిషాలు ఆగిపోయింది. జట్టు వైద్యులు మైదానంలో తన పెదవులకు కుట్లు వేసిన తర్వాత గోల్ కీపర్ ఆటను ఆపేశాడు.ఫస్ట్-డివిజన్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్లో, రియల్ సోసిడాడ్ ఒసాసునాను 2-2 తేడాతో డ్రాగా ముగించిన తర్వాత పెనాల్టీ షూటౌట్లో 4-3 తేడాతో ఓడించింది.ఒసాసునా రెండు గోల్స్ ఆధిక్యంలో నిలిచింది - నాల్గవ నిమిషంలో జాన్ మొన్కయోలా గోల్ చేయగా, 17వ నిమిషంలో మైకెల్ ఒయార్జాబల్ చేసిన ఓన్-గోల్ తో రెండవ గోల్ వచ్చింది - కానీ ఆతిథ్య జట్టు 75వ నిమిషంలో బెనాట్ టురియంటెస్ గోల్ చేయడంతో మరియు ఆట ముగిసే సమయానికి రెండు నిమిషాల ముందు ఇగోర్ జుబెల్డియా అదనపు సమయం ఇవ్వడంతో జట్టు పుంజుకుంది.అదనపు సమయంలో ఓయార్జాబల్ పెనాల్టీ కిక్ మిస్ అయింది.ఐటర్ పరేడెస్ కు రెడ్ కార్డ్ రావడంతో 56వ స్థానం నుంచి 10 మందితో ఆడిన అథ్లెటిక్ బిల్బావో, సెకండ్ డివిజన్ జట్టు కల్చరల్ లియోనెసాను 4-3 తేడాతో ఓడించింది, అదనపు సమయం మొదటి అర్ధభాగంలో ఉనాయ్ గోమెజ్ పెనాల్టీ కిక్ ను గోల్ గా మార్చడం ద్వారా విజేతగా నిలిచింది.ఉత్కంఠభరితంగా సాగిన ఈ ఆటలో జట్లు 3-3తో డ్రాగా ముగిశాయి, ఇందులో ప్రతి జట్టు మూడుసార్లు గోల్ చేసింది. ఆతిథ్య జట్టు మూడుసార్లు ఆధిక్యంలో ఉంది, కానీ ప్రతిసారీ అథ్లెటిక్ జట్టు సమం చేయడానికి అనుమతించింది.

# ఆస్ట్రేలియన్ ఓపెన్ షెడ్యూల్



2026 ఆస్ట్రేలియన్ ఓపెన్ కోసం సిద్ధంగా ఉండండి, ఈ సీజన్లోని మొదటి గ్రాండ్స్లామ్ టెన్నిస్ టోర్నమెంట్ను టీవీలో ఎలా చూడాలో, డిఫెండింగ్ ఛాంపియన్లు ఎవరు, షెడ్యూల్ ఏమిటి మరియు మరిన్నింటి గురించి మీరు తెలుసుకోవలసిన ప్రతిదాన్ని మీకు తెలియజేసే గైడ్తో: సింగిల్స్ ఆట ఆదివారం స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 11 గంటలకు (శనివారం జూు సాయంత్రం 7 గంటలకు) మైదానంలో ప్రారంభమవుతుంది, రాడ్ లావర్ అరీనాలో మొదటి మ్యాచ్ ఉదయం 11:30 గంటలకు (శనివారం జూు సాయంత్రం 7:30 గంటలకు) ప్రారంభం కానుంది. ఖూలో: జూూచీ మరియు టెన్నిస్ ఛానల్ మరియు ఇతర దేశాలు ఇక్కడ జాబితా చేయబడ్డాయి యునైటెడ్ స్టేట్స్కు చెందిన మాడిసన్ కీస్ మరియు ఇటలీకి చెందిన జానిక్ సిన్నర్ 2025 సింగిల్స్ ట్రోఫీలను గెలుచుకున్నారు. కీస్ తన మొదటి గ్రాండ్స్లామ్ ట్రోఫీ కోసం నంబర్ 1-ర్యాంక్ అరినా సబలెంకాను 6-3, 2-6, 7-5తో ఓడించింది. మెల్బోర్న్ పార్క్లో సిన్నర్ అలెగ్జాండర్ జ్వెరెవ్ను 6-3, 7-6 (4), 6-3తో ఓడించి తన టైటిల్ను విజయవంతంగా కాపాడుకున్నాడు.సబలెంకా టాప్-సీడ్ మహిళగా, కార్లోస్ అల్కరాజ్ టాప్-సీడ్ పురుషుడిగా ఉంటారు. వారు ప్రస్తుతం నంబర్ 1 ర్యాంక్లో ఉన్నారు మరియు టోర్నమెంట్ సీడింగ్లు సాధారణంగా ఔూ మరియు ూూ ర్యాంకింగ్లను అనుసరిస్తాయి.బెట్ఎంజిఎం స్పోర్ట్స్బుక్ ప్రకారం, మహిళల సింగిల్స్ ట్రోఫీని గెలుచుకునే మనీ-లైన్ ఫేవరెట్ సబలెంకా. రెండుసార్లు ఛాంపియన్గా నిలిచిన ఆమె 175వ స్థానంలో ఉంది, ఇగా స్వియాటెక్ 450వ స్థానంలో ఉన్నారు. కోకో గౌఫ్ 600వ స్థానంలో మూడవ ఎంపిక. అల్కరాజ్ (175) కంటే ముందు వరుసగా మూడవ పురుషుల ఛాంపియన్షిప్ను -140 వద్ద కైవసం చేసుకునే ఫేవరెట్ సిన్నర్, నోవాక్ జొకోవిచ్ (1000) మూడవ ఎంపికకు పెద్ద డ్రాప్-ఆఫ్తో.ఆస్ట్రేలియన్ ఓపెన్ మెల్బోర్న్ డౌన్టౌన్ సమీపంలోని యారా నది వెంబడి ఉన్న మెల్బోర్న్ పార్క్లోని హార్డ్ కోర్టులలో అవుట్డోర్లో ఆడతారు. రాడ్ లావర్ అరీనా, మార్గరెట్ కోర్ట్ అరీనా మరియు జాన్ కెయిన్ అరీనాలలో ముడుచుకునే పైకప్పులు ఉన్నాయి. మహిళలు బెస్ట్-ఆఫ్-త్రీ-సెట్ మ్యాచ్లను ఆడతారు, మొదటి నుండి పది వరకు, గెలుపు-రెండు-టైబ్రేకర్తో మూడవ దానిలో 6-ఆల్తో ఆడతారు; పురుషులు బెస్ట్-ఆఫ్-ఫైవ్తో ఐదవ దానిలో 6-ఆల్తో టైబ్రేకర్తో ఆడతారు. యుఎస్ ఓపెన్ మరియు ఫ్రెంచ్ ఓపెన్ల మాదిరిగానే, రాత్రి సెషన్లు కూడా ఉంటాయి. ఈ టోర్నమెంట్ ప్రతి సంవత్సరం జనవరి చివరి రెండు వారాలలో, పాఠశాల వేసవి విరామం సమయంలో జరుగుతుంది.ఆస్ట్రేలియన్ ఓపెన్ "ప్రారంభ వారం"ను పరిచయం చేస్తోంది, ఇక్కడ మెల్బోర్న్ పార్క్ ఆవరణ అర్హత టోర్నమెంట్ ప్రారంభం నుండి ప్రజలకు తెరిచి ఉంటుంది మరియు గ్రాండ్ స్లామ్ ఓవల్లో ప్రతి రాత్రి ప్రత్యక్ష సంగీతం ప్రదర్శించబడుతుంది. అభిమానులు రాడ్ లావర్ అరీనాలో ఓపెన్ ప్రాక్టీస్ సెషన్లను చూడవచ్చు మరియు సంవత్సరంలో మొదటి మేజర్ కోసం సిద్ధమవుతున్న క్రీడలోని కొన్ని ప్రముఖులను చూడవచ్చు. సోమవారం 29,261 మంది ప్రేక్షకులు హాజరయ్యారని టెన్నిస్ ఆస్ట్రేలియా తెలిపింది - గత సంవత్సరం, క్వాలిఫైయింగ్ మొదటి రోజు 7,543 మంది అభిమానులు హాజరయ్యారు. నిర్వాహకులు ప్రారంభ వారంలో 1 పాయింట్ స్లామ్ అని పిలవబడే పోటీలను కూడా విస్తరిస్తున్నారు, ఇక్కడ 22 మంది ప్రొఫెషనల్ ప్లేయర్లు మరియు 10 మంది అమెచ్యూర్లు 1 మిలియన్ ఆస్ట్రేలియన్ డాలర్ల బహుమతి డబ్బుతో ఆడే అవకాశం పొందుతారు.

# వన్డే కింగ్ కోహ్లీ




స్టార్ ఇండియా బ్యాటర్ విరాట్ కోహ్లీ తన అద్భుతమైన ఫామ్కు ప్రతిఫలంగా ఐసీసీ పురుషుల వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్లో అగ్రస్థానాన్ని దక్కించుకున్నాడు. 1403 రోజుల సుదీర్ఘ విరామం తర్వాత, జూలై 2021 నుండి మొదటిసారిగా అతను అగ్రస్థానానికి చేరుకున్నాడు. న్యూజిలాండ్తో జరుగుతున్న ద్వైపాక్షిక సిరీస్లోని రెండో వన్డేలో 91 బంతుల్లో 93 పరుగులు చేసి అతను తన సహచర ఆటగాడు రోహిత్ శర్మను అధిగమించాడు.వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్లో కోహ్లీ అగ్రస్థానానికి చేరుకోవడం ఇది 11వ సారి. అతని ఇటీవలి ఫామ్ ఈ పురోగతికి కారణం. ఈ కుడిచేతి వాటం బ్యాటర్ గత నాలుగు అంతర్జాతీయ మ్యాచ్లలో 74 నాటౌట్, 135, 102 మరియు 65 నాటౌట్ స్కోర్లు సాధించాడు.గత ఐదు ఇన్నింగ్స్లలో, అతను ఐదు మ్యాచ్లలో రెండు సెంచరీలు మరియు మూడు అర్ధ సెంచరీలతో సహా 469 పరుగులు చేశాడు. 785 రేటింగ్ పాయింట్లతో కోహ్లీ అగ్ర ర్యాంకును సాధించాడు. 775 రేటింగ్లతో మూడో స్థానానికి పడిపోయిన రోహిత్ శర్మను అతను అధిగమించాడు.కోహ్లీ మొదటిసారిగా 2013లో అగ్రస్థానానికి చేరుకున్నాడు. అతను 825 రోజుల పాటు నంబర్ 1 స్థానంలో ఉన్నాడు మరియు అత్యధిక రోజులు అగ్రస్థానంలో ఉన్న భారత బ్యాటర్గా నిలిచాడు. అత్యధిక కాలం నంబర్ 1 స్థానంలో ఉన్న బ్యాటర్ల జాబితాలో అతను ప్రస్తుతం 10వ స్థానంలో ఉన్నాడు. వివియన్ రిచర్డ్స్ 2,306 రోజులు అగ్రస్థానంలో ఉండి ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉన్నారు. న్యూజిలాండ్ బ్యాటర్ డారిల్ మిచెల్ మొదటి వన్డేలో 84 పరుగులు చేసి రోహిత్ శర్మను అధిగమించి, అగ్రస్థానంలో ఉన్న కోహ్లీని సమీపంగా అనుసరిస్తున్నాడు.భారత వికెట్ కీపర్-బ్యాటర్ కేఎల్ రాహుల్ 11వ స్థానానికి చేరుకున్నాడు. మరోవైపు, ఫాస్ట్ బౌలర్ మహ్మద్ సిరాజ్ ఐదు స్థానాలు ఎగబాకి వన్డే బౌలింగ్ ర్యాంకింగ్స్లో 15వ స్థానానికి చేరుకున్నాడు.

# బిగ్బాష్లో రిజ్వాన్ షాక్



బిగ్బాష్ లీగ్ 2025-26 సీజన్లో పాకిస్తాన్ స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ మహ్మద్ రిజ్వాన్ దారుణ ప్రదర్శన కనబరుస్తున్నాడు. ఈ టోర్నీలో మెల్బోర్న్ రెనెగేడ్స్కు ప్రాతినిథ్యం వహిస్తున్న రిజ్వాన్ ఏ మాత్రం ప్రభావం చూపలేకపోతున్నాడు. ఈ క్రమంలో సిడ్నీ థండర్స్తో జరిగిన మ్యాచ్లో రిజ్వాన్కు చేదు అనుభవం ఎదురైంది. ఈ మ్యాచ్లో జిడ్డు బ్యాటింగ్తో విసిగించిన రిజ్వాన్ను మెల్బోర్న్ రెనెగేడ్స్ మెనెజ్మెంట్ బలవంతంగా మైదానం నుంచి వెనక్కి పిలిచింది. దీంతో అతడు రిటైర్డ్ అవుట్గా వెనుదిరిగాడు.నాలుగో స్థానంలో బ్యాటింగ్కు వచ్చిన రిజ్వాన్ నెమ్మదిగా ఆడుతూ టెస్టు క్రికెట్ను తలపించాడు. ఆఖరికి డెత్ ఓవర్లలో కూడా అతడి ఆట తీరులో ఏ మాత్రం మార్పు రాలేదు. ఈ క్రమంలో చివరి రెండు ఓవర్ల ముందు అతడిని వెనక్కి రమ్మని బౌండరీ రోప్ వద్ద నుంచి కెప్టెన్ విల్ సదర్లాండ్ సైగలు చేశాడు.దీంతో రిజ్వాన్ తీవ్ర నిరాశతో మైదానాన్ని వీడాడు. తద్వారా బిగ్ బాష్ లీగ్ చరిత్రలో రిటైర్డ్ అవుట్ అయిన తొలి ఓవర్సీస్ ప్లేయర్గా రిజ్వాన్ అప్రతిష్టతను మూటకట్టుకున్నాడు. రిటైర్డ్ అవుట్గా వెనదిరిగే ముందు రిజ్వాన్ స్ట్రైక్ రేట్ 113తో 23 బంతుల్లో కేవలం 26 పరుగులు చేశాడు. ఈ నేపథ్యంలో పాకిస్తాన్ మాజీ వికెట్ కీపర్ బ్యాటర్ కమ్రాన్ అక్మల్ కీలక వ్యాఖ్యలు చేశాడు. రిజ్వాన్ వంటి స్టార్ ప్లేయర్కు ఇది 'అవమానకరం' అని అక్మల్ అన్నాడు."లీగ్ క్రికెట్ ప్రస్తుతం చాలా మారిపోయింది. ఆధునిక టీ20 క్రికెట్ అవసరాలకు తగ్గట్టుగా రిజ్వాన్ తన స్ట్రైక్ రేట్ను మెరుగుపరుచుకోకపోతే చాలా కష్టం. రిజ్వాన్తో పాటు బాబర్ ఆజంను కూడా తమ స్ట్రైక్ రేట్ను పెంచుకోవాలని గత మూడేళ్లుగా పదే పదే చెబుతున్నాను.పాకిస్తాన్ జట్టు కెప్టెన్గా పనిచేసిన ఆటగాడిగా ఇలాంటి పరిస్థితి రావడం నిజంగా ఘోర అవమానమే. కానీ రిజ్వాన్ తన స్వయంకృత అపరాధం వల్ల ఈ పరిస్థితి తెచ్చుకున్నాడుఐపీఎల్-2025 సీజన్లో తిలక్ వర్మ వంటి కీలక ఆటగాడిని సైతం ముంబై ఇండియన్స్ తిరిగి డగౌట్లోకి పిలిచారు. మ్యాచ్ పరిస్థితిని బట్టి జట్లు ఇలాంటి కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుంది. ఇందులో ఎలాంటి వ్యక్తిగత ద్వేషం ఉండదని" ఆక్మల్ పేర్కొన్నాడు.అయితే రిజ్వాన్ వంటి స్టార్ ప్లేయర్ను అర్ధాంతరంగా వెనక్కి పిలవడాన్ని పాక్ అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారని డిబెట్ హోస్ట్ తెలిపారు. రిజ్వాన్ వెంటనే బిగ్ బాష్ లీగ్ నుంచి తప్పుకొని తిరిగి స్వదేశానికి రావాలని చాలా మంది అభిప్రాయపడుతున్నట్లు పాక్ జాతీయ మీడియాలలో కథనాలు వెలువడుతున్నాయి. రిజ్వాన్ ప్రస్తుతం పాక్ వన్డే, టెస్టు జట్టులో మాత్రమే కొనసాగుతున్నాడు.

# ఇండియా ఓపెన్ నుంచి వైదొలిగిన ఆండర్స్

డెన్మార్క్కు చెందిన బ్యాడ్మింటన్ క్రీడాకారుడు, ప్రపంచ నంబర్ 3 ఆండర్స్ ఆంటోన్సెన్ చేసిన ఇటీవలి వ్యాఖ్యలు ఢిల్లీ కాలుష్యం సమస్యను మరోసారి వెలుగులోకి తెచ్చాయి. నగరంలో ప్రస్తుతం ఉన్న తీవ్ర కాలుష్యం కారణంగానే తాను ఇండియా ఓపెన్కు దూరమయ్యానని అతను వెల్లడించాడు. ఈ డానిష్ స్టార్ ఈ ఏడాది వరుసగా మూడోసారి ఈ టోర్నమెంట్కు దూరమయ్యాడు."వరుసగా మూడో ఏడాది కూడా నేను ఇండియా ఓపెన్ నుండి ఎందుకు వైదొలిగానని చాలా మంది ఆసక్తిగా ఉన్నారు. ప్రస్తుతం ఢిల్లీలో ఉన్న తీవ్ర కాలుష్యం కారణంగా, బ్యాడ్మింటన్ టోర్నమెంట్కు ఆతిథ్యం ఇవ్వడానికి అది సరైన ప్రదేశం అని నేను అనుకోవడం లేదు," అని ఆంటోన్సెన్ తన ఇన్స్టాగ్రామ్ హ్యాండిల్లో పోస్ట్ చేశాడు."వేసవిలో ఢిల్లీలో ప్రపంచ ఛాంపియన్షిప్ జరిగే సమయానికి పరిస్థితి మెరుగుపడుతుందని ఆశిస్తున్నాను," అని అతను జోడించాడు.ప్రపంచ ఛాంపియన్షిప్లలో కాంస్య, రజత పతకాలు గెలుచుకున్న ఆంటోన్సెన్, తన పోస్ట్తో తనకు 5,000 డాలర్ల జరిమానా విధించారని కూడా పేర్కొన్నాడు. ఈ డానిష్ ఆటగాడు చివరిసారిగా 2023లో ఇండియన్ ఓపెన్లో పాల్గొన్నాడు, అక్కడ అతను రెండో రౌండ్లో ఓటమి పాలయ్యాడు. డీఔఖీ ప్లేయర్ నిబద్ధత నిబంధనల ప్రకారం, గాయం లేదా ఇతర కారణాలు మినహా, ఒక ఆటగాడు వరల్డ్ టూర్ 750, వరల్డ్ టూర్ 1000 ఈవెంట్లు మరియు వరల్డ్ టూర్ ఫైనల్స్లో తప్పనిసరిగా పోటీపడాలి.

# మన శంకర వర ప్రసాద్ గారు విజయాన్ని పురస్కరించుకుని మెగా పార్టీ



మెగాస్టార్ చిరంజీవి మెగా ఎంటర్‌టైనర్ 'మన శంకర వరప్రసాద్ గారు' అద్భుత విజయాన్ని నమోదు చేసుకుంది. సంక్రాంతి కానుకగా విడుదలైన ఈ చిత్రం కేవలం రెండు రోజుల్లోనే రికార్డులను బద్దలు కొట్టి, సంచలనాత్మకంగా 100 కోట్ల క్లబ్‌లో చేరింది. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా 120 కోట్లు వసూలు చేసింది. ఇండియాలో దృఢమైన జోరును కొనసాగిస్తూ, ఉత్తర అమెరికాలో 2 మిలియన్ డాలర్ల మైలురాయికి చేరువవుతున్న తరుణంలో మెగాస్టార్ ఇంట్లో వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ బ్లాక్‌బస్టర్ విజయాన్ని పురస్కరించుకుని, చిరంజీవి తన హైదరాబాద్ నివాసంలో ఒక గ్రాండ్ పార్టీని ఇచ్చి, ఆ సాయంత్రాన్ని సంక్రాంతి వేడుకల కొనసాగింపుగా మార్చారు. తారల సందడితో కూడిన వేడుకకు రామ్ చరణ్, వెంకటేష్, దర్శకుడు అనిల్ రావిపూడి, నిర్మాతలు సాహు గారపాటి, సుస్మిత కొణిదెలతో పాటు పలువురు హాజరయ్యారు. ఈ వేడుకలు ఉత్సాహభరితమైన కేక్ కటింగ్ కార్యక్రమంతో ప్రారంభమయ్యాయి, అనంతరం చిత్ర బృందం అద్భుతమైన విందులో పాల్గొంది. నవ్వులు, కృతజ్ఞతలు, ఆత్మీయ సంభాషణలతో వేడుక కన్నుల పండగలా సాగింది. సినిమా ఘన విజయానికి కారణమైన ప్రతి సభ్యుడికి చిరంజీవి స్వయంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ వేడుకను విజయోత్సవంగా మాత్రమే కాకుండా ముందస్తు భోగి, సంక్రాంతి సంబరాలుగా ఆనందంగా జరుపుకున్నారు.

# పీపుల్ మీడియా ఫ్యాక్టరీతో పవర్‌స్టార్ క్రియేటివ్ వర్క్స్



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ స్థాపించిన పవన్ కళ్యాణ్ క్రియేటివ్ వర్క్స్, ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీతో చేతులు కలిపిన విషయం విదితమే. ఈ రెండు సంస్థలు కలిసి గొప్ప చిత్రాలను ప్రేక్షకులను అందించడానికి సిద్ధమవుతున్నాయి. గతంలోనే ఈ సంస్థల మధ్య కథలకు సంబంధించిన చర్చలు జరిగాయి. తాజాగా మరోసారి పవన్ కళ్యాణ్, నిర్మాత టీజీ విశ్వప్రసాద్ కలిసి రాబోయే ప్రాజెక్టులపై చర్చించారు. పవన్ కళ్యాణ్, టీజీ విశ్వప్రసాద్ భేటీ గురించి సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా పవన్ కళ్యాణ్ క్రియేటివ్ వర్క్స్ స్పందిస్తూ.. భోగి శుభ సందర్భంగా కొత్త ఆరంభాల స్ఫూర్తిని సూచిస్తూ, రాబోయే ప్రాజెక్టులపై గతంలో జరిగిన చర్చలను కొనసాగిస్తూ, శ్రీ పవన్ కళ్యాణ్ గారు పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అధినేత టీజీ విశ్వప్రసాద్ ని కలిసి మరింత విస్తృతంగా చర్చించారు. అని తెలిపింది. పవన్ కళ్యాణ్ క్రియేటివ్ వర్క్స్ ట్వీట్ కి నిర్మాత టీజీ విశ్వప్రసాద్ బదులిస్తూ.. కథలపై చర్చించడానికి మాకు అవకాశం కల్పించినందుకు శ్రీ పవన్ కళ్యాణ్ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు. ఇది మాకు ఎంతో విలువైనది. ప్రేక్షకులకు బలమైన, అర్థవంతమైన, ప్రభావవంతమైన కంటెంట్‌ను అందించేందుకు పవన్ కళ్యాణ్ క్రియేటివ్ వర్క్స్‌తో కలిసి పనిచేయడం గౌరవంగా భావిస్తున్నాము.

# లోకేష్ కనకరాజ్ దర్శకత్వంలో అల్లు అర్జున్



సంక్రాంతి రోజున ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ అభిమానులకు మరో గుడ్‌న్యూస్ వచ్చేసింది. అల్లు అర్జున్ హీరోగా బ్లాక్ బస్టర్ ఫిల్మ్ మేకర్ లోకేష్ కనకరాజ్ దర్శకత్వంలో ఓ ప్రతిష్టాత్మక సినిమా రాబోతుంది. ఇండియన్ సినీ ఇండస్ట్రీలో ఇద్దరు స్టార్స్ కలిసి పని చేయబోతోన్న ఈ సినిమా ఆడియెన్స్‌కు ఓ అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను అందించనుంది. ఈ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌ను పవర్‌ఫుల్ వీడియో కంటెంట్‌తో అనౌన్స్ చేయటంతో సినిమాపై అంచనాలు పెరిగాయి. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్, బివి వర్క్స్‌తో కలిసి నిర్మిస్తోన్నఈ సినిమా నేషనల్ రేంజ్‌లో అభిమానులు, ప్రేక్షకుల అంచనాలను పెంచేస్తోంది. ఈ భారీ చిత్రానికి నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్ నిర్మాతలు. బన్నీవాస్‌తో పాటు నట్టి, శాండీ, స్వాతి సహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. సోషల్ మీడియాలో ఇప్పుడీ అనౌన్స్‌మెంట్ తెగ వైరల్ అవుతోంది. సినిమా ఎలా ఉండబోతుంది, కథేంటి అనే అంశాలపై పెద్ద ఎత్తున చర్చలు జరుగుతున్నాయి. తిరుగులేని స్టైల్, ఎలక్ట్రిఫైయింగ్ స్క్రీన్ ప్రెజన్స్, పాన్ ఇండియా స్టార్‌డమ్ ఉన్న అల్లు అర్జున్.. వాస్తవానికి దగ్గరగా ఉండే, హై ఇంపాక్ట్ ఫిల్మ్ మేకింగ్‌తో కమర్షియల్ సినిమాలకు కొత్త అర్థం ఇచ్చిన దర్శకుడు లోకేష్ కనకరాజ్ కలిసి ఈ సినిమాలో పని చేస్తున్నారు. వీరికి తోడుగా రాక్‌స్టార్ అనిరుధ్ కూడా జాయిన్ కావటం విశేషం. సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తోన్న ఈ సినిమా షూటింగ్ 2026 ఆగస్టులో ప్రారంభం కానుంది.

# పల్నాడు టైటిల్ పోస్టర్



రోహిత్ వర్మ వర్మ హీరోగా గోవింద రెడ్డి చందా దర్శకత్వంలో క్రేజీ కింగ్స్ స్టూడియోస్ ఎల్.ఎల్.పి బ్యానర్ పై ఓ యాక్షన్ ఎంటర్‌టైనర్ రూపొందుతోంది. రియా సుమన్ హీరోయిన్ గా నటిస్తున్నారు. అందరికీ భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు అందించిన మేకర్స్ ఈ సినిమా టైటిల్ ని రివిల్ చేశారు. ఈ చిత్రానికి పల్నాడు అనే పవర్ ఫుల్ టైటిల్ పెట్టారు. ఎగిరే నిప్పురవ్వల బ్యాక్ డ్రాప్ లో హీరో మండుతున్న కర్రని పట్టుకొని, పవర్‌ఫుల్ ఇంటెన్స్ గా కనిపించిన టైటిల్ లుక్ పోస్టర్ సినిమాపై క్యురియాసిటీ క్రియేట్ చేసింది.ఈ చిత్రంలో హరీష్ ఉత్తమన్, నవీన్ నేని, వినోద్ కుమార్, దేవి ప్రసాద్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి టాప్ టెక్నికల్ టీం పని చేస్తోంది. మెలోడీ బ్రహ్మ మణిశర్మ మ్యూజిక్ అందిస్తున్నారు. రవికుమార్.వి డీవోపీ, ఎడిటర్ చోటా కె ప్రసాద్.

# అనగనగా ఒక రాజుకి బ్లాక్ బస్టర్ టాక్ ఇచ్చిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు

ఈ సంక్రాంతిని నవ్వుల పండుగలా మార్చడానికి అనగనగా ఒక రాజు చిత్రంతో థియేటర్లలో అడుగుపెట్టారు స్టార్ ఎంటర్‌టైనర్ నవీన్ పొలిశెట్టి. మూడు వరుస ఘన విజయాలతో ప్రేక్షకుల హృదయాలలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న నవీన్ పొలిశెట్టి కథానాయకుడిగా నటించిన ఈ చిత్రాన్ని.. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. నూతన దర్శకుడు మారి దర్శకత్వం వహించిన ఈ సినిమాలో మీనాక్షి చౌదరి కథానాయిక. మొదటి షో నుంచే అనగనగా ఒక రాజు సినిమాకి ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతుండటంతో.. తాజాగా సక్సెస్ ప్రెస్ మీట్ నిర్వహించిన చిత్ర బృందం, ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలపడంతో పాటు తమ సంతోషాన్ని పంచుకుంది. నవీన్ పొలిశెట్టి మాట్లాడుతూ.. ముందుగా అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు. ఓవర్సీస్ లో ప్రీమియర్ షోల నుంచే అద్భుతమైన స్పందన లభించింది. థియేటర్ లో ప్రతి ఒక్కరూ సినిమాని ఎంతగానో ఎంజాయ్ చేస్తున్నారు. నాన్ స్టాప్ ఎంటర్టైన్మెంట్ అంటూ ప్రేక్షకుల నుంచి ఈ స్థాయి స్పందన రావడం సంతోషంగా ఉంది. ఇంకా సినిమా చూడనివారు టికెట్ బుక్ చేసుకొని వెళ్ళండి. ఖచ్చితంగా ఎంజాయ్ చేస్తారు. ఈ రోజు ఉదయం హైదరాబాద్ లోని శ్రీరాములు థియేటర్ లో ప్రేక్షకులతో కలిసి సినిమా చూశాము. ఫస్ట్ హాఫ్, సెకండ్ హాఫ్ అనే తేడా లేకుండా సినిమా అంతా నవ్వుతూనే ఉన్నారు



ప్రేక్షకులు. అదే సమయంలో క్లైమాక్స్ లో ఎమోషన్ కూడా బాగా వర్కౌట్ అయిందని అంటున్నారు. హాయిగా నవ్వుకుందామని వస్తే, చివరిలో కంటతడి పెట్టించారు అంటూ ఎందరో ప్రశంసిస్తున్నారు.

# వెంకీ పింకీ జంప్ ఆడియో

విక్రమ్, రమ్య హీరో హీరోయిన్లు గా నటిస్తున్న సినిమా వెంకీ పింకీ జంప్. ఈ చిత్రాన్ని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర ఫిలింస్ బ్యానర్ పై వెంకట్, బాబా నిర్మిస్తున్నారు. యూత్ ఫుల్ రొమాంటిక్ లవ్ స్టోరీతో దర్శకుడు అజయ్. యన్ రూపొందిస్తున్నారు. త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతున్న వెంకీ పింకీ జంప్ సినిమా ఆడియో రిలీజ్ ఈవెంట్ ఆదివారం హైదరాబాద్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ దర్శకుడు వి. సముద్ర, బెజవాడ బేబక్క, ప్రముఖ దర్శకనిర్మాత సాయివెంకట్ ముఖ్య అతిథిలు గా హాజరై ఆడియో బిగ్ సీడీ రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా నటుడు సతీష్ మాట్లాడుతూ



– నేను వెంకీ పింకీ జంప్ చిత్రంలో తండ్రి పాత్రలో నటించాను. ఈ సినిమా నటుడిగా నాకు మంచి పేరు తెస్తుంది. దర్శకుడు అజయ్ కు సినిమానే ప్రపంచం. ప్రొడ్యూసర్స్ వెంకట్, బాబా ప్యాషనేట్ గా నిర్మించారు అన్నారు.

# 'కొత్త మలుపు' ఫస్ట్ లుక్ లాంచ్



సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ప్రేక్షకులకు ప్రత్యేక కానుకగా 'కొత్త మలుపు' సినిమా ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. ప్రముఖ గాయని సునీత తనయుడు ఆకాష్ హీరోగా, భైరవి అర్ధ్యా హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రం తథాస్తు క్రియేషన్స్ బ్యానర్‌పై తెరకెక్కుతోంది. శివ వరప్రసాద్ కేశనకుర్తి దర్శకత్వంలో, తాటి బాలకృష్ణ నిర్మాణంలో రూపొందుతున్న ఈ సినిమాలో సీనియర్ నటులు రఘు బాబు, పృథ్వి, ప్రభావతి తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. దర్శకుడు శివ వరప్రసాద్ కేశనకుర్తి మాటల్లో.. "రొమాంటిక్ లవ్ సస్పెన్స్‌తో పాటు హాస్యరసాన్ని కలగలిపి ఈ చిత్రాన్ని రూపొందించాం. ఆకాష్‌భైరవి జోడీ చాలా చక్కగా కుదిరింది. వీరు బావమరదలుగా నటిస్తున్నారు. సంక్రాంతి కానుకగా ఫస్ట్ లుక్ విడుదల చేశాం. త్వరలోనే సినిమా విడుదలకు సిద్ధమవుతాం." అని చెప్పారు

# ఎస్వీ కృష్ణారెడ్డి 43వ సినిమా వేదవ్యాస్

తెలుగు చిత్ర పరిశ్రమలో హోల్ సమ్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్స్‌తో ఎన్నో ఘన విజయాలను అందించిన దిగ్దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి 43వ సినిమా వేదవ్యాస్. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాత కె.అచ్చిరెడ్డి సమర్పణలో సాయిప్రగతి ఫిలింస్ బ్యానర్ పై ప్రముఖ వ్యాపారవేత్త, పొలిటీషియన్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఈ చిత్రంతో సౌత్ కొరియా నటి జున్ హ్యున్ జీ హీరోయిన్ గా నటిస్తుండటం విశేషం. బుధవారం నిర్మాత కె.అచ్చిరెడ్డి బర్త్ డే పురస్కరించుకుని మంగళవారం సాయంత్రం ఆయన పుట్టినరోజు వేడుకలతో పాటు వేదవ్యాస్ హీరో పిడుగు విశ్వనాథ్‌ను పరిచయం చేశారు. హైదం ాబాద్ ఫిలింనగర్ కల్చరల్ సెంటర్ లో జరిగిన ఈ కార్యక్రమంలో నటుడు సాయికుమార్ అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ – అచ్చిరెడ్డి, కృష్ణారెడ్డి గారి సినిమాలో నేను నటించడం ఇదే తొలిసారి. అయితే వారి ఫస్ట్ డబ్బింగ్ మూవీ సూర్య ది గ్రేట్ కు నేనే డబ్బింగ్ చెప్పాను. అప్పటినుంచి వారితో మంచి అనుబంధం ఉంది. అయితే చాలాసార్లు వారి మూవీస్‌కు డబ్బింగ్ చెప్పాను గానీ ఎందుకో నటించడం కుదరలేదు. ఈ చిత్రంతో నాకు ఆ అవకాశం రావడం సంతోషంగా ఉంది. వేద వ్యాస్ సినిమాలో వేద నారాయణ అనే మంచి క్యారెక్టర్ లో నటిస్తు న్నాను. నాలెడ్జ్ ఈజ్ డివైన్ అంటారు. మన నాగరికతను మనం మర్చిపోకూడదు అనే మంచి అంశంతో కుటుంబమంతా కలిసి చూసేలా ఈ చిత్రాన్ని ఎస్వీ కృష్ణారెడ్డి గారు రూపొం దిస్తున్నారు. ప్రేమకావాలి సినిమాతో అచ్చిరెడ్డి గారు మా ఆదిని పరిచయం చేశారు.



# సూర్య సినిమా

## ప్రభాస్ లాంటి స్టార్‌తో వర్క్ చేయడం మర్చిపోలేని ఎక్స్‌పీరియన్స్

టాలీవుడ్ సంక్రాంతి పండుగ సీజన్ లో బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ గా ప్రేక్షకుల ఆదరణ దక్కించుకుంటోంది రెబల్ స్టార్ ప్రభాస్ రాజా సాబ్ మూవీ. ఈ సినిమాను ఫ్యామిలీ ఆడియెన్స్, పిల్లలు మూవీని బాగా ఎంజాయ్ చేస్తున్నారు. వర్సటైల్ పర్ ఫార్మెన్స్ తో ప్రభాస్ చేసిన వన్ మ్యాన్ షో, హారర్ ఫాంటసీ జానర్ లో ఒక కొత్త వరల్డ్ క్రియేట్ చేసిన డైరెక్టర్ మారుతి టేకింగ్. ఈ నేపథ్యంలో రాజా సాబ్ సక్సెస్ హ్యాపీనెస్ ను ఇంటర్వ్యూ లో షేర్ చేసుకున్నారు హీరోయిన్ నిధి అగర్వాల్.

- రాజా సాబ్ సినిమాకు వస్తున్న రెస్పాన్స్ తో హ్యాపీగా ఉన్నాను. ఈ సినిమా కోసం మేమంతా 3 ఏళ్లు కష్టపడ్డాం. ఆ కష్టానికి ప్రేక్షకులు మంచి రిజల్ట్ ఇచ్చారని భావిస్తున్నాం. సినిమాకు మొదట్లో కొద్దిగా మిక్స్డ్ టాక్ వచ్చినా ఇప్పుడు ప్రతి ప్రేక్షకుడు మూవీని ఎంజాయ్ చేస్తున్నారు. సినిమా స్ట్రాంగ్ హోల్డ్ తో బాక్సాఫీస్ వద్ద మంచి నెంబర్స్ క్రియేట్ చేస్తోంది. నేను బెస్సీ అనే రోల్ చేశాను. ఈ నన్ రోల్ లో డివైన్ గా కనిపించాలి. ఈ పాత్ర కోసం చాలా ప్రిపరేషన్స్ చేశాం. ముఖ్యంగా డ్రెస్ ఎలా ఉండాలనే విషయంలో డిస్కషన్స్ బాగా జరిగాయి.

- రాజా సాబ్ ముందు సినిమా హరి హర వీరమల్లులో నేను రాకుమారి పాత్రలో నటించాను. ఈ సినిమాలో ఏంజెల్ గా కనిపించాను. ఈ రోల్ లో నటించడాన్ని ఎంజాయ్ చేశాను. నా క్యారెక్టర్ వరకు కాకుండా మొత్తం కథ విన్నాను. కథ విన్నప్పుడే ఇది ప్రేక్షకుల్ని బాగా ఆకట్టుకుంటుందని అర్థమైంది. అన్ని తాంత్రిక విద్యలు, సైకలాజికల్ గేమ్స్ ఆడే ఓ దుష్టశక్తిని దైవికంగా ఎదుర్కోవడాన్ని కొత్తగా దర్శకుడు మారుతి గారు చూపించారు. ఆ పాయింట్ యూనిక్ గా అనిపించింది.

- సప్తగిరి, ప్రభాస్ శ్రీను, వీటీవీ గణేష్.. ఇలా చాలామంది కమెడియన్స్ తో కలిసి సీన్స్ చేశాం. సెట్స్ లో చాలా ఫన్ గా ఉండేది. నేను హరి హర వీరమల్లుతో పాటు ఈ సినిమా షూటింగ్ కూడా చేశా. రెండు సినిమాల షూటింగ్స్ కోసం ట్రావెల్, నిద్ర కూడా ఉండకపోయేది. ఆ టైమ్ లో రాజా సాబ్ మేకర్స్ బాగా సపోర్ట్ చేశారు. నన్ను సెట్ లో బాగా చూసుకునేవారు. అందుకే ప్రభాస్ గారు ప్రీ రిలీజ్ ఈవెంట్ లో చెప్పారు నిధి అగర్వాల్ అంటే సెట్ లో అందరికీ ఇష్టమని. ఈ కెరీర్ అంటే నాకు ప్యాషన్ కాబట్టి ఇలా కష్టపడటం ఇబ్బందిగా అనిపించలేదు.

- ప్రభాస్ గారితో వర్క్ చేయడం ప్లెజర్ గా ఫీలయ్యా. ఆయన తానొక బిగ్గెస్ట్ పాన్ ఇండియా స్టార్ అనేది ఎప్పుడూ అనుకోరు. మా అందరితో సరదాగా కలిసిపోయేవారు. ఆయనలోని మంచితనం వినయం చూశాక మంచి వాళ్లకు తప్పకుండా మంచే జరుగుతందనే విషయాన్ని మరింతగా నమ్మాను. హాస్పిటల్ సీన్ లో ఆయన అద్భుతంగా పర్ ఫార్మ్ చేశారు. ఆయనతో సెట్ లో సినిమాలు, లైఫ్...ఇలా అనేక విషయాల్లో చాలా సరదా సంభాషణలు జరిగేవి.

- డైరెక్టర్ మారుతి గారు ఎంతో క్లారిటీగా ఈ సినిమాను రూపొందించారు. ఆయన సెట్ కు వచ్చేప్పుడే ఏ సీన్ షూట్ చేయాలనేది క్లియర్ గా ఉండేవారు. ఒకేసారి ఐదారుగురు ఆర్టిస్టులతో సీన్ చేయించడం సులువు కాదు. ప్రతి ఒక్కరి టైమ్ కు వ్యాల్యూ ఇవ్వాలి. మారుతి గారితో వర్క్ చేయడం మా అందరికీ ఎంతో ఈజీ. ఆయన సెట్ లో సరదాగా ఉండేవారు.

- భారీ బడ్జెట్ తో రాజా సాబ్ సినిమాను నిర్మించడం అంటే ఎంతో ప్యాషన్ ఉండాలి. అలాంటి ప్యాషనేట్ ప్రొడ్యూసర్ టీజీ విశ్వప్రసాద్ గారు. ఈ మూవీలోని విజువల్ ఎఫెక్ట్స్, భారీ సెట్స్, ప్రొడక్షన్ క్వాలిటీ విషయంలో ఎక్కడా విశ్వప్రసాద్ గారు రాజీ పడలేదు. అందుకే ఇంత హై క్వాలిటీతో సినిమా మన ముందుకు వచ్చింది. ఈ మూవీలో ముగ్గురు హీరోయిన్స్ అనే విషయం ముందే తెలుసు. ప్రభాస్ గారితో నటించడం, ఇంత భారీ చిత్రంలో నేనూ ఒక భాగం కావడం హ్యాపీగా ఉంది. విజువల్ ఎఫెక్టులు ఉన్న సీన్ లో యాక్టింగ్ కరెక్ట్ గా చేసేందుకు కొంత టైమ్ పట్టేది. లుక్ ఎక్కడ ఇవ్వాలి, లేనివి ఉన్నట్లు ఊహించుకుని రియాక్ట్ కావాలి..ఇలాంటివి కొన్ని సీన్స్ చేశాక ఈజీ అయ్యాయి.

- హారర్ మూవీస్ చేస్తున్నప్పుడు ఆ మూవీలోని యాక్టర్స్ తమకు కొన్ని అనూహ్యమైన ఘటనలు జరగడం చూశామని చెబుతుంటారు. కానీ మాకు అలాంటివేం ఎదురు కాలేదు. నిజానికి నాకు దెయ్యాలు, ఇలాంటి హారర్ కంటెంట్ అంటే భయం. రాత్రి నిద్రపోయేప్పుడు లైట్స్ వేసుకుని హనుమాన్ చాలీసా లూప్ లో వింటూ నిద్రపోతా.



నిధి అగర్వాల్

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044